
చరిత్ర

# ఆంధ్ర సాహిత్య దర్పణము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఙవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# ఆంధ్రసాహిత్యదర్పణము

## విషయానుక్రమణిక


విషయము. | పుట.

పరిచ్ఛేదము ౧ - కావ్యస్వరూప నిరూపణము.

అవతరణిక మంగళాచరణము 1

కావ్యప్రయోజనము కావ్యస్వరూపము

పూర్వకావ్యలక్షణదూషణము 2

రసాత్మకమయిన వాక్యము కావ్యము 8

దోషములు కావ్యమునకు అపకర్షకములు 9

గుణాదులు ఉత్కర్షకహేతువులు ,,

పరిచ్ఛేదము ౨ - వాక్యస్వరూప నిరూపణము.

వాక్యము మహావాక్యము-వాక్యోచ్చయము 10

పదము, అర్థత్రైవిధ్యము, శక్తిత్రైవిధ్యము, 11

1. అభిధ ,,

సంకేతము 12

2. లక్షణ-రూఢివలన గాని ప్రయోజనము వలన గాని. దాని భేదములు ,,

తాత్పర్యవృత్తి. 25

పరిచ్ఛేదము 3 - రసస్వరూప నిరూపణము.

రసస్వరూపము, రసాస్వాదనప్రకారము 26

కరుణాదులయందు రసత్వస్థాపనము 28

దుఃఖకారణమువలన సుఖోత్పత్తి 29

సాధారణీకరణము (విభావాదికి) 30

రసము అనుకార్యులయందుండదు, అనుకరించువానియందును ఉండదు 32

రసజ్ఞానానంతరప్రాగ్వ్యాప్త్యఖండనము ,,

రసప్రకాశత్వకథనము (విభావానుభావసాత్త్వికవ్యభిచారులచే) 35

విభావములు (2) 1. ఆలంబనము 2. ఉద్దీపనము 36

ఆలంబనము (నాయకాది) ,,

నాయకుడు

నాయక భేదములు (4)

1. ధీరోదాత్తుఁడు 2. ధీరోద్ధతుఁడు

3. ధీరలలితుఁడు 4. ధీరశాంతుఁడు

వారిలో మరల భేదములు

1. దక్షిణుఁడు 2. ధృష్టుఁడు 3. అనుకూలుఁడు 4. శఠుఁడు

వారిలో మరల ఉత్తమాధమ మధ్యత్వముచేత 48

నాయక సహాయులు

1. పీఠమర్దుఁడు

2. శృంగార సహాయులు 1. విటుఁడు 2. విదూషకుఁడు

3. అర్థచింతన సహాయులు

4. అంతఃపుర సహాయులు

5. దండ సహాయులు

6. ధర్మ సహాయులు

7. దూత-తద్భేదములు (3) 1. నిసృష్టార్థుఁడు

2. మితార్థుఁడు 3. సందేశహారకుఁడు

సాత్త్వికనాయక గుణములు (8)

1. శోభ 2. విలాసము

3. మాధుర్యము 4. గాంభీర్యము 5. స్థైర్యము

6. తేజము 7. లలితము 8. ఔదార్యము

నాయికలు (3) స్వీయ, అన్య, సామాన్య.

స్వీయ 3 విధములు స్వస్త్రీ

1. ముగ్ధ (ఒక్కటేరకం)

2. మధ్య

3. ప్రగల్భ

మధ్యా ప్రగల్భలు 6 ఏసి తెఱంగులు

1. మధ్యధీర 2. మధ్య ధీరాధీర 3. మధ్యాధీర

1. ప్రగల్భ ధీర 2. ప్రగల్భ ధీరాధీర 3. ప్రగల్భాధీర

| | |
|---|---|
| కనిష్ఠతాది భేదములు 12 | ,, |
| మొత్తము స్వీయా భేదము 13 | 52 |
| పరకీయ (అన్య) 2 విధములు | ,, |
| 1 పరోఢ | ,, |
| 2 కన్య | ,, |
| సామాన్య (వేశ్య) 1 | 53 |
| మొత్తము నాయికలు 16 తెగలు | |
| అవస్థంబట్టి నాయికా భేదములు (8) | ,, |
| 1 స్వాధీనపతిక 2 ఖండిత | ,, |
| 3 అభిసారిక ; దాని భేదములు అభిసారస్థానములు | 54 |
| 4 కలహాంతరిత 5 విప్రలబ్ధ | 55 |
| 6 ప్రోషితభర్తృక 7 వాసకసజ్జిక 8 విరహోత్కంఠిత | 56 |
| నాయికలంగూర్చి మఱియు విశేషము | 57 |
| నాయికలకు అన్యోన్యసాంకర్యము | ,, |
| నాయికాలంకారములు 28 | 58 |
| అంగజములు 3 _ 1 భావము 2 హావము 3 హేల | , |
| అయత్నజములు 7. | 59, |
| 1 శోభ | ,, |
| 2 కాంతి 3 దీప్తి 4 మాధుర్యము 5 ప్రగల్భత | 60 |
| 6 ఔదార్యము 7 ధైర్యము | 61 |
| స్వభావజములు 18 | |
| 1 లీల | 61 |
| 2 విలాసము 3 విచ్ఛిత్తి | 62 |
| 4 బిబ్బోకము 5 కిలకించితము 6 మోట్టాయితము | 63 |
| 7 కుట్టమితము 8 విభ్రమము 9 లలితము 10 మదము | 64 |
| 11 విహృతము 12 తపనము 13 మౌగ్ధ్యము | 65 |
| 14 విక్షేపము 15 కుతూహలము 16 హసితము 17 చకితము | 66 |
| 18 కేళి | 67 |

ముగ్ధాకన్యల యనురాగేంగితములు
నాయికలందఱయొక్కయు అనురాగేంగితములు
దూతికలు, దూతీగుణములు
ప్రతినాయకుఁడు
ఉద్దీపనవిభావములు
అనుభావములు
సాత్త్వికములు 8 - స్తంభాదులు.
వ్యభిచారులు 33
1 నిర్వేదము 2 ఆవేగము
3 దైన్యము 4 శ్రమము
5 మదము 6 జడత 7 ఉగ్రత
8 మోహము 9 విబోధము 10 స్వప్నము
11 అపస్మారము 12 గర్వము 13 మరణము
14 ఆలస్యము 15 అమర్షము 16 నిద్ర
17 అవహిత్థ 18 ఔత్సుక్యము 19 ఉన్మాదము
20 శంక 21 స్మృతి 22 మతి
23 వ్యాధి 24 త్రాసము 25 వ్రీడ 26 హర్షము 27 అసూయ
28 విషాదము 29 ధృతి
30 చపలత 31 గ్లాని 32 చింత 33 వితర్కము
రత్యాదులకును వ్యభిచారిత, ఏస్థాయి యేరసమందు సంచారి
స్థాయిభావములు.
వానిభేదములు 8 - వాని లక్షణములు
భావపదనిరుక్తి
రసభేదములు 9
1. శృంగారము
1 విప్రలంభము 2 సంభోగము
విప్రలంభము
విప్రలంభభేదములు 4
1 పూర్వరాగము, అందుకామదశలు 10 వానికి మతాంతరము

పూర్వరాగభేదములు 3 88
2 మానము, అందు ఈర్ష్యామానము. మానభంగోపాయములు. 89
3 ప్రవాసము ,,
అందు ఏకాదశ కామదశలు ,,
ప్రవాసభేదములు (భూత, భవిష్య, ద్వర్తమాన) 92
4 కరుణవిప్రలంభము 93
సంభోగము ,,
దానిభేదములు 4 94
2 హాస్యము ,,
హాస్యభేదములు 6 95
3 కరుణము ,,
దీనికి కరుణవిప్రలంభమునుండి భేదము 96
4 రౌద్రము ,,
దీనికి యుద్ధవీరమునుండి భేదము 97
5 వీరము-4 విధములు ,,
1 దానవీరము 2 ధర్మవీరము 3 యుద్ధవీరము 4 దయావీరము
6 భయానకము 98
7 బీభత్సము 99
8 అద్భుతము ,,
9 శాంతము 100
దీనికి దయావీరమునుండి భేదము ,,
శాంతముంగూర్చి రసత్వస్థాపనము ,,
వత్సలము 101
రసములకు పరస్పర విరోధము 102
రస భావ త దా భాసాదులును రసమే ,,
రసాభాస భావాభాసములు 104
భావాభాస లక్షణము 106
భావశాంత్యాదులు 107

పరిచ్ఛేదము ౪ - కావ్యభేద నిరూపణము

కావ్యభేదములు

1 ధ్వని, 2 గుణీభూతవ్యంగ్యము

1 ధ్వనికి లక్షణము

దాని భేదములు 2

1 అభిధామూలము 2 లక్షణామూలము

లక్షణామూలధ్వని భేదములు

అభిధామూలధ్వని భేదములు 2

సంలక్ష్యక్రమవ్యంగ్యములయొక్క ము త్రెఱంగులు

1 శబ్దశక్త్యుద్భవము 2 విధములు

2 అర్థశక్త్యుద్భవము 12 విధములు

3 శబ్దార్థశక్త్యుద్భవము ఒకటె

ధ్వనియొక్క 18 భేదములు

ప్రబంధమునందలి అర్థశక్త్యుద్భవధ్వని

పదాంశాదికమందు అసంలక్ష్యక్రమవ్యంగ్యము

ధ్వనిభేదములు 51

2 గుణీభూతవ్యంగ్యము

దాని భేదములు 8

చిత్రకావ్యము

పరిచ్ఛేదము ౫ - వ్యంజనావ్యాపారనిరూపణము

వ్యంజనానిరూపణము

అభిధకన్న వ్యంజన వేఱగుటకు హేతువులు

రసప్రతిపాదనమున అభిధాలక్షణల యసామర్థ్యము

రసాదివ్యంగ్యాఖ్యానమున అనుమానమునకు అసామర్థ్యము

వ్యంజనఉపాస్యమే

ఓం నమో గణేశాయ

# ఆంధ్రసాహిత్యదర్పణము

## ప్రథమ పరిచ్ఛేదము

### కావ్యస్వరూప నిరూపణము

#### అవతరణిక

కవి గ్రంథారంభమున ప్రారిప్సిత పరిసమాప్తిని కోరినవాఁడై వాఙ్మయాధికృతయగుటంబట్టి వాగ్దేవిని సమ్ముఖీకరించుకొనుచున్నాఁడు.

#### మంగళాచరణము

౧. క. శరదిందు సుందర ద్యుతి
యిరవై వాగ్దేవి నాదు హృదయమునందుఁ
హరియించి తమము సతతముఁ
బొరయించునుగాక యర్థముల నఖిలములన్.

ఈ గ్రంథము కావ్యమున కంగ మగుటంబట్టి కావ్యఫలము చేతనే ఇది ఫలవంతము. కావున (కావ్యఫలములం జెప్పుచున్నాఁడు.)

౨. అల్పబుద్ధులకు సయితము చతుర్వర్గఫలములు కావ్యమువలననే సుఖముగా లభించును గావున కావ్యస్వరూపము నిరూపింపఁబడుచున్నది.

రామాదులవలె ప్రవర్తింప వలసినది, రావణాదులవలెఁగూడదు అనుతీరుగా కృత్యములం గూర్చి ప్రవృత్తిని, అకృత్యములనుండి నివృత్తిని ఉపదేశించున దగుటంబట్టి కావ్యము (ధర్మార్థకామమోక్షరూప) చతుర్వర్గ ఫలములను ఒడఁగూర్చుట ప్రసిద్ధమే. ఇట్లు చెప్పియున్నారు:—

"ధర్మార్థ కామ మోక్షములందును కళలయందును నేర్పును కీర్తియు ప్రీతియు సాధుకావ్య నిషేవణమువలన కలుగును." అని.

మఱియు—కావ్యమువలన ధర్మప్రాప్తి భగవన్నారాయణ చరణారవింద స్తవాదికము చేత; "ఒక్క శబ్దము చక్కఁగా ప్రయోగింపఁబడినట్టిది చక్కఁగా ఎఱుంగఁబడినట్టిది స్వర్గమందును ఈలోకమందును కామధేనువగును." అను నిదిమొదలుగా గల వేదవాక్యములచేతను (కావ్యము వలన ధర్మప్రాప్తి యగుననుట) సుప్రసిద్ధమే:—అర్థప్రాప్తి ప్రత్యక్షసిద్ధము — కామప్రాప్తి అర్థము వలననే.—మోక్షప్రాప్తి ఇందువలనం గలుగు ధర్మఫలముయొక్క యనుసంధానమువలనను మోక్షోపయోగి యగు వాక్యమునందు వ్యుత్పత్తిని గలిగించుటవలనను.—చతుర్వర్గప్రాప్తి వేదశాస్త్రముల వలన నీరసములగుటంబట్టి దుఃఖపూర్వకముగానే పరిణతబుద్ధులకే కలుగును; కావ్యమువలన నన్నో పరమానంద సందోహజనకమగుటంబట్టి సుఖముగానే సుకుమారబుద్ధులకు సయితము.—'ఓయి, అట్లైన వేదశాస్త్రములుండఁగా పరిణత బుద్ధులు కావ్యములందు ఏలయత్నము చేయవలయును?' అని యడుగఁ గూడదు; చేఁదు మందుచేఁ గుదిరెడు రోగము తెల్లచక్కెరచేఁ గుదురునేని ఏ రోగికి తెల్లచక్కెరకైన యత్నము మేలుగాదు? మఱియు కావ్యము ఉపాదేయమని యాగ్నేయపురాణమందునుం జెప్పఁబడియున్నది:—

"లోకములో నర్వత్వము దుర్లభము; అందు విద్య మిగుల దుర్లభము; అందును కవిత్వము దుర్లభము; అందు శక్తి కరము దుర్లభము." అని.

నాట్యము త్రివర్గసాధన మని విష్ణుపురాణమందు చెప్పఁబడియున్నది:—

"కావ్యాలాపము లేవో అవియు, గీతకము లెల్లను, మహాత్ముఁడును శబ్దమూర్తి ధరుఁడునగు విష్ణుని యంశములు." అని.

కావున కావ్యముయొక్క స్వరూపము నిరూపింపఁబడుచున్నది. ఇట్లు చెప్పుటచేత అభిధేయంబును బ్రదర్శితమైనది.

'అటుయిన కావ్యముయొక్క స్వరూపమేమి?' అని ప్రశ్నరాఁగా, "అది అదోషములగు శబ్దార్థములు గుణము గలవియు ఎటనేని అలంకారము లేని వయినను." అని యొకండు వచించెను.

ఇది విచారణీయము. ఎట్లన—దోషము లేనిదే కావ్యమని యంగీకరింతుమేని [illegible]మున—

“¹న్యక్కారమా ఇదియే నాకు; ఏదన, శత్రువులట! అందును ఇతఁడు తాపసుఁడు! అతఁడును ఇటనే! రాక్షసకులమును సమయించుచున్నాఁడు! అహో! రావణుఁడు బ్రతికి యున్నాఁడా! ఛీ ఛీ ఏల యింద్రజిత్తు! మేలుకొలుపఁబడిన కుంభకర్ణునివలన నేని ఏమి ప్రయోజనము! స్వర్గమనెడి ముక్కిడి పల్లియను మట్టఁ దోఁచినందులకు వృథాగా ఉప్పొంగిన యీ పెక్కు బాహువులవలన నేమి ప్రయోజనము!”

ఈ శ్లోకమందు విధేయావిమర్శ మనుదోషము కలదు. అందువలన పైని జెప్పిన లక్షణముంబట్టి దీనికి కావ్యత్వము ఘటింపఁగూడదు. అట్లుండఁగా, ధ్వనిత్వముచేత ఉత్తమ కావ్యత్వము దీనికి అంగీకరింపబడియున్నది. అందువలన ఈ లక్షణమందు అవ్యాప్తి యనెడి దోషము. ‘ఏదో ఒక భాగమే దుష్టముగాని సర్వంబును కాదు.’ అనెడి పక్షమున, ఏభాగమున దోషమో అది అకావ్యత్వప్రయోజకంబు ఎందు ధ్వనియో అది ఉత్తమ కావ్యత్వ ప్రయోజకంబును అని రెండు భాగములచేత ఇరుగెడల లాగంబడునదై కావ్యమేని అకావ్యమేని ఏదియుఁ గానేరదు.

ఇదిగాక, శ్రుతిదుష్టాది దోషములు కావ్యమున ఏదో యొక యంశమును దూషించునవి కావు, మఱియేమనిన కావ్యము నంతయు (దూషించునవి.) అది యెట్లన, కావ్యాత్మభూతమయిన రసమునకు అపకర్షకములు కావేని వానికి దోషత్వమే అంగీకరింపఁ బడదు; అటుగాదేని నిత్యదోషములు అనిత్యదోషములు అనెడి వ్యవస్థయే ఘటిల్లదు. దీనిని ధ్వనికారుఁ డిట్లు చెప్పినాఁడు:—

“మఱియు శ్రుతికట్వాది దోషములు అనిత్యములు ఏవి ప్రదర్శింపఁబడినవో అవి ధ్వన్యాత్మమయిన శృంగారమందు తప్పక హేయములని యుదాహరింపఁబడినవి.”

---

1 న్యక్కారో హ్యయమేవ మే; యదరయః! తత్రాప్యసౌ తాపసః!
సోఽప్యత్రైవ; నిహన్తి రాక్షసకులం! జీవత్యహో రావణః!
ధిక్ ధిక్ శక్రజితం! ప్రబోధితవతా కిం కుమ్భకర్ణేన వా!
స్వర్గగ్రామటికా విలుణ్ఠన వృథోచ్ఛూనైః కిమేభిర్భుజైః। [వీరచరి.

మఱియు ఈ (నిర్దోషమే కావ్యమనెడి) మతమున కావ్యము నకు విషయము కడు విరళమగును, లేక యే యేనియుం బోవును; ఎట్లన, దోషమే లేని కావ్యము సంభవింపదు గావున.

ఇట ('అదోషములు' అనుచోట) నఞ్ఞునకు ఈషదర్థమునం బ్రయోగ మందు రేని ఆ పక్షమున 'ఈషద్దోషములైన శబ్దార్థములు కావ్యము' అని యేర్పడును గావున నిర్దోషములకు కావ్యత్వమే ఘటి ల్లదు. (దోషములు) సంభవించునేని ఈషద్దోషము లని యభిప్రాయ మందు రేని, అదియు కావ్యలక్షణమందు చెప్పఁదగినది కాదు. రత్నాదిలక్షణమందు కీట వేధాదికము చెప్పమి యెట్లో ఇటను అట్లే. చెప్పఁబడి యున్నది:—

"రసాద్యనుగమము ఎందు స్ఫుటముగా నున్నదో అందు దుష్టములయందును కీటానువిద్ధ రత్నాది సాధారణ్యంబున కావ్యత్వము సమ్మతము."

మఱియు శబ్దార్థములకు సగుణత్వ విశేషణము అనుపపన్నము. ఏలన గుణములు కేవల రస ధర్మములని "ఆత్మకు శౌర్యాదులు వోలె అంగియగు రసమునకు ఏవి ధర్మములో" ఇత్యాదికముచే ఆతనిచేతనే (కావ్యప్రకాశములో పూర్వోక్త కావ్యలక్షణముం జెప్పినవాఁడగు మమ్మటభట్టుని చేతనే) ప్రతిపాదింపఁబడినందున. రసాభివ్యంజ కత్వముచేత ఔపచారికముగా (శబ్దార్థములకు సగుణత్వ విశేష ణము) ఉపపన్నమగు నందు రేని, అట్లును అది యుక్తముగాదు. ఎట్లన కావ్యముయొక్క స్వరూపముగా అంగీకృతములైన యా శబ్దార్థములయందు రసము కలదా లేదా? లేని యెడల గుణవత్త్వం బును లేదు; గుణములు (రసముయొక్క ధర్మము లగుటంబట్టి) రసమున్న నుండు నవియు రసము లేకున్న లేనివియు నగుట వలన. (రసము) కలదను పక్షమున, రసవంతము లనియే యేల విశేషణము కూర్పలేదు? గుణము (రసధర్మమగుటం బట్టి) రసము లేక ఉప పన్నము గాదు గావున గుణవత్త్వముం జెప్పుటచే రసవత్త్వము

సిద్ధింపనే సిద్ధించును, అందు లేని,—అపకృష్టమున రసవంతములని విశే షణ మిడుటయే యుక్తము; సగుణములనుట (యుక్తము) కాదు. "దేశములు ప్రాణిమంతములు" అని చెప్పవలసినచో ఎవ్వఁడును "దేశములు శౌర్యాదిమంతములు" అని చెప్పఁడు గదా. ఓయి, 'శబ్దార్థములు సగుణములు' అనుటలో గుణాభివ్యంజకము లైన శబ్దార్థములను కావ్యమందు ప్రయోగింప వలసినది అని యభిప్రాయ మందు వేని, అదియు సరిపడదు. ఎట్లన—గుణాభివ్యంజక శబ్దార్థముల కలిమి కావ్యమున ఉత్కర్షనుమాత్రము కలిగించునే గాని (కావ్య) స్వరూపమునే కల్పించునది కాదు. చెప్పియున్నారు గదా.

"కావ్యమునకు శబ్దార్థములు శరీరము, రసాదికము ఆత్మ, గుణములు శౌర్యాదులవలె, దోషములు ఏకాక్షిత్వములోనగు వానివలె, రీతులు అవయవ సంస్థాన విశేషముల వలె, అలంకారములు కంకణ కుండలాదుల వలె" అని.

ఇందుచేత "ఎటనేని అలంకారము లేని వయినను" అనుటయు పరాస్తము. ఎట్లన, దీనికి 'అంతటను సాలంకారములును ఎటనేని అస్ఫుటాలంకారములును అగు శబ్దార్థములు కావ్యము.' అని గదా అర్థము; అచట సాలంకార శబ్దార్థములు సయితము కావ్యమున ఉత్కర్షనుమాత్రమే సమకూర్చునవి గావున. ఇందువలన "వక్రోక్తి కావ్యజీవితము" అను వక్రోక్తిజీవితకారుని వచనము కూడ పరాస్త మైనది; (ఎట్లన) వక్రోక్తి అలంకారరూపమగుటంబట్టి. మఱి 'ఎట నేని అస్ఫుటాలంకారములయినను' అన్నందులకు నొసంగఁబడిన యీ క్రింది యుదాహరణము విచారణీయము:—

2 "నాకన్నెతనమును హరించి నాతఁ డెవఁడో అతఁడే గదా వరుఁడు, ఆచైత్ర రాత్రులే, ప్రౌఢములు వికసించిన జాజులచే పరిమళించుచున్న కదంబ

---

2 యః కౌమారహరః స ఏవ హి వరః తా ఏవ చైత్రక్షపా
స్తే చోన్మీలిత మాలతీ సురభయః ప్రౌఢాః కదమ్బానిలాః;
సా చైవాస్మి; తథాపి, తత్ర సురత వ్యాపార లీలావిధౌ
రేవా రోధసి వేతసీతరుతలే చేతః సముత్కణ్ఠతే. [శీలాభట్టారిక.

వాయువులును, దాననే నేనును; అయినను నాయుల్లము నర్మద యొడ్డున వేతసీ తరుతలమందలి యా సురతవ్యాపార లీలావిధికై ఉత్కంఠ గొనుచున్నది."

ఏలయన ఇట విభావనా విశేషోక్తి మూలకమయిన సందేహాసంకరాలంకారము స్ఫుటము గానున్నది. ఇందువలన—

"అదోషము గుణవంతము అలంకారములచే అలంకృతము రసాన్వితమును అగుకావ్యమును రచించి కవి కీర్తిని ప్రీతిని పొందును"

ఇత్యాదికములకును కావ్యలక్షణత్వము అపాస్త మయినది. మఱి ధ్వనికారుఁడు చెప్పినాఁడే "కావ్యమునకు ఆత్మ ధ్వని" అని, అది, వస్త్వలంకారరసాది లక్షణములం ద్రిరూపంబగు ధ్వని కావ్యమునకు ఆత్మయనుటయా? లేక రసాదిరూపమాత్రమే అనుటయా? తొలిది గాదు, ప్రహేళికాదులయందు అతివ్యాప్తి కతంబున. రెండవది యేని అంగీకారమే. ఓయి, రసాది మాత్రరూపమేయయిన ధ్వని కావ్యమునకు ఆత్మయేని అపక్షమున—

8 "అత్త (మగనితల్లి) ఇక్కడ పరుండును; నేనిక్కడ; పగలే చూచుకొమ్ము, ఓయి తెరువరీ, రేఁజీకటి వాఁడా, నా పడుకలో పరుండకుమా."

అని వస్తుమాత్రము వ్యంగ్యమగునట్టి యిట్టి తావున కావ్యత్వవ్యవహారమెట్లు? అని యడుగుదు రేని, ఇచ్చటను రసాభాసవత్త్వము చేతనే కావ్యత్వ వ్యవహారము అని చెప్పెదము. అట్లుగానిచో, "దేవదత్తుఁడు గ్రామమునకుం బోవుచున్నాఁడు" అను వాక్యమున అతని భృత్యుఁడు అతని వెంటఁబోవుట యనెడి వ్యంగ్యము స్ఫురించుచున్నందున కావ్యత్వము కలిగెడును. కలుగునుగాక యనుట సరిగాదు; ఏలయన, రసము గల దానికి మాత్రమే కావ్యత్వము అంగీకరింపఁబడి యుండుట చేత. అది యెట్లనిన వేదశాస్త్ర విముఖులు,

8 అత్తా ఏత్థ నిమజ్జఇ, ఏత్థ అహం; దిఅసఅం పలోఏహి,
మా పహిఅ, రత్తిఅన్ధఅ, సేజ్జాఇం మహ నిమజ్జహిసి.
[ఛాయా.—శ్వశ్రూ రత్ర నిమజ్జతి, అత్రాహం; దివస ఏవ ప్రలోకయ,
మా పథిక, రాత్ర్యన్ధక, శయ్యాయాం మమ నిమఙ్క్ష్యసి.]

సుకుమారమతులు నగు రాజపుత్రులు లోనగు శిష్యులకు రామాదుల వలె ప్రవర్తింపవలయును రావణాదులవలె ప్రవర్తింపఁగూడదు అని యీతీరున కృత్యమందు ప్రవృత్తిని అకృత్యము నుండి నివృత్తిని ఉపదేశించుటయే కావ్యమునకు ప్రయోజనమని ప్రాచీనులును చెప్పియుండుటం బట్టి. అట్లే ఆగ్నేయపురాణమందును చెప్పఁబడియున్నది: "మాటనేర్పు ప్రధానమైన కావ్యమందు నయితము రసమే జీవితము" అని. వ్యక్తివివేకకారుఁడును కావ్యమునకు ఆత్మ అనఁగా ఏది తాను అంగియై తనకు ఇతరమెల్ల అంగముగానుండునో అది రసాదికము అను విషయమున ఎవనికిని వైమత్యము లేదు" అని చెప్పియున్నాఁడు. ధ్వనికారుఁడును "ఏలయన, కవి ఇతివృత్తమాత్రమును నిర్వహించుటచేత కావ్యమునకు ఆత్మసిద్ధి కలుగదు; ఇతిహాసాదులవలననే అది నెఱవేఱును గావున." ఇత్యాది చెప్పియున్నాఁడు. మఱి, అట్లగునెడల వేని కేని ప్రబంధాంతర్వర్తులైన కొన్ని నీరసపద్యములకు కావ్యత్వము కలుగ దందురేని అట్లు అనఁ గూడదు; ఎట్లన, రసవత్పద్యాంతర్గత నీరస పదములకు పద్యరసముచేత నెట్లో అట్లే ప్రబంధరసముచేతనే వానికి రసవత్త్వము అంగీకృత మగుటం బట్టి. మఱి నీరసములకుం గూడ గుణాభివ్యంజక వర్ణము లుండుటవలనను దోషములు లేని కతంబునను అలంకారము లుండుటవలనను కావ్యమనెడి వ్యవహారము ఏది కలదో అది రసాదిమంతమగు కావ్యబంధము తోడి సామ్యమువలన గౌణమే. "కావ్యమునకు ఆత్మ రీతి" యనెడి వామనోక్తియు సరిగాదు. ఏలన, రీతి సంఘటనా విశేషమగుటవలన, సంఘటనయు అవయవ సంస్థాన రూపమగుటవలన, ఆత్మ అందులకన్న వేఱు గావున. మఱియు ధ్వనికారుఁడు,

> "సహృదయులు కొనియాడునట్టిది కావ్యమునకు ఆత్మయని అర్థము ఏది వ్యవస్థితమై యున్నదో దానికి - వాచ్యము, ప్రతీయమానము - అని రెండు భేదములు స్మరింపఁబడి యున్నవి."

అని చెప్పిన వాచ్యాత్మత్వము 'కావ్యమునకు ఆత్మ ధ్వని' అనెడి తన వచనమునకు విరుద్ధ మగుటచేతనే అపాస్తము.

కావున, కావ్యము యొక్క స్వరూపము ఏమో చెప్పుచున్నాఁడు.—

౩. <u>రసాత్మకమయిన వాక్యము కావ్యము.</u>

రస స్వరూపము పిమ్మట చెప్పెదము. దేనికి సారభూత మగుట చేత రసము జీవనము నొసఁగునో (అది కావ్య మనుట.) అది (రసము) లేక దానికి (కావ్యమునకు) కావ్యత్వము ఉండదని చెప్పఁబడినందున. రసింపఁబడునది (ఆస్వాదింపఁ బడునది) రసము అను వ్యుత్పత్తి కలిమిచే భావ తదాభాసాదులుకూడ గ్రహింపఁబడును. అందు రస మెట్లన—

[4] "పడుకటింట ఎవ్వరును లేమిని గనిపట్టి మిక్కిలి మెల్లఁగా పడుకనుండి లేచినదై నిద్రామిషను బొందియున్న పతియొక్క ముఖమును చాలసేపు పరికించి నిశ్శంకముగా అతని చెక్కిటిని నిండుగా ముద్దుగొని అందు పులకలు మొలవం గని మోము వాంచినదైన బాలను ప్రియుఁడు నవ్వుచు చిరకాలము ముద్దుగొనెను."

ఇచట సంభోగ శృంగారము రసము.

భావము ఎట్లన మహాపాత్ర రాఘవానందసాంధివిగ్రహికుల వారిది.-

[5] "ఏ యొకానొకనికి పొలసులోని తావున సముద్రము, వీఁపున జగద్వలయము, కోఱయందు ధరణి, గోటను అసురేంద్రుఁడు, పాదమున మన్ను మిన్ను, క్రోధమున క్షత్త్రి సమూహము, అలుగున దశకంధరుఁడు, చేతను ప్రలంబాసురుఁడు, ధ్యానమున విశ్వము, కత్తియందు అధార్మికుల సమూహమును అణఁగెనో, ఆ యీతనికి నమస్కారము."

---

4 శూన్యం వాసగృహం విలోక్య, శయనా దుత్థాయ కిఞ్చిచ్ఛనై-,
ర్నిద్రా వ్యాజ ముపాగతస్య సుచిరం నిర్వర్ణ్య పత్యు ర్ముఖమ్
విస్రబ్ధం పరిచుమ్బ్య జాతపులకా మాలోక్య గణ్డస్థలీం
లజ్జానమ్రముఖీ ప్రియేణ హసతా బాలా చిరం చుమ్బితా. [అమరుక.

5 యస్యా లీయత శల్కసీమ్ని జలధిః, పృష్ఠే జగన్మణ్డలం,
దంష్ట్రాయాం ధరణీ, నఖే దితిసుతాధీశః, పదే రోదసీ,
క్రోధే క్షత్త్రగణః శరే దశముఖః, పాణౌ ప్రలమ్బాసురో,
ధ్యానే విశ్వ, మసా వధార్మిక కులం, కస్మైచి, దస్మై నమః. [రాఘవానంద.

ఇట భగవద్విషయమయిన భావము. రసాభాసము ఎట్లన.-

1 "తేఁటి తన ప్రియను అనువర్తించుచు పూవనెడి యొకటేపాత్రమందు మకరందమును త్రాగెను; నల్ల యిఱ్ఱియు స్పర్శసౌఖ్యముచే కన్నుమూసి కొన్నదైన యిఱ్ఱిలేమను కొమ్ముతో గోఁకెను."

ఇచట సంభోగ శృంగారము తిర్యగ్విషయ మైనందున రసాభాసము. ఇట్లే ఇతరంబును.

కావ్యమందు దోషముల స్వరూపము ఎట్టిదో చెప్పుచున్నాఁడు.

౪. దోషములు దానికి (కావ్యమునకు) అపకర్షకములు.

శ్రుతిదుష్టాపుష్టార్థత్వాదులు కాణత్వ ఖంజత్వాదులవలె శబ్దార్థద్వారముచేత దేహద్వారముచేతనుంబోలె, వ్యభిచారిభావాదులను స్వశబ్దముచే చెప్పుట లోనగునవి మూర్ఖత్వాదులవలెను సాక్షాత్తుగా కావ్యమునకు ఆత్మభూతమయిన రసమును కుదియించుచు కావ్యమునకు అపకర్షకములని చెప్పఁబడును. వీనికి విశేషోదాహరణములను పిమ్మటఁ జెప్పెదము.

గుణముల స్వరూపము ఏమనఁగా చెప్పుచున్నాఁడు:—

౫. గుణాలంకారరీతులు ఉత్కర్షకు హేతువు అని చెప్పఁబడినవి.

గుణములు శౌర్యాదులవలె, అలంకారములు కంకణకుండలాదులవలె, రీతులు అవయవ సంస్థాన విశేషములవలె. దేహద్వారమునం బోలె శబ్దార్థ ద్వారంబున దానినే అనఁగా కావ్యమునకు ఆత్మభూతమయిన రసమును ఉత్కర్షించుచు కావ్యమునకు ఉత్కర్షకములని చెప్పఁబడును. ఇట గుణములు రసధర్మములు. అటులైనను ఇట గుణ శబ్దము ఔపచారికముగా గుణాభివ్యంజక శబ్దార్థపరముగా ప్రయోగింపఁబడినది. మఱి అందువలన "గుణాభివ్యంజకములగు శబ్దములు రసమునకు ఉత్కర్షకములు" అని చెప్పినట్లగును అని మున్నే చెప్పఁబడినది. వీనికిని విశేషోదాహరణములను పిమ్మట చెప్పెదము.

ఇది సాహిత్యదర్పణమందు

కావ్య స్వరూప నిరూపణమను ప్రథమ పరిచ్ఛేదము

---

1. మధు ద్విరేఫః కుసుమైకపాత్రే పపౌ ప్రియాం స్వామనువర్తమానః
శృఙ్గేణ చ స్పర్శనిమీలితాక్షీం మృగీమకణ్డూయత కృష్ణసారః. [కుమార.

# ద్వితీయ పరిచ్ఛేదము

## వాక్యస్వరూప నిరూపణము

వాక్యస్వరూపమును చెప్పుచున్నాఁడు,

౬. యోగ్యత, ఆకాంక్ష, ఆసత్తియుఁ గలదైన పదసముదాయము వాక్య మనఁబడును.

యోగ్యతయనఁగా పదార్థముల పరస్పరసంబంధమందు బాధ లేమి, బాధాభావము లేకున్నను పదోచ్చయమునకు వాక్యత్వము కలుగునేని, "నిప్పుతోఁ దడుపుచున్నాఁడు" ఇత్యాదియు వాక్యమగును. ఆకాంక్ష యనఁగా పదార్థోపస్థితికి పర్యవసానము లేమి. దాని స్వరూపము వినువాని జిజ్ఞాస. నిరాకాంక్షము వాక్యమగునేని, 'ఆవు గుఱ్ఱము పురుషుఁడు ఏనుఁగు' ఇత్యాదులకును వాక్యత్వము కలుగును. ఆసత్తి యనఁగా బోధకు విచ్ఛేదము లేమి. బోధకు విచ్ఛేదమున్నను వాక్యత్వము కలుగునేని ఇప్పు డుచ్చరించిన దేవదత్తపదమునకు దినాంతరోచ్చరితమయిన గచ్ఛతిపదముతో సంగతి కలిగెడును. ఇట ఆకాంక్షా యోగ్యతలు (యథాక్రమముగా) ఆత్మార్థధర్మములైనను వానికి పదోచ్చయ ధర్మత్వము ఉపచారము వలన.

౭. వాక్యోచ్చయము మహావాక్య మనఁబడును.

యోగ్యతాకాంక్షాసత్తియుక్తమైన వాక్యోచ్చయమే

౮. ఇట్లు వాక్యము రెండువహంబుగా నంగీకృతము.

ఇట్లు అనఁగా వాక్యత్వముచేతను, మహావాక్యత్వముచేతను. చెప్పఁబడియు నున్నది.—

"తమతమ యర్థముల బోధచేత సమాప్తములయిన వాక్యములు మరల పరస్పరము అంగాంగిత్వాకాంక్షచేత పరికింపఁబడి ఏకవాక్యమగును." అని.

అందు వాక్యమెట్లన- "పడుకటింట" ఇత్యాది. మహావాక్య మెట్లన- రామాయణ మహాభారత రఘువంశాది.

పదోచ్చయము వాక్యమని చెప్పఁబడినది. అటం బదలక్షణ మేమి? అనం జెప్పుచున్నాఁడు.—

౯. ప్రయోగార్హములు అనన్వితములు ఏకార్థబోధకములు నగు వర్ణములు పద మనంబడును.

ఉదాహరణము.- ఘటము. ప్రయోగార్హములనుటచే ప్రాతిపదికమును తొలఁగించుట; అనన్వితములనుటచే వాక్యమహావాక్యములను (దొలఁగించుట); ఏక అనుటచే సాకాంక్షములైన పెక్కు పదములుగల వాక్యములను (తొలఁగించుట); అర్థబోధకములనుటచే కచటతపేత్యాదులను (తొలఁగించుట) వర్ణములు అని బహువచనము అవివక్షితము.

౧౦. వాచ్యము లక్ష్యము వ్యంగ్యమును అని అర్థము ముత్తెఱఁగుల నున్నది.

వాని స్వరూపమును చెప్పుచున్నాఁడు.—

౧౧. వాచ్యార్థము అభిధచేత ఎఱుకపడునది, లక్ష్యము లక్షణచేత, వ్యంగ్యము వ్యంజనచేత; అవి మూఁడు శబ్దముయొక్క శక్తులు. అందు సంకేతింపఁబడిన యర్థమును బోధించుటవలన మొదలిది అభిధ.

అవి అనఁగా అభిధాదులు. ఉత్తమవృద్ధుఁడు మధ్యమవృద్ధునితో "ఆవును తెమ్ము" అని చెప్పుటయు, ఇతఁడు ఆవును తేఁగడంగుటయుఁ బరికించి బాలుఁడు ఈ వాక్యమునకు 'గంగడోలులోనగునవి గలిగిన ముద్దను తెచ్చుట' అర్థము అని తొలుత గ్రహించును. మఱి యనంతరము 'ఆవును కట్టుము, అశ్వమును తెమ్ము' ఇత్యాదియందు ఆవాపోద్ధారములచేత (నాటుటచేతను ఎత్తివైచుటచేతను) ఆవుశబ్దమునకు గంగడోలుగలది యర్థమనియు, తెచ్చుటశబ్దమునకు కొనివచ్చుట యర్థమనియు సంకేతమును గ్రహించును. ఒక్కొక్కయెడ ప్రసిద్ధపదములతోఁ గూడఁ బలుకుటచేత; ఉదాహరణము.- 'ఇచ్చట విచ్చిన తామరసములోపల తేనియలను తేనెటీఁగ త్రాఁగుచున్నది.' అను వాక్యమున.

కొన్నిట ఆప్తుని యుపదేశమువలన. ఎట్లన,- "దీనిపేరు గుఱ్ఱము" అనుచోట. ఆ సంకేతితార్థమును చెప్పునది శక్త్యం

తరముచేత ఎడపడనిది శబ్దముయొక్క శక్తి అభిధ యని పేర్కొనఁబడును.

౧౨. సంకేతము జాతియందు గుణద్రవ్యక్రియలయందును గ్రహింపఁబడును.

జాతియనఁగా గోపిండాదులయందు గోత్వాదికము. గుణమనఁగా విశేషమును గలిగించునట్టి హేతువు సిద్ధమైన వస్తుధర్మము. ఎట్లన శుక్లాది గుణములు గవాదికమును సజాతీయములయిన కృష్ణగవాదులనుండి వేఱుపఱచును. ద్రవ్యశబ్దములు ఏకవ్యక్తివాచకములు హరిహరడిత్థడపిత్థాదులు. క్రియలు సాధ్య రూపములు వస్తుధర్మములు పాకాదులు. ఎట్లన, వీనియందు ప్రొయి యెక్కించుట మొదలిదిగా ప్రొయినుండి దించుట తుదిదిగా ముందువెనుకలుగాఁగలుగు వ్యాపారపరంపర లోనగునవి పాకాదిశబ్దములకు వాచ్యములు. వీనియందేసుమా వ్యక్తియొక్క యుపాధు లందు (ధర్మములందు) సంకేతము గ్రహింపఁబడును; వ్యక్తియందుఁ గాదు; ఏలన ఆనంత్యము వ్యభిచారము అను దోషములు సంభవించుటవలన.

ఇఁక లక్షణ.—

౧౩. ముఖ్యార్థము సరిపడనప్పుడు దానితో సంబంధించినట్టిది వేఱొకయర్థము రూఢివలనఁగాని ప్రయోజనము వలనఁగాని శబ్దమునకు అర్పితమైన యేశక్తిచేత తోఁచునో అది లక్షణ.

'కళింగుఁడు సాహసికుఁడు' ఇత్యాదియందు కళింగాదిశబ్దము దేశవిశేషరూప మయిన స్వార్థమందు సంభవింపనిదై తనతోఁ గూడిన పురుషాదులను ఏశబ్దశక్తిచేత తోఁపించుచున్నదో, మఱియు దేనిచేత 'గంగయందు గొల్లపల్లె' ఇత్యాదియందు గంగాదిశబ్దము జలమయాది రూపమయిన యర్థముం జెప్పనది యగుటవలన ప్రకృతమందు సరిపడనిదై తనకు సామీప్యాది సంబంధముచే సంబంధియైన తటాదిని బోధించుచున్నదో దానికి శబ్దమునందు అర్పితము అనఁగా స్వాభావికముకన్న వేఱు - ఈశ్వరుఁడు ఉద్భావింపనిది యొండె - అగు శక్తికి లక్షణ యని పేరు. పూర్వోదాహరణమున హేతువు రూఢి అనఁగా ప్రసిద్ధియే. ఉత్తరోదాహరణమున 'గంగదరియందు

గొల్ల పల్లె' అను ప్రతిపాదనచే లభించెడి శీతత్వపావనత్వాతిశయమును బోధించుట (యను) ప్రయోజనము హేతువు. హేతువు లేకయు దేనినో యొకదానిని సంబంధిని లక్షించుటచేత అతిప్రసంగము కలుగును, కావున దానిని వారించుటకై "రూఢివలనఁగాని ప్రయోజనమువలనఁ గాని" అనుట

కొందఱు 'పనియందు కుశలుఁడు' అని రూఢికి ఉదాహరింతురు. వారి యభిప్రాయము ఇది - 'కుశాన్ లాతి' అను వ్యుత్పత్తిచే లభించునది కుశగ్రాహియను (నది) ముఖ్యార్థము ప్రకృతమున సంభవింపనిదై వివేచకత్వాది సాధర్మ్యసంబంధ సంబంధియైన యర్థమును దక్షుఁడు (నేర్పరి) అనుదానిని బోధించును. దానిని ఇతరులు ఒప్పుకొనరు. కుశగ్రాహియనునర్థము వ్యుత్పత్తిచేత లభించునది యైనను దక్షరూపార్థమే ముఖ్యార్థ మగుటవలన. ఏలన శబ్దములకు వ్యుత్పత్తి నిమిత్త మొకటి ప్రవృత్తినిమిత్తము మఱియొకటి యగుటంబట్టి; వ్యుత్పత్తిలభ్యమే ముఖ్యార్థ మగునేని, 'గమేర్డోః' (ఉణాది-౨,౬౭) అనుటచే గమధాతువునకు డోప్రత్యయము (ను చేర్చుట) వ్యుత్పాదితమయిన గోశబ్దమునకు శయనకాలమందును ప్రయోగము కలిమిచేత, 'గోవు పరున్నది' అనుచోటగూడ లక్షణ ప్రసక్తించును.

దాని భేదములను చెప్పుచున్నాఁడు.—

౧౪. వాక్యార్థమందు అన్వయము సిద్ధించుటకై ముఖ్యార్థము ఇతరమును ఆకర్షించుటసంభవించును; అందు తన్నుంగూడ తెచ్చు పక్షమున అలక్షణకు ఉపాదాన లక్షణ యని పేరు.

రూఢియందు ఉపాదానలక్షణకు ఉదాహరణము - 'శ్వేతము (తెల్లనిది) దవుడుసేయుచున్నది.' ప్రయోజనమందు ఉదాహరణము.- 'కుంతములు (ఈఁటెలు) ప్రవేశించుచున్నవి.' ఈ రెంటను శ్వేతాదులును కుంతాదులును అచేతనము లగుటం బట్టి కేవలములుగా ధావన (దవుడుసేయుట) ప్రవేశన క్రియలయందుఁ కర్తలుగా

అన్వయమును పొందనివై తత్సిద్ధికై తమకు సంబంధులైన అశ్వాదులను పురుషాదులను తెచ్చుచున్నవి. పూర్వోదాహరణంబున ప్రయోజనాభావమువలన రూఢి; ఉత్తరోదాహరణమం దన్ననో కుంతాదుల యతిసాంద్రత్వము ప్రయోజనము. ఇందును ముఖ్యార్థమయిన తన్నుఁగూడ తెచ్చుట కలదు; లక్షణయందన్ననో ఇతరమును మాత్రమే ఉపలక్షించుట; అని యీ రెండు లక్షణలకును భేదము. దీనినే అజహాత్స్వార్థ యనుదురు.

౧౩. తన్ను అర్పించుట వాక్యార్థమందు ఇతరమునకు అన్వయము సిద్ధించుటకై ఉపలక్షణ హేతు వగుటంబట్టి ఇది లక్షణలక్షణయని పేర్కొనం బడును.

రూఢి ప్రయోజనములందు లక్షణలక్షణకు ఉదాహరణములు 'కళింగుఁడు సాహసికుఁడు,' 'గంగలో గొల్లపల్లి.' అనునవి. వీనియందు పురుష తటములకు వాక్యార్థమందు అన్వయసిద్ధికై కళింగ గంగా శబ్దములు తమ్ము అర్పించుచున్నవి —

మఱియొక యుదాహరణము.—

2 "నీవు కర ముపకారము చేసితివి, దాని నెట్లు చెప్పఁగలము! నీచేత ఉత్కృష్టముగా సౌజన్యము వెల్లడింపఁబడినది. సఖుఁడా, ఇట్టే ఎల్లప్పుడుం జేయుచు అందువలన నూఱేండ్లు సుఖముండుము."

ఇచ్చట అపకారాదులకు వాక్యార్థమునందు అన్వయము సిద్ధించుటకై ఉపకృతాది శబ్దములు తమ్ము అర్పించుచున్నవి. అపకారినింగూర్చి ఉపకారాదికము ప్రతిపాదించుటచేత ముఖ్యార్థబాధ; వైపరీత్య లక్షణము సంబంధము, ఫలము అపకారాతిశయము. దీనినే జహాత్స్వార్థ యందురు.

౧౪. ఆరోపాధ్యవసానములచేత అవి ఒక్కొక్కటియు రెండేసివిధములు.

అవి యనఁగా పూర్వోక్తములు నాలుగును.

---

2. ఉపకృతం బహూ. తత్రకి ముచ్యతే! సుజనతా ప్రథితా భవతా పరమ్. విదధ దీదృశ మేవ సదా సఖే, సుఖిత మాస్వ తతః శరదాం శతమ్.

౧౭. మ్రింగఁబడని (దాపఁబడని) విషయమునకు ఇతరముతో తాదాత్మ్యమును తోఁపఁజేయునది సారోప యనఁబడును. దాఁపఁబడినదానికి సాధ్యవసానిక యనఁబడును.

విషయిచేత మ్రింగఁబడని విషయమునకు దానితోఁగూడ తాదాత్మ్యబోధను చేయునది సారోప; ఇదే రూపకాలంకారమునకు బీజము. రూఢియందు ఉపాదానలక్షణ సారోపకు ఉదా.- 'గుఱ్ఱము తెల్లనిది దవుడు సేయుచున్నది.' ఇందు శ్వేత గుణముకలదైన గుఱ్ఱము అనిగీర్ణ (మ్రింగఁబడని) స్వరూపగలది సమవాయసంబంధముచేత తనయందు ఉన్నట్టి గుణముతోడి తాదాత్మ్యముతో తోఁచుచున్నది. ప్రయోజనమందు ఉదా- 'ఇవె ఈఁటెలు ప్రవేశించుచున్నవి.' ఇచట సర్వనామముచేత ఈఁటెలుధరించిన పురుషులను నిర్దేశించినందున సారోపత్వము; రూఢియందు లక్షణలక్షణ సారోప యెట్లన్న - 'కళింగుఁడు పురుషుఁడు పోవుచున్నాఁడు;' ఇట పురుషునికి కళింగమునకు ఆధారాధేయభావము సంబంధము. ప్రయోజనమం దెట్లన్న. 'ఆయువు నేయి;' ఇచట ఆయుష్కారకమైనను నేయి కార్యకారణభావ సంబంధసంబం ధ్యాయుస్తాదాత్మ్యముతో తోఁచుచున్నది; ఇతరములకంటె విలక్షణముగా అవ్యభిచారముగా (తప్పక) ఆయుస్సుం జేయుట ప్రయోజనము.

ఒండె.—రాజకీయుఁడు పురుషుఁడు పోవుచుండఁగా, 'రాజు ఇతఁడు పోవుచున్నాఁడు' అనుట: ఇట స్వస్వామిభావలక్షణము సంబంధము. ఒండె- అగ్రమాత్రమైన అవయవభాగమును 'చేయి యిది' అనుట; ఇట అవయవావయవిలక్షణము సంబంధము. 'బ్రాహ్మణుఁడైనను వడ్లంగి యితఁడు', ఇట తాత్కార్మ్యలక్షణము. ఇంద్రార్థములైన (ఇంద్ర పూజార్థమయిన) ప్రతిమలను 'ఇవి యింద్రులు' అని వ్యవహరించుట; ఇట తాదర్థ్యలక్షణము సంబంధము. ఇట్లే ఇతరస్థలములందును.-మఱి నిగీర్ణమయిన విషయమునకు ఇతరముతో తాదాత్మ్యమును తోఁపించునది సాధ్యవసాన; దీని నాలుగు భేదములకును పూర్వోదాహరణములే.

౧౮. అవి యన్నియు సంబంధము సాదృశ్యేతర మగునేని శుద్ధ లనంబడును; సాదృశమగునేవి గౌణ లనఁబడును. ఇందువలన అవి పదునాఱు భేదము లయినవి.

అవి యనఁగా పూర్వోక్తములు ఎనిమిది భేదములు గల లక్షణలు. సాదృశ్యేతర సంబంధము లనఁగా కార్యకారణభావాదులు. ఇందు శుద్ధలకు పూర్వోదాహరణములే. రూఢియందు ఉపాదాన లక్షణ సారోప గౌణి యెట్లన.- 'ఈ తైలములు హేమంతమందు సుఖములు;' ఇట తైలశబ్దము నువ్వులనూనెయనెడు ముఖ్యార్థమును తోఁడ్కొనియే ఆవాలు లోనగువాని నూనెలయందు వర్తించుచున్నది. ప్రయోజనమం దెట్లన రాజకుమారులును తత్సదృశులును పోవుచుండఁగా 'వీరుగో రాజకుమారులు పోవుచున్నారు' అనుట. రూఢియందు ఉపాదాన లక్షణ సాధ్యవసాన గౌణి యెట్లన- 'తైలములు హేమంతమున సుఖములు.' ప్రయోజనమం దెట్లన.- 'రాజకుమారులు పోవుచున్నారు.' రూఢియందు లక్షణలక్షణ సారోప గౌణి యెట్లన- 'రాజు గౌడేంద్రుని కంటకుని (క్షుద్రశత్రుని) శోధించుచున్నాఁడు.' ప్రయోజనమం దెట్లన- 'ఆవు వాహీకుఁడు.' రూఢియందు లక్షణలక్షణ సాధ్యవసాన గౌణియెట్లన.- 'రాజు కంటకుని శోధించుచున్నాఁడు.' ప్రయోజనమం దెట్లన్న-'ఆవు భాషించుచున్నది.' ఇట కొందఱందరు- 'గోసహచారులైన గుణములు జడత్వ మందత్వాదులు లక్షింపఁబడుచున్నవి; అవి గోశబ్దమునకు వాహీకార్థముం జెప్పుటయందు నిమిత్తమగుచున్నవి.' అని. అది సరిగాదు. ఏలన- గోశబ్దమునకు అగృహీతసంకేతమయిన వాహీకార్థమును వచించుట శక్యముగామివలనను, గోశబ్దార్థ మాత్రమును చెప్పుటవలన అభిధ విరతమైనందునను, విరతమైనదానిని మరల లేపుట లేనందునను. మఱి కొందఱు ఇట్లందురు.- 'గోశబ్దము వాహీకార్థమును చెప్పదు, మఱి యేమన, తనయర్థముతోనుండు గుణముల సాజాత్యముచేత వాహీకార్థగతములయిన గుణములనే లక్షించును.'

అని. దానిని సయితము ఇతరులు ఒప్పుకొనరు. అది యెట్లన,— గోశబ్దము వలన వాహీకార్థము తోఁచునా తోఁపదా? ఆద్యపక్షమందును గోశబ్దమువలననే తోఁచునా? లేక లక్షితమయిన గుణము వలన అవినాభావద్వారమున తోఁచునా? అందు మొదటిది గాదు; ఏలన వాహీకార్థము అసంకేతిత మగుటంబట్టి. మఱి రెండవదియుం గాదు; ఏలన, అవినాభావముచేత లభించునర్థమునకు శబ్దసంబంధి యైన యన్వయమున ప్రవేశము లేమింజేసి; శాబ్దియగు నాకాంక్ష శబ్దముచేతనే పూర్తింజెందును. రెండవ పక్షంబునుం గాదు; ఏలన గోశబ్దమువలన వాహీకార్థము తోఁపనియెడల అప్పుడు దీనికిని వాహీకశబ్దమునకును సామానాధికరణ్యము అసంగత మగును.

కావున నిట గోశబ్దము ముఖ్యవృత్తిచేత వాహీకశబ్దముతో నన్వయమును పొందనేరనిదై అజ్ఞత్వాది సాధర్మ్య సంబంధమువలన వాహీకార్థమును లక్షించును. వాహీకుని యజ్ఞత్వాద్యతిశయమును బోధించుట ప్రయోజనము. ఇట్టిది గుణయోగంబున గౌణియనఁ బడును. మొదలిదన్ననో ఉపచారము చేరనందున శుద్ధ; ఎట్లన,— ఉపచారమనఁగా అత్యంతము భిన్నములైనవానికి (రెంటికి) సాదృశ్యాతిశయమహిమచే అభేదప్రతీతిని మఱఁగించుటమాత్రము; ఎట్లన—అగ్నిమాణవకులకు. శుక్లమునకును పటమునకును అన్ననో అత్యంతభేదప్రతీతి లేదు. కావున ఇట్టిస్థలములందు శుద్ధయే లక్షణ.

౧౫. వ్యంగ్యము గూఢము నగూఢంబు నగుటం బట్టి ప్రయోజనలక్షణలు ఇరు దెఱంగు లగును.

ప్రయోజనమందు లక్షణలో ఎనిమిది భేదములు ఏవి చూపఁబడినవో అవి ప్రయోజనరూపమయిన వ్యంగ్యము గూఢము నగూఢము నగుటంబట్టి ప్రత్యేకము రెండేసియై పదునాఱు భేదము లగును. అందు గూఢము వాక్యార్థభావనచేత పరిపక్వమయిన బుద్ధివిభవము చేత మాత్రమే ఎఱుకపడునది; ఎట్లన—'నీవు కర ముపకారము.'

ఇత్యాది. అగూఢము అతిస్ఫుట మగుటంబట్టి ఎల్లజనులకుం దెలియునట్టిది; ఎట్లన- 'కామినులకు యౌవనమదమే లలితములను ఉపదేశించును;' ఇట 'ఉపదేశించును' అనుట 'ఆవిష్కరించును' అనుటను లక్షించును; ఆవిష్కారాతిశయముగూడ అభిధేయమువలె స్ఫుటముగా తోఁచుచున్నది.

౨౦. ప్రయోజనము ధర్మి ధర్మగతంబు అగుటంబట్టి ఇవియు రెండేసి భేదము లగును.

ఇంతకుమున్ను ఇప్పుడే చెప్పినట్టివి యీపదునాఱువిధముల లక్షణలును ఫలము ధర్మిగతంబును ధర్మగతంబును అగుటవలన ఒకటొకటియు ఇరుదెఱంగులై ముప్పదిరెండు భేదము లగును. దిఙ్మాత్రము ఎట్లన.—

[1] "నున్నని నలుపుకాంతితో మింటికి పూఁతపూయుచు మేఘములు తోడనాడుచున్న బలాకలతో నొప్పారుచున్నవి; వాయువులు తుంపరలుగలవి; మబ్బుచెలికాండ్రయొక్క (నెమళ్ళయొక్క) సంతోషపుఁగేకలు మధురముగా నున్నవి. ఇవన్నియు నిష్టే విజృంభించును గాక! నేను అత్యంతకఠినహృదయుఁడను రాముఁడను. సర్వమును సహింతును. మఱి వైదేహి యేమగునో! అక్కటా! కట్టా! దేవీ, ధీరవు గమ్ము."

ఇట అత్యంత దుఃఖసహిష్ణు రూపుఁడు రాముఁ డనుధర్మి లక్ష్యము, ఆసహిష్ణుతయొక్క యతిశయము ఫలము. 'గంగలో గొల్లపల్లె' అనునెడ తటమందు శీతత్వ పావనత్వరూపమయిన ధర్మముయొక్క యతిశయము ఫలము.

౨౧. ఇట్లని నలువది భేదములను లక్షణయందు పెద్దలు చెప్పియున్నారు.

రూఢియందు ఎనిమిది, ఫలమందు ముప్పదిరెండును లక్షణాభేదములు. మఱియు—

౨౨. పద వాక్య గతత్వముచేత ప్రత్యేకము అవియు రెండేసి విధములు.

---

1 స్నిగ్ధ శ్యామల కాన్తి లిప్త వియతో వేల్లద్బలాకా ఘనాః;
వాతాః శీకరిణః; పయోదసుహృదా మానన్దకేకాః కలాః;
కామం సన్తు, దృఢం కఠోరహృదయో రామో౽స్మి, సర్వం సహే.
వైదేహీ తు కథం భవిష్యతి! హాహా! హా! దేవి, ధీరా భవ. [హనుమన్నాటక.

అవి యనఁగా ఇపుడు చెప్పిన నలువది భేదంబులు. అందు పద గత మెట్లన.—'గంగలో గొల్లపల్లె'. వాక్యగత మెట్లన.—'నీవు కర ముపకారము' ఇత్యాది.—ఇట్లు లక్షణలో ఎనుబది భేదములు గలవు.

ఇఁక వ్యంజన.—

౨౩. అభిధాదులు విరతములైన పిమ్మట ఏవృత్తి వేఱర్థమును బోధించునో శబ్దముదియు అర్థాదికముదియు నగు నావృత్తి వ్యంజన యనంబడును.

"శబ్దంబు బుద్ధియు కర్మయు విరమించిన మఱివ్యాపారము ఉండదు." అను న్యాయంబున అభిధా లక్షణా తాత్పర్యము లనెడి మూఁడువృత్తులును తమతమ యర్థమును బోధించి ఉపక్షీణము లైనంతట ఏవృత్తి వేఱర్థమును బోధించునో శబ్దముయొక్కయు అర్థముయొక్కయు ప్రకృతి ప్రత్యయాదులయొక్కయు ఆశక్తి,- వ్యంజనము, ధ్వననము, గమనము, ప్రత్యాయనము ఇత్యాది పేర్లకు విషయమైనట్టిది - వ్యంజన యనంబడును. అందు.—

౨౪. అభిధా లక్షణా మూలములై శబ్దముయొక్క వ్యంజన యిరు దెఱంగులు.

అభిధామూలను జెప్పుచున్నాఁడు.

౨౫. అనేకార్థమైన శబ్దమునకు సంయోగాదులచేత ఒకట నర్థము నియంత్రితము కాఁగా అన్యబోధకు హేతువయిన వ్యంజన అభిధామూల.

ఆది శబ్దముచేత విప్రయోగాదులు గృహీతములు. చెప్పినారు గదా.—

"సంయోగము, విప్రయోగము, సాహచర్యము, విరోధిత, ప్రయోజనము ప్రకరణము, చిహ్నము, వేఱుశబ్దముయొక్క సన్నిధి, సామర్థ్యము, ఔచిత్యము, దేశము, కాలము, వ్యక్తి, స్వరాదులును, శబ్దముయొక్క యర్థము స్పష్టము కాన ప్పుడు విశేషము జ్ఞప్తికి తెచ్చుటకు హేతువులు" అని.

'సశంఖచక్రుఁడు హరి' అని శంఖచక్రయోగముచే హరి శబ్దము విష్ణువునే చెప్పుచున్నది; అశంఖచక్రుఁడు హరి' అని అవి లేమిచే

అతనినే; 'భీమార్జునులు' అని అర్జునుఁడు పార్థుఁడు; 'కర్ణార్జునులు' అని కర్ణుఁడు సూతపుత్త్రుఁడు: 'స్థాణుని మ్రొక్కుచున్నాను' అని స్థాణుఁడు శివుఁడు; 'సర్వమును దేవరకు ఎఱుక' అని దేవరయనఁగా నీవు; 'కుపితుఁడు మకరధ్వజుఁడు' అని మకరధ్వజుఁ డనఁగా కాముఁడు; 'దేవుఁడు పురారి' అని పురారి శివుఁడు; 'మధువుచేత మత్తము పికము' అని మధువు వసంతము: మిమ్ము దయితా ముఖము రక్షించుఁగాక.' అని ముఖము సామ్ముఖ్యము; 'చంద్రుఁడు మింట వెలుఁగుచున్నాఁడు' అని చంద్రుఁడు శశి; 'రాత్రి చిత్ర భానుఁడు' అని చిత్రభానుఁడు వహ్ని; 'రథాంగము ప్రకాశించు చున్నది' అని నపుంసకవ్యక్తిచేత రథాంగము చక్రము, (ఇట మూలములో 'రథాఙ్గమ్, అని నపుంసకలింగ ముదాహృతము;) మఱి స్వరము వేదమునమాత్రమే విశేషబోధకరము, కావ్యమందుఁ గాదు, కావున దాని విషయము ఉదాహృతము కాదు.

మఱియు, దీనిని సహింపనివారు కొందఱు ఇట్లు చెప్పుదురు.- 'స్వరము కూడ కాక్వాదిరూపము కావ్యమున విశేష ప్రతీతికరమే. ఉదాత్తాది రూపమయిన స్వరము కూడ (భరత)ముని పఠించిన ప్రకారమున శృంగారాది రసవిశేష ప్రతీతికరముగానే యున్నది;' అని; ఈ విషయమున ఉదాహరణ మొసంగుట యుచితమే అనియు. అది సరిగాదు. ఎట్లన:- స్వరములు కాక్వాదులేని ఉదాత్తాదులేని వ్యంగ్య రూపమయిన విశేషమునే తోఁపింపఁజేయును, అంతియగాని ప్రకృతోక్తమును అనేకార్థ శబ్దమునకు ఏకార్థనియంత్రణ రూపమైన విశేషమును తోఁపింపఁజేయవు. మఱియు, ఎటనేని అనేకార్థ శబ్దము లకు ప్రకరణాది నియమము లేనందువలన అనియంత్రితములయుం డయినను రెండర్థములయందు అనురూప స్వరవశమున ఒకదాన నియమనము వాచ్యమగునేని అప్పుడు అట్టి స్థలమున శ్లేషానంగీ కారము ఆపాదిల్లును; అది యట్లు లేదు. కనుకనే చెప్పుదురు—

శ్లేషనిరూపణ ప్రస్తావమందు — 'కావ్యమార్గమున స్వరము గణింపఁ బడదు' అని. ఇదే నయము. ఇఁక వలదు ఉపజీవ్యులయిన మాన్యుల వ్యాఖ్యానములయందు కటాక్ష ముంచుట. ఆది శబ్దము చేత 'ఇంత లేసి స్తనములు కలది' ఇత్యాదులయందు హస్తాది చేష్టాదుల చేత స్తనాదులకు కమలకోశా ద్యాకారత్వము. ఇట్లు ఒక యర్థము అభిధ చేత నియంత్రితము కాఁగా శబ్దమున అన్యార్థ బోధకు హేతువయిన శక్తి యేది కలదో అది అభిధా మూలము యిన వ్యంజన. ఉదా :–మా తాతపాదులవారయిన మహాపాత్ర చతుర్దశభాషావిలాసినీభుజంగ మహాకవీశ్వర శ్రీచంద్ర శేఖర సాంధివిగ్రహికులయొక్క (రచన).—

2 "దుర్గములచేత అడ్డపడని యుద్ధము గలవాఁడును (దుర్గాదేవిచేత ఆక్రమింపఁ బడిన దేహము గలవాఁడును,) తన కాంతిచేత మన్మథుని తిరస్కరించినవాఁడును తన వేఁడి చూపుచేత మదనుని అణఁచిన వాఁడును), అభ్యుదయము గల రాజుల సమూహమును వశీకరించినవాఁడును (ఉదయించుచున్న చంద్రకళ గలవాఁడును), గౌరవము వహించిన వాఁడును (గరిమ యను సిద్ధి లేక గురుత్వము కలవాఁడును), భోగముకలవారిచేత (పాములచేత) అంతటను చుట్టుకొనఁబడినవాఁడును, క్షత్రి) పుంగవులచు సరకుగొనని వాఁడును (నక్షత్రేశుఁడైన చంద్రుఁడు ఒక కన్నుఁగాఁ గలవాఁడును), కొండ మామగాఁ గల శివునియందు గాఢ భక్తి దాల్చినవాఁడును (మామయయిన హిమవంతునియందు గాఢప్రీతి దాల్చువాఁడును), భూమిని ఆక్రమించి (ఎద్దు నెక్కి), విభూతిచే అలంకృతమైన దేహము కలవాఁడును అయి ఉమావల్లభుఁడైన రాజు (పార్వతీపతి యయిన శివుఁడు) ప్రకాశించుచున్నాఁడు."

ఇచట ప్రకరణముచేత ఉమావల్లభ శబ్దము ఉమ యనుపేరి మహాదేవికి వల్లభుఁడైన భానుదేవ నృపతి యనెడి యభిధేయార్థమున

---

2 దుర్గా లఙ్ఘిత విగ్రహో, మనసిజం సమ్మీలయం స్తేజసా,
ప్రోద్యద్రాజకలో, గృహీతగరిమా, విష్వగ్వృతో భోగిభిః.
నక్షత్రేశకృతేక్షణో, గిరిగురౌ గాఢాం రుచిం ధారయన్,
గా మాక్రమ్య, విభూతి భూషిత తనూ, రాజ త్యుమావల్లభః.

నియంత్రితము కాఁగా వ్యంజనచేతనే గౌరీవల్లభ రూపమయిన యర్థము తోఁచుచున్నది. ఇట్లే ఇతరంబును.

లక్షణా మూల వ్యంజనను చెప్పుచున్నాఁడు.—

౨౬. ఏ ప్రయోజనముకొఱకు లక్షణ స్వీకరింపఁబడునో ఆ ప్రయోజనము దేనిచేత తోఁపింపఁబడునో అది లక్షణాశ్రయ వ్యంజన.

'గంగలో గొల్లపల్లె' ఇత్యాదియందు జలమయాద్యర్థబోధనచే అభిధయు, తటాద్యర్థ బోధనచే లక్షణయు విరతములు కాఁగా దేనిచేత శీతత్వ పావనత్వా ద్యతిశయార్థము బోధింపఁబడునో అది లక్షణామూలవ్యంజన.

ఇట్లు శాబ్ది యగు వ్యంజనను చెప్పి ఆర్థిని (వ్యంజనను) చెప్పుచున్నాఁడు.

౨౭. వక్త, బోద్ధవ్యుఁడు, వాక్యము, ఇతరుని సన్నిధి, వాచ్యము, ప్రస్తావము, దేశము, కాలము, కాకువు, చేష్ట మొదలగువానియొక్క కూడికచేత వేఱర్థమును ఏదిబోధించునో అది అర్థమూల.

అందు వక్తృవాక్య ప్రస్తావ దేశ కాల వైశిష్ట్యమునకు ఉదాహరణము మదీయము.—

8 "కాలము వసంతము, మదనుఁడు కోపము వహించినాఁడు, వాయువులు రతిఖేదమును హరించునవై ధీరముగా వీచుచున్నవి, ఇదియు కేళికాంతారము వంజుళ కుంజ మనోహరము, పతి దూరమం దున్నాఁడు, ఇప్పు డేమి సేయఁదగునో నీవు వచింపుము."

ఇట, ఇచ్చోటికి శీఘ్రముగా ప్రచ్ఛన్నకాముకుని నీవు పంపుము అని సఖినిగూర్చి ఒకానొకతె తెలుపుచున్నది.

---

8 కాలో మధుః, కుపిత ఏవ చ పుష్పధన్వా,
ధీరా వహన్తి రతిఖేదహరాః సమీరాః,
కేళీవనీయ మపి వఞ్జుల కుఞ్జ మఞ్జుర్,
దూరే పతిః, కథయ కిం కరణీయ మద్య. [కవి.

బోద్ధవ్య వైశిష్ట్యమునకు ఉదా.—

4 "స్తనతటమందు చందనము నిశ్శేషముగా వదలిపోయినది, అధరమున రాగము తుట్టమర తుడువఁబడినది, కన్నులయందు కాటుక బొత్తిగా లేదు, ఈ నీ సన్ననియొడలు పులకలం దాల్చియున్నది. కల్ల పలికెడు వేల దూతీ, బాంధవ జనముయొక్క పీడాగమము నెఱుంగవైతివి, నీ విటనుండి బావిలో స్నానమునకు బోయితివి గాని ఆ యధమునికడకుం బోలేదు."

ఇట "వాని కడకే క్రీడించుటకుం బోయితివి" అని విపరీత లక్షణచే లక్ష్యము. దానికి "క్రీడించుటకు" అని వ్యంగ్య ప్రతిపాద్యము దూతీ వైశిష్ట్యముచేత తోఁచుచున్నది.

అన్యసన్నిధి వైశిష్ట్యమునకు ఉదా.—

5 "చూడు, నిర్మలమయిన మరకతంపుఁ గంచమందు శంఖరచిత శుక్త్యాకార పాత్రమువలె తిరలక కదలక తామరాకున బెగ్గురుపక్షి రాజిల్లుచున్నది.

ఇచట, బెగ్గురుయొక్క కదలమిచేత విశ్వస్తత్వంబును, దానిచేత ఆ ప్రదేశముయొక్క విజనత్వంబును, అందువలన ఇది సంకేతస్థానమని చెంతనున్న ప్రచ్ఛన్న కాముకునిం గూర్చి ఒకానొకతె పలుకుచున్నది. ఇటనే స్థాననిర్జనత్వరూప వ్యంగ్యార్థ వైశిష్ట్యము ప్రయోజకము.

"(శోక హర్షాదులచేత) భిన్నమయిన కంఠధ్వనిని విద్వాంసులు కాకు వందురు" అని చెప్పఁబడిన విధము గలదైన కాకువు

---

4 నిశ్శేష చ్యుత చన్దనం స్తనతటం, నిర్మృష్ట రాగో ఽధరో,
నేత్రే దూర మనఞ్జనే, పులకితా తన్వీ త వేయం తనుః;
మిథ్యావాదిని దూతి, బాన్ధవజన స్యాజ్ఞాత పీడాగమే,
వాపీం స్నాతు మితో గతాసి, న పున స్త స్యాధమ స్యాన్తికమ్. [అమరు.

5 ఉఅ, ణిచ్చల ణిప్పన్దా బిసినీ పత్తమ్మి రేహఇ బలాఆ,
ణిమ్మల మరగఅ భాఅణ పరిట్ఠిఆ సంఖ సుత్తివ్వ.

(ఛాయ)

ఊహా నిశ్చల నిస్పన్దా బిసినీ పత్రే రాజతి బలాకా
నిర్మల మరకత భాజన పరిస్థితా శఙ్ఖ శుక్తి రివ. [గాథాసప్తశతి.

యొక్క భేదములు ఆకరములవలన నుండి యెఱుంగఁదగినవి. ఏతద్దేశవైశిష్ట్యమునకు ఉదా.—

6 "గుర్వాజ్ఞా వశంవదుఁడై కడుదవ్వయిన దేశమునకు పోఁగడంగినాఁడు; సఖీ, అళిపుల కోకిల లలిత మయిన వసంతసమయమున నితఁడు రాఁడు."

ఇచట 'రాఁడు, మఱేమన తప్పక వచ్చును' అని కాకువుచే వ్యంజింపఁబడుచున్నది.

చేష్టా వైశిష్ట్యమునకు ఉదా.

7 "విటుని సంకేతకాలమును తలపోయుచున్న వానినిగా నెఱింగి జాణెత యొకతె నవ్వు తోడి కనులచే తన భావముం దెలుపుచు తన చేతిలోని క్రీడాకమల మును మొగ్గగా ముడిఁచినది."

ఇచట సంజ సంకేతకాలమని పద్మ నిమీలనాది చేష్టచే నొకానొకతె తెలుపుచున్నది. ఇట్లే వ్యస్త సమస్తము లయిన వక్త్రాదులయొక్క వైశిష్ట్యమున ఎఱుంగునది.

౨౦. అర్థములయొక్క త్రైవిధ్యమువలన వివి ప్రత్యేకము మూఁడు విధము లయినవి.

అర్థములు వాచ్య లక్ష్య వ్యంగ్యత్వములచేత త్రిరూపము లగుటంబట్టి ఈ చెప్పిన వ్యంజన లన్నియు ముత్తెఱంగు లగును. అందు వాచ్యార్థముయొక్క వ్యంజనకు ఉదా.—'కాలము వసంతము' ఇత్యాది; లక్ష్యార్థముయొక్క వ్యంజనకు ఉదా—'స్తనతటమందు చందనము' ఇత్యాది. వ్యంగార్థముయొక్క వ్యంజనకు ఉదా — 'చూడు నిర్మల మయిన' ఇత్యాది. ప్రకృతిప్రత్యయాది వ్యంజకత్వము నన్నవో పిమ్మట విస్తరించెదము.

౨౧. శబ్దబోధ్యమయిన యర్థము వ్యంజించును. అర్థాంతరాశ్రయమయిన శబ్దంబు కూడ (వ్యంజించును.) ఒకటి వ్యంజకమైనప్పుడు ఆ రెండవది సహకారి (గా నుండును).

---

6 గురు పరత న్త్రతయా బత దూరతరం దేశ ముద్యతో గన్తుమ్;
అళికుల కోకిల లలితే నైష్యతి సఖి, సురభి సమయేఽసౌ.

7 సఙ్కేత కాల మనసం విటం జ్ఞాత్వా విదగ్ధయా
హాస న్నేత్రార్పి తాకూతం లీలాపద్మం నిమీలితమ్.

ఏలయన శబ్దము వ్యంజకత్వమున అర్థాంతరమును అపేక్షించును, అర్థము సైతము శబ్దమును (అపేక్షించును). ఇట్లు ఒకటి వ్యంజకమయినప్పుడు ఇతరమును సహకారినిగా అవశ్య మంగీకరింపవలయును.

౩౦. శబ్దము కూడ అభిధాదులగు మూఁడింటి యుపాధి (వ్యాపారము) తోఁగూడుట చేత ముత్తెఱంగులై యున్నది: వాచకము, లక్షకము, వ్యంజకమును అని.

అభిధోపాధికము వాచకము, లక్షణోపాధికము లక్షకము, వ్యంజనోపాధికము వ్యంజకము. మఱియు—

౩౧. ఇతరులు పదముల యన్వయముయొక్క బోధయందు తాత్పర్యమనుపేరి వృత్తిని చెప్పుదురు.

దానివలనఁ గలుగు నర్థమును తాత్పర్యార్థ మనియు తద్బోధకము వాక్యమనియునుం జెప్పుదురు.

అభిధ ఒక్కొక్క పదముయొక్కయు నర్థమును బోధించి విరత మయినంతట, వాక్యార్థరూపమగు పదార్థాన్వయమును బోధించునది తాత్పర్యమనుపేరి వృత్తి. దానివలని యర్థమే తాత్పర్యార్థము. దానిని బోధించునదే వాక్యము, అని అభిహితాన్వయవాదుల మతము.

ఇది సాహిత్యదర్పణమున
వాక్యస్వరూప నిరూపణ మను పేరిది
ద్వితీయ పరిచ్ఛేదము

---

# తృతీయ పరిచ్ఛేదము

## రసస్వరూప నిరూపణము

ఇఁక రస మేమనఁగా చెప్పుచున్నాఁడు.—

**౩౨.** విభావముచేతను అనుభావముచేతను అట్లే సంచారిచేతను వ్యక్తమై రత్యాది స్థాయిభావము సచేతసులకు రసత్వము౦ బడయును.

విభావాదులు చెప్పఁబడును. సాత్త్వికములు అనుభావ రూపము గల వగుట వలన ప్రత్యేకముగా చెప్పఁబడలేదు. వ్యక్తము అనగా దధ్యాది న్యాయమున రూపాంతరమును పొందినట్టిదిగా వ్యక్తీకృతమే రసము, అంతే గాని దీపముచేత ఘటమువలె పూర్వసిద్ధమే తోఁపింపఁ బడదు. అదే లోచనకారులచేత చెప్పఁబడినది — 'రసములు తెలిసికొనఁ బడుచున్నవి అను వ్యవహారము అన్నము వండుచున్నాఁడు అనుట వంటిది.' అని. మఱియు నిట రత్యాది పదగ్రహణముచేతనే స్థాయిత్వము ప్రాప్త మగుచుండఁగా, మరల స్థాయిపద గ్రహణము రత్యాదులకు౦ గూడ రసాంతరములయందు అస్థాయిత్వమును చెప్పుటకొఱకు. అందువలననే శృంగారవీరాదులయందు హాసక్రోధాదులు వ్యభిచారులే (అగును). దానిని చెప్పినారు— 'రసావస్థను పొందిన భావమే స్థాయిత్వమును పొందుచున్నది.' అని.

దీనికి స్వరూప కథన గర్భముందు ఆస్వాదన ప్రకారమును చెప్పుచున్నాఁడు.

**౩౩.** సత్త్వోద్రేకమువలన అఖండ స్వప్రకాశానంద చిన్మయము, వేద్యాంతర స్పర్శ శూన్యము, బ్రహ్మాస్వాద సహోదరము, లోకోత్తర చమత్కార ప్రాణము, కొందఱు ప్రమాతలచేత తమ యాకారమువలె అభిన్నముగా ఈ రసము ఆస్వాదింపఁబడును.

'రజస్తమస్సులచేత అస్పృష్ట మయిన మనస్సు ఇట సత్త్వ మనఁబడును.' అని యీ చెప్పిన ప్రకారము గలది బయటి ప్రమేయ

మునుండి విముఖతం గలిగించునది ఒకానొక యాంతరధర్మము సత్త్వము. దాని యుద్రేక మనఁగా రజస్తమస్సులను అణఁచివైచి ఆవిర్భవించుట. అందుల హేతువు ఆవిధమయిన యలౌకిక కావ్యార్థములయొక్క పరిశీలనము. అఖండము-అనఁగా ఒకటియే యిది విభావాది రత్యాది ప్రకాశ సుఖచమత్కారాత్మకము ; ఇందుల హేతువుం జెప్పెదము : స్వప్రకాశత్వాదికము కూడ వక్ష్యమాణ రీతిచేతనే. 'చిన్మయ' మను శబ్దమున స్వరూపార్థమందు మయట్ ప్రత్యయము. 'చమత్కార' మనఁగా చిత్త విస్తార రూపము విస్మయ మను వేఱు పర్యాయముగలది. దాని ప్రమాణత్వమును మా వృద్ధప్రపితామహులు సహృదయ గోష్ఠీ గరిష్ఠులు కవిపండితముఖ్యులు శ్రీమన్నారాయణపాదులవారు చెప్పినారు ; దానిని ధర్మదత్తుఁడు తన గ్రంథమునం జెప్పినాఁడు.——

"రసమందు సారము చమత్కారము. అంతటను అనుభవింపఁబడుచున్నది. ఆచమత్కారమునకు సారముగా అంతటను అద్భుత రసము. కావున విద్వాంసుఁడు నారాయణుఁడు అద్భుతము మాత్రమే రసముగాఁ జెప్పినాఁడు." అని.

'కొందఱు' అనఁగా తొంటి పుణ్యశాలులు. అదే చెప్పఁబడినది——'పుణ్యవంతులు రససంతతిని యోగులుంబోలె తెలిసికొందురు.' అని. 'స్వాదము కావ్యార్థముల కూడలివలన ఆత్మానంద సముద్భవము.' అని చెప్పిన మార్గమున రసము ఆస్వాదముకన్న అతిరిక్తము కాదు, అట్లున్నను, 'రసము ఆస్వాదింపఁబడును' అనుట కల్పనా ప్రయుక్తమయిన భేదమును అంగీకరించుటచేతను, ఒండె కర్మ కర్తృ భావంబునం బ్రయోగము. అదియే చెప్పఁబడినది——'రస్యమానతా మాత్రమే సారముగాఁ గలదగుటంబట్టి రసము ప్రకాశశరీరముకన్న వేఱు కానే కాదు.' అని. ఇట్లే ఇతరములయిన యిట్టి స్థలములయందుఁ గూడ ఉపచారముచేత ప్రయోగ మని యెఱుంగునది.

"ఓయి, ఈ చెప్పిన యింతటిచేతను రసమునకు అజ్ఞేయత్వము ఉక్తమయినది, మఱి వ్యంజనయును జ్ఞానవిశేష మగుటంబట్టి ఈ రెంటికిని ఐక్యము ఆపాదిల్లినది. మఱి యందువలన—

"సిద్ధమయిన యర్థమున దీపము వోలె తన జ్ఞానముచేత వేఱు బోధమునకు హేతు వయినది వ్యంజక మని యంగీకరింపఁబడినది. అట్లు కాదేని (ఆ యర్థమును) కానే చేయుదాని కన్న దీని విశేష మేమి?"

అని చెప్పిన మార్గమున కుండయు దీపంబునుం బోలె వ్యంగ్య వ్యంజకంబులు వెవ్వేతే అయి యుండఁగా, రసము వ్యంగ్య మనుట యెట్లు?" అని యడుగుదు వేని నీవు చెప్పినది సరియే. అందువలననే చెప్పినారు. 'కృతిజ్ఞప్తి భేదములకన్న విలక్షణ మయినది స్వాదనాఖ్యము ఇది యొకానొక వ్యాపారము.' అని. అందువలననే రసనము ఆస్వాదనము చమత్కరణము అని దీనికి విలక్షణము లయిన వ్యపదేశములు (పేరులు) అనుట. మేము అభిధాది విలక్షణ మయిన వ్యాపారమాత్రమును సాధించు వారమై రసాదులకు వ్యంగత్వమును చెప్పెదము.

"ఓయి యటులైన కరుణాది రసములకు దుఃఖమయత్వముం బట్టి రసత్వము సిద్ధింపదే" అనిన వినుము.

౩౪. కరుణాది రసములయందును సుఖమే కలుగుట యేదికలదో ఆ విషయమున కేవలము సచేతసులయొక్క యనుభవమే ప్రమాణము.

ఆది శబ్దమువలన బీభత్స భయానక కాదులు. అట్లయినను అసహృదయుల నోటికి ముద్ర వేయుటకై పక్షాంతరమును చెప్పుచున్నాము.—

౩౫. మఱి వానియందు దుఃఖమేని ఎవఁడును వానికి ఉన్ముఖుఁడు కాఁడు.

సచేతనుఁడు ఎవఁడును తనకు దుఃఖము తెచ్చుకొనుటకై ప్రవర్తింపఁడు. కరుణాదులయందును ఎల్లవారును అభినివేశముతో ప్రవర్తిల్లుటను చూచుటంబట్టి సుఖమయత్వమే. మఱియొక్క యనుపపత్తిని కూడ చెప్పుచున్నాఁడు.—

౩౬. ఆపక్షమున రామాయణాదులు దుఃఖహేతువు లగును.

కరుణరసము దుఃఖహేతు వేని కరుణరసప్రధానములగు రామాయణాది ప్రబంధములకుం గూడ దుఃఖహేతుత్వము ప్రసక్తించును.

దుఃఖకారణములవలన సుఖోత్పత్తి యెట్లు? అనఁగా చెప్పుచున్నాఁడు —

౩౭. లోకమం దున్నప్పుడు శోకహర్షాదులకు హేతుత్వమును పొందిన వాని వలన లోకమున లౌకికములగు శోకహర్షాదులు పుట్టును గాక; కావ్యమందున్నందున అలౌకిక విభావత్వమును పొందినవైన వానివలననే ఎల్లవారికిని సుఖము కలుగు ననుటయందు క్షతి యేమి?

వనవాసాదులు ఏవి లోకమున దుఃఖకారణములుగా చెప్పఁబడుచున్నవో, అవేసుమా కావ్యనాట్యములందు సమర్పితములై అలౌకిక విభావన వ్యాపారము కలనగుటంబట్టి కారణశబ్ద వాచ్యత్వమును కోల్పోయి అలౌకిక విభావశబ్దమునకు వాచ్యత్వమును పొందును. మఱి వానివలన సురతమందు పలుగాట్లవలననుంబోలె సుఖమే కలుగును. అందు వలననే 'లౌకిక శోకహర్షాది కారణంబుల వలన లౌకిక శోకహర్షాదులు పుట్టును అని లోకమందు మాత్రమే నియతము. కావ్యమందున్నదో విభావాదులవలన నెల్ల సుఖమే పుట్టును.' అను నియమము వలన ఏదోషంబును లేదు

"మఱి యట్లైన హరిశ్చంద్ర చరిత్రమును కావ్యనాట్యములందు సయితము విన్నప్పుడును చూచినప్పుడును అశ్రుపాతాదులు కలుగునే" అందు రేని అందులకు చెప్పుచున్నాఁడు.—

౩౮. అట్లే కన్నీళ్లు గారుట లోనగునవి హృదయము కరఁగుటచేత నని యంగీకరింపఁబడినవి.

అటులయిన ఎల్లవారికిని కావ్యమువలన నిట్టి రసాభివ్యక్తి కలుగ దేమి యనిన చెప్పుచున్నాఁడు.—

౩౯. ఆ యాస్వాదము రత్యాది వాసన లేనివారికి కలుగదు.

వాసన ఇప్పటిదియు తొంటిదియు రసాస్వాద హేతువు. అందు మొదలిది వలదేని శ్రోత్రియ వృద్ధ మీమాంసకాదులకు సయితము రసాస్వాదన కలుగవలయును; రెండవది వలదేని రాగులకుం గూడ కొందఱకు రసోద్బోధము కలుగదే. అది సంభవింపదు. ధర్మదత్తుఁడును చెప్పియున్నాడు.—

'సవాసనులగు సభ్యులకు రసాస్వాదనము కలుగును. నిర్వాసనుల కన్ననో వారు రంగము నడుమ కాష్ఠ కుడ్య శిలా సన్నిభులు.' అని.

'మఱి రామాదుల రత్యాదికము ఉద్బోధించిన కారణములచేత సామాజికుల రత్యాదికమునకు ఉద్బోధన యెట్లు?' అని యడుగుదురేని చెప్పుచున్నాడు —

౪౦. విభావాదికి సాధారణీకరణ మను పేరి వ్యాపార మొకటి కలదు, దాని ప్రభావముచేత సముద్రప్లవనాదులు ఎవనికి కలిగియుండినవో ప్రమాత ఆతనితో అభిన్నునిఁగా తన్ను భావించుకొనును.

ఓయి మనుష్యమాత్రునికి సముద్రలంఘనాదియందు ఉత్సాహోద్బోధము ఎట్లు? అనినం జెప్పుచున్నాఁడు.—

౪౧. ఉత్సాహాది సముద్బోధము సాధారణ్యాభిమానముచేత మనుష్యులకుం గూడ సముద్రలంఘనాదులందు దోషము కాదు.

రత్యాదులు కూడ సాధారణ్యముచేతనే ప్రతీతి నొందుచున్నవి అని చెప్పుచున్నాఁడు —

౪౨. అట్లే రత్యాదియు సాధారణ్యముచేత ప్రతీతమగుచున్నది.

రత్యాదులు స్వాత్మ (మాత్ర) గతములుగా ప్రతీతి నొందినచో సభ్యులకు వ్రీడాంతకాదులు గలుగును. పరగతములుగా నైనచో వానికి రస్యత్వము లేకపోవును.

విభావాదులు సయితము తొలుత సాధారణ్యముచేతనే ఉద్బుద్ధము లగును అని చెప్పుచున్నాఁడు.

౪౩. విభావాదులకు, ఇతరునిది ఇతరునిదికాదు అనియు, నాది నాదికాదు అనియు, రసాస్వాదంబున పరిచ్ఛేదములేదు.

'ఓయి, అటయినను ఈ భావాదులకు అలౌకికత్వ మెట్లు?' అనిన చెప్పుచున్నాఁడు.

౪౪. అలౌకికమయిన విభావనాది వ్యాపారమును పొందినవైన వీనికి అలౌకికత్వము భూషణము గాని దూషణము గాదు.

ఆది శబ్దముచేత అనుభావము సంచారణమును. అందు విభావనము రత్యాదులకు విశేషముగా ఆస్వాదాంకురణ యోగ్యతను గలిగించుట; అనుభావనము ఈ విధ మొందిన రత్యాదిని వెంటనే రసాదిరూపమున నెలకొల్పుట; సంచారణము ఆ స్థితిం జెందినట్టి దానినే చక్కఁగా నడిపించుట (పోషించుట).

విభావాదులు యథాసంఖ్యముగా కారణత్వమున కార్యత్వమున సహకారిత్వమున నుండఁగా ఎట్లు మూఁటికిని రసోద్బోధనమందు కారణత్వము? అనుటకుం జెప్పుచున్నాఁడు.—

౪౫. విభావాదులు లోకమందు కార్య కారణ సంచారి రూపము లయినను రసోద్బోధమందు కారణములే అని యంగీకృతములు.

మఱి యట్లైన రసాస్వాదమందు అవి ఒకటిగానే ప్రతిభాసించు నని చెప్పుచున్నాఁడు.—

౪౬. విభావాదులు ప్రతిదియు మొదట ప్రత్యేకముగా తోఁచినప్పుడు హేతువనంబడును. పిమ్మట అన్నియుం గలసి సచేతసులచే పానకరస న్యాయంబున చర్వ్యమాణ మయి రసమగును.

ఎట్లుగా కలకండ మిరియాలు లోనగువాని సమ్మేళనమువలన అపూర్వముం బోలె ఒకానొక యాస్వాదము పానకరసమందు జనించునో విభావాది సమ్మేళనము వలన ఇటను అట్లె అని యర్థము.

మఱి విభావానుభావ వ్యభిచారులు మిళితము లయిననే రసమగునేని ఆ పక్షమున వానిలో ఒకటే గాని రెండే గాని యున్నమాత్రానఁ గూడ రసము ఎట్లు కలుగును అనినం జెప్పుచున్నాఁడు.

౪౭. విభావాదులలో రెండు గాని ఒకటి గాని ఉన్నయెడల అట వెంటనే కడమ సమాక్షిప్త మగును గాన దోషము లేదు.

అన్య సమాక్షేపము ప్రకరణాదివశమున. ఉదా.—

1 "ముఖము వాలారుఁగన్నులతో శరచ్చంద్రునికాంతి గలదై యున్నది. బాహువులు అంసములందు వ్రంగి యున్నవి. నిబిడోన్నత స్తనమయి యొమ్ము సంక్షిప్తమై యున్నది. పార్శ్వములు మెఱుగుపెట్టినట్లున్నవి. నడుము చేతికి సరిపోవునది, జఘనము అందమయిన నితంబముచే నొప్పుచున్నది; పాదములందు వ్రేళ్లు వంపుగలవి. నట్టువొజ్జ ఎట్లు కోరునో ఈమె దేహము అట్లే సృష్టమై యున్నది."

ఇట మాళవికను వలచుచున్న యగ్నిమిత్రుడు మాళవికా రూప విభావ మాత్రమునే వర్ణించినను, సంచారులగు నౌత్సుక్యాదులకును అనుభావము లగు నయన విస్ఫారాదులకును ఔచిత్యమువలన ఆక్షేపము (సిద్ధము). ఇట్లే ఇతరాక్షేపమందును ఊహించుకొనవలయును.

"రసము అనుకార్యులయం దుండును" అనువానికి బదులు చెప్పుచున్నాఁడు.

౪౮. అనుకార్యునియొక్క రత్యాదికము పరిమిత మయినందునను లౌకిక మగుటవలనను అంతరాయము కలదయినందునను, దాని బోధము రసము కానేరదు.

సీతాది దర్శనాదిజ మయిన రామాది రత్యాద్యుద్బోధము పరిమితమును, లౌకికమును, నాట్యకావ్యదర్శనాదివలన సాంతరాయంబును అయి యున్నది. అందువలన నది రసరూపతం బొంద నేరదు. ఏలన, రసము ఈ ధర్మత్రయమునకు విలక్షణ మయిన ధర్మము కలది యగుటవలన.

రసము అనుకరించువానియందును ఉండదని చెప్పుచున్నాఁడు.

1. దీర్ఘాక్షం శరదిన్దుకాన్తి వదనం. బాహూ నతావంసయోః,
సంక్షిప్తం నిబిడోన్నతస్తన మురః. పార్శ్వే ప్రమృష్టే ఇవ,
మధ్యః పాణిమితో. నితమ్బి జఘనం, పాదా వరాళాఙ్గుళీ;
ఛన్దో నర్తయితు ర్యథైవ మనసి సృష్టం తథాస్యావపుః. [మాళవిక.

౪౯. శిక్షాభ్యాసాది మాత్రముచేత రాఘవాదులతో సరూపతను చూపువాఁడు నటుఁడు రసమును ఆస్వాదించువాఁడు కానేరఁడు.

మఱి,—

౫౦. కావ్యార్థ భావనచేత వీఁడు సభ్యపదవాచ్యుఁ డగును.

నటుఁడు గూడ కావ్యార్థభావనచే రామాది స్వరూపునిగా తన్నుం జూపు కొనునేని వాఁడును సభ్యుఁడు గానే గణింపఁబడును.

౫౧. రసము జ్ఞాప్యంబునుం గాదు, దాని యునికి తెలియుచునే యుండుటం బట్టి.

జ్ఞాప్యము ఘటాది ఏది కలదో అది యున్నదే అయ్యును ఒకానొక సమయమున అజ్ఞాత మగును. ఇది యట్లుగాదు; తెలియుట లేక యుండనందున.

౫౨. ఇది విభావాది సమూహాలంబన రూపముగా నుండుటంబట్టి కార్యమునుం గాదు.

రసము కార్య మగునేని విభావాది జ్ఞానమే అందుల కారణము గావలయు. అందువలన విభావాదులు రసప్రతీతి కాలమునం దోఁపకుండవలయు, ఏలన, కారణముయొక్క జ్ఞానంబును దాని కార్యముయొక్క జ్ఞానంబును ఏకకాలమున నుండవు గావున; చందనస్పర్శ జ్ఞానంబును తజ్జన్య సుఖ జ్ఞానంబును ఏకకాలమున సంభవింపవు గదా. రసము విభావాది సమూహాలంబ నాత్మకముగానే ప్రతీతిం జెందుటం బట్టి దానికి విభావాద జ్ఞానము కారణము గాదు అని యభిప్రాయము.

౫౩. నిత్యంబునుం గాదు, (విభావాది జ్ఞానమునకు) పూర్వము దీని సంవేదనము లేనందున. అసంవేదన కాలమందు దీని యునికియే లేదు గదా,

నిత్య వస్తువునకు అసంవేదన కాలమున అసంభవము ఉండదు గదా.

౫౪. భావి(కాలమున నగునది)యుం గాదు, సాక్షా దానందమయ ప్రకాశరూపం బగుటవలన. కార్య జ్ఞాప్య విలక్షణ భావంబునం జేసి వర్తమానంబునుం

గాదు. సచేతసులకు విభావాది పరామర్శ విషయం బగుట వలనను పరానంద మయముగా స్పష్టముగా సంవేద్య మగుటవలనను దానికి నిర్వికల్పక జ్ఞానం బును గ్రాహకము గాదు. అట్లే వచనప్రయోగత లేమిచే సవికల్పక(జ్ఞాన) సంవేద్యంబునుం గాదు.

సవికల్పక జ్ఞాన సంవేద్యములకు వచన ప్రయోగ యోగ్యత కలదు, మఱిరసమున కన్ననో అది లేదు.

౨౫. మఱియు సాక్షాత్కారము కలిమిం బట్టి అది పరోక్షంబునుం గాదు; దాని ప్రకాశము శబ్ద సంభవ మగుటవలన అపరోక్షమునుం గాదు.

'అట్టులేని అగ్రాను తాదృష్టపూర్వ నిరూపణ ప్రకార మయిన దీని తత్త్వ మేమో చెప్పుము.' అనినం జెప్పుచున్నాఁడు.—

౨౬. కావున సహృదయులచేత నిది సత్యముగా అలౌకికముగా నెఱుంగవలసినది.

'అటయిన దాని సద్భావమునకుం బ్రమాణ మేమి?' అనం జెప్పుచున్నాఁడు —

౨౭. చర్వణయే తనకన్న వేఱు గానట్టి దీనికి ప్రమాణముగా విద్వాంసుల మతము.

చర్వణ ఆస్వాదనము. అదియు 'కావ్యార్థముతోడి కూడిక చేత ఆత్మయందలి యానంద సముద్భవము.' అని చెప్పఁబడిన ప్రకా రము గలది.

ఓయి, రసము కార్యము కాదేని మహర్షి 'విభా వానుభావ వ్యభిచారముల సంయోగముచేత రస నిష్పత్తి' యని లక్షణము ఏల చేసినాఁడు? అని అడుగుదువేని అందులకు చెప్పుచున్నాఁడు.—

౨౮. దీని చర్వణముయొక్క నిష్పత్తిం బట్టి దీనికి ఉపచారముచే నిష్పత్తి (చెప్పఁబడుచున్నది).

రసాభిన్నమగు కతంబున చర్వణమునకు సయితము కార్యత్వము లేక యుండఁగా, అట్లయినను, దాని కాదాచిత్కత్వముం బట్టి ఉపచరితమయిన కార్యత్వము చేత దీనికిని కార్యత్వము ఉపచరింపఁబడుచున్నది.

౫౯. దాని యవాచ్యత్వాదికమును వ్యంజనరూపణమందు వచించెదను.

దాని యనఁగా రసముయొక్క. అది శబ్దము చేత అలక్ష్యత్వాదికము.

'ఓయి మిళితము లయిన రత్యాదులు రసమేని దానికి ప్రకాశత్వ మెట్లు? అఖండత్వము నెట్లు?' అన్నం జెప్పుచున్నాఁడు.—

౬౦. రత్యాది జ్ఞాన తాదాత్మ్యమువలననే రసము కలుగును గావున అందు వలననే దానికి స్వప్రకాశత్వమును అఖండత్వమును సిద్ధించును.

రత్యాదికము ప్రకాశ శరీరముకన్న అతిరిక్త మగునేని అప్పుడే దీనికి స్వప్రకాశత్వము సిద్ధింపదు; అది యట్టిది కాదు; ఏలన తాదాత్మ్యము అంగీకృత మయి యున్నందున. ఇట్లు చెప్పబడిఁ యున్నది.—'రసానన్యత్వముచేత చర్వణము కార్యము గాదు, కాకున్నను, కాదాచిత్కతం బట్టి కార్యత్వమును కల్పించి తదేకాత్మమై అనాది వాసనా పరిణామ రూప మయిన రత్యాది భావమందు సయితము వ్యవహారము అని భావము.' అని, 'సుఖాది తాదాత్మ్యాంగీకారమందును మా ద్వైన సిద్ధాంత శయ్యను అధిశయించి దివ్య వర్ష సహస్రము ప్రమోదము నొందుము.' అనియు; అది ప్రమాతికన్న అభిన్న మయినను వాసనోప నీత రత్యాది తాదాత్మ్యముచేత గోచరీకృతము. (అగుచున్నది.)' అనియు. జ్ఞానమునకు స్వప్రకాశత్వము నంగీకరింపని వారిమీఁద వేదాంతులే దండము వేయవలసినది. తాదాత్మ్యమువలననే దానికి అఖండత్వము. ఎట్లన- తొలుత ఒకటొక్కటిగా తోఁచెడి రత్యాదులు అన్నియు నేకీభూతము లై యే స్ఫురించుచు రసత్వముం బొందును. అట్లే చెప్పినారు.

"విభావములు అనుభావములు సాత్త్వికములు వ్యభిచారులు మొదట ఖండములుగా దోఁచి (పిమ్మట) అఖండత్వముం బొందును." అని.

'పరమార్థమున ఇది అఖండమే, వేదాంత ప్రసిద్ధబ్రహ్మతత్త్వమువలె నెఱుంగవలసినది.' అనియు.

ఏ వవి విభావానుభావ వ్యభిచారులు అను ప్రశ్న విభావముం జెప్పుచున్నాఁడు.—

౬౧. లోకమందు రత్యాద్యుద్బోధకము లేవో అవే కావ్య నాట్యములందు విభావములు.

లోకమందు ఏవి రామాది గతము లయిన రతి హాసాదులకు ఉద్బోధకారణములో సీతాదులు అవే కావ్యమందును నాట్యమందును నివేశితములై 'సామాజిక రత్యాది భావములు వీనిచేత విభావింపఁబడును, అనఁగా ఆస్వాదాంకుర ప్రాదుర్భావ యోగ్యములు చేయఁబడును.' అని విభావము లనఁబడుచున్నవి. భర్తృహరి దాని నిట్లు చెప్పినాఁడు.—

"శబ్దాశోపితరూపులను ఆకంసాదులను బుద్ధికి విషయమయినవారికి ప్రత్యక్షులంబోలె సాధనములనుగా (సామాజికాది) తలంచుచున్నాఁడు.'

దాని భేదములం జెప్పుచున్నాఁడు.—

౬౨. ఆలంబన మని ఉద్దీపన మని దానికి రెండు భేదములు చెప్పఁబడినవి. అందు.

౬౩. ఆలంబన మనఁగా నాయకాది, దాని నాలంబించి రసము ఉద్భవించుటం బట్టి.

ఆది శబ్దము చేత నాయికా ప్రతినాయకాదులు. ఇట దేని కేది విభావమో అది దాని స్వరూపమును వర్ణించునప్పుడు చెప్పెదము

అందు నాయకుఁడు.—

౬౪. నాయకుఁడు దాతయు, కృతియు, కులీనుఁడు, నిండు శ్రీకలవాఁడు, రూప యౌవ నోత్సాహ సంపన్నుఁడు, దక్షుఁడు, అనురక్తలోకుఁడు, తేజో వైదగ్ధ్య శీలములు కలవాఁడు.

దక్షుఁడు శ్రీప్రకారి, శీలము, సద్వృత్తము ఇత్యాది గుణము లతోఁ గూడుకొన్నవాఁడు నేత నాయకుఁడు అగును.

౬౫. ధీరోదాత్తుఁడు, ధీరోద్ధతుఁడు, అట్లే ధీరలలితుఁడును, ధీరప్రశాంతుఁడు అని ప్రథముఁడు నాలుగు తెఱఁగులు గలవాఁడు.

స్పష్టము.

అందు ధీరోదాత్తుఁడు.—

౬౬. అవికత్థనుఁడు, క్షమావంతుఁడు, అతిగంభీరుఁడు మహాసత్త్వుఁడు, స్థేయుడు, నిగూఢాభిమానుఁడు, దృఢవ్రతుఁడును ధీరోదాత్తుఁ డని చెప్పఁబడును.

అవికత్థనుఁ డన నాత్మశ్లాఘాపరుఁడు కానివాఁడు; మహాసత్త్వుఁడు, హర్ష శోకములచే అనభిభూత మయిన స్వభావము కల వాఁడు; నిగూఢమానుఁడు వినయముచే కప్పఁబడిన గర్వము గల వాఁడు, దృఢవ్రతుఁడు అంగీకృత నిర్వాహకుఁడు.

ఉదా.—రామ యుధిష్ఠిరాదులు.

ఇఁకను ధీరోద్ధతుఁడు.—

౬౭ మాయాపరుఁడు, ప్రచండుఁడు, చపలుఁ, డహంకార దర్పభూయిష్ఠుఁడు, ఆత్మ శ్లాఘానిరతుఁడు విద్వాంసులచే ధీరోద్ధతుఁ డని చెప్పఁబడినాఁడు.

ఉదా.—భీమసేనాది. ఇఁక ధీరలలితుఁడు.—

౬౮. నిశ్చింతుఁడు ఎప్పుడును మృదువు కళాపరుఁడు ధీరలలితుఁ డగును.

కల యన నృత్యాదికము. ఇతని కుదాహరణము రత్నావళ్యాదులయందు వత్సరాజాది. ఇఁకను ధీరప్రశాంతుఁడు —

౬౯. సామాన్యగుణములచే గొప్పవాఁడు, ద్విజాదికుఁడు ధీరప్రశాంతుఁ డగును.

ఉదా. మాలతీమాధవాదియందు మాధవాది. వీరికే శృంగారి రూపత్వ మందు భేదములం జెప్పుచున్నాఁడు.

౭౦. ఈ నాయకులు దక్షిణ ధృష్టానుకూల శఠ భేదములచే పదునాఱుగు రగుదురు.

అందు పూర్వోక్తు లయిన ధీరోదాత్తాదులు ప్రత్యేకము దక్షిణ ధృష్టానుకూల శఠ భేదము లగుటచే నాయకులు పదునాఱుగు రగుదురు.

౭౧. వీరిలో అనేక స్త్రీలయందు సమరాగుఁడు దక్షిణుఁ డనఁబడును.

ఇరువురు ముగ్గురు నలువురు లోనగు నాయికలయందు తుల్యానురాగుఁడు దక్షిణ నాయకుఁడు.

ఉదా:—

[1] "కుంతలేశ్వర సుత (ఋతు) స్నాతయై యున్నది, ఇది అంగరాజు సోదరి యొక్క వారము, కమల జూదములో ఈ రాత్రిని గెలుచుకొన్నది, ఈ దినమే (పట్టపు) దేవిని ప్రసన్నురాలిం జేయవలయును, ఇట్లని అంతఃపురసుందరులంగూర్చి నేను ఎఱిఁగి విన్నవింపఁగా దేవర ఏమియుం దోఁపనందున మూఢమయిన మనస్సుతో రెండు నాడిక లుండెను."

౭౨. తప్పు చేసియు నిర్భయుఁడు, తర్జితుఁ డయ్యును నలజ్జితుఁడు, దృష్ట దోషుఁ డయ్యును అనృతమాడువాఁడు ధృష్టనాయకుఁడని చెప్పఁబడును.

ఉదా. మదీయము.—

[2] "సఖుఁడా, నేను ఎఱ్ఱఁబాఱిన ముఖమును జూచి ముద్దుగొనుటకు చెంత కేఁగితిని. అంతట నన్ను ప్రేయసి పాదముతోఁ దన్నినది. వెంటనే నేను ఆ పాదమును కేలం గొని నవ్వం దొడంగితిని. అంతట ఏమియుం జేయ నశక్తయై కన్నీరు

---

1. స్నాతా తిష్ఠతి కున్తలేశ్వర సుతా, వారోఽఙ్గరాజ స్వసుః,
ద్యూతే రాత్రి రియం జితా కమలయా, దేవీ ప్రసాద్యాద్య చ;
ఇత్యన్తఃపుర సున్దరీః ప్రతి మయా విజ్ఞాయ విజ్ఞాపితే
దేవే నాప్రతిపత్తి మూఢ మనసా ద్విత్రాః స్థితం నాడికాః.

2. శోణం వీక్ష్య ముఖం విచుమ్బితు మహం యాతః సమీపం, తతః
పాదేన ప్రహతం తయా; సపది తం ధృత్వా సహాసే మయి,
కిఞ్చి త్తత్ర విధాతు మక్షమతయా బాష్పం సృజన్త్యాః సఖే!,
ధ్యాత శ్చేతసి కౌతుకం వితనుతే కో పోఽపి వామభ్రువః. [కవి,

విడువం బోడంగిన యీ వామభ్రువుయొక్క కోపము సయితము స్మరించిన నా మనస్సులో కౌతుకము గావించుచున్నది."

౨౩. అనుకూలుఁడు ఏక నిరతుఁడు.

ఒక్క నాయికయందే ఆసక్తుఁ డగువాఁడు అనుకూల నాయకుఁడు.— ఉదా.—

3 "సఖీ, నాకు వలువలు (రెండు) రుచిరములు గావు, కంటె ప్రకాశమానము గాదు, వంకర నడక యెఱుంగను, బిగ్గఱ నవ్వనవ్వను; మద మేమియు లేదు: మఱి యేమన, ఇతరజనులు సయితము 'దీని ప్రియుఁడు అందగాఁ డయ్యును మఱియొక తెమీఁద కన్ను వేయఁడు' అని యందురు. ఇంతమాత్రానకే నేను లోక మెల్ల (నాతోఁ బోల్చ చూడఁగా) దుఃస్థిత మని తలంచుచున్నాను."

౨౪. శఠుఁ డన ఒకచోట బద్ధభావుఁడై వేఱొకచోట బయటికి అనురాగముచూపుచు గూఢముగా విప్రియము గావించువాఁడు.

ఎవఁడు ఒక నాయికయందే బద్ధభావుఁడై ఇరువురు నాయికల యందును బయటికి అనురాగముం జూపుచు ఆ యితర నాయిక యందు గూఢముగా విప్రియ మాచరించునో అతఁడు శఠుఁడు. ఉదా.—

4 "ఓయి శఠుఁడా, నన్నుఁ గౌగిలించుచునే యుండి, దాని మొలనూల మణుల రవళిం విని భుజముల ముడిని సడలించితివి. దీనిని నే నెచట చెప్పుకొందును! నేయి తేనె మయములయిన నీ పెక్కు మాటల విషముచేత తలఁ దిరుగుచున్నదై నా సఖి నామాటల నేమియు గణింపదు."

---

3. అస్మాకం సఖి, వాససీ న రుచిరే, గ్రైవేయకం నోజ్జ్వలం,
నో వక్రా గతి రుద్ధతం న హసితం, నైవాస్తి కశ్చి న్మదః;
కిం త్వన్యేఽపి జనా వదన్తి "సుభగోఽ ప్యస్యాః ప్రియో నాన్యతో
దృష్టిం నిక్షిప" తీతి; విశ్వ మియతా మన్యామహే దుఃస్థితం. [శృంగార తిలక.

4. శ తాన్యస్యాః కాఞ్చీ మణి రణిత మాకర్ణ్య సహసా
య దాశ్లిష్య న్నేవ ప్రశిథిల భుజగ్రన్థి రభవః,
త దేత త్క్వాచక్షే! ఘృత మధు మయ త్వ ద్బహువచో
విషే ణాఘూర్ణన్తీ కిమపి న సఖీ మే గణయతి. [అమరు.

౭౫. వీరిలో ఉత్తమ మధ్య మాధమత్వముచేత నాయక భేదములు నలువది యెనిమిది చెప్పఁబడినవి.

వీరిలో అనఁగా పైఁజెప్పిన పదునాఱు విధముల నాయకులలో. ఇఁక ప్రసంగవశమున వీరి సహాయులం జెప్పుచున్నాఁడు.

౭౬. దూర మనువర్తించున దగు ప్రాసంగి కేతివృత్తమున నాయకునికి అతనికన్న కొంచెము తక్కువ గుణములు గలవాఁడై అతనికి సహాయుఁడుగానే యుండువాఁడు పీఠమర్దుఁ డనఁబడును.

బహువ్యాపియై ప్రసంగ సంగతమగు నితివృత్తమున పూర్వోక్తము లయిన నాయక సామాన్య గుణములచేత ఇంచుక కొఱవడినవాఁడు, నాయకుని సహాయుఁడు పీఠమర్ద నాముఁ డగును. ఉదా. రామచంద్రాదులకు సుగ్రీవాదులు.

ఇఁకను శృంగార సహాయులు.—

౭౭. నాయకునికి శృంగారమందు విట చేట విదూషకాదులు సహాయులు: వీరు భక్తులు, పరిహాసమందు నేర్పరులు, అలిగిన నెలఁతల కోపముం దెమల్చువారు, శుద్ధులును.

ఆదిశబ్దముచేత మాలాకార రజక తాంబూలిక గాంధిక ప్రభృతులు.

అందు విటుఁడు—

౭౮. విటుఁడు ఎట్టివాఁ డనిన—సంభోగమునకుఁ జాలని సంపదగలవాఁడు, మోసగాఁడు, (నృత్యగీతాది)కళలలో ఒక కొంచెము నేర్చినవాఁడు వేషమందు ఉపచరించుటయందును సమర్థుఁడు, మాటనేర్పరి, తియ్యనివాఁడు, గోష్ఠియందు బహుమతుఁడు.

చేటుఁడు ప్రసిద్ధుఁడే.

౭౯. విదూషకుఁడు ఎట్టివాఁ డనిన—కుసుమవసంతాది నాముఁడు, పని, దేహము, వేషము, భాషితము లోనగువానిచేత హాస్యము కలిగించు వాఁడు, జగడగొండి, తనపని యెఱిఁగినవాఁడు.

తనపని యనఁగా భోజనాదికము.

అర్థచింతనమందు సహాయులం జెప్పుచున్నాఁడు.—

౮౦. మంత్రి అర్థముల చింతనయందు (సహాయుఁడు). అర్థము లనఁగా తంత్రా వాపాదులు. (రాష్ట్ర కార్యములను నెలకొల్పుట లోనగునవి.)

ఒకానొకనిచే సహాయ కథన ప్రస్తావమందు 'మంత్రి తాను గాని ఇరువురునుం గాని నాయకుని యర్థ చింతనమున ఉపాయము' అని కావింపఁబడిన లక్షణము ఏది కలదో అదియు రాజుయొక్క యర్థ చింతనోపాయ లక్షణ ప్రకరణమందు లక్షింపవలసినట్టిదే గాని సహాయ కథన ప్రకరణమందుఁ గాదు. ఏలన 'నాయకునికి అర్థచింతన మందు మంత్రి సహాయుఁడు' అనినను నాయకునికిని అర్థచింతనము అర్థము వలననే సిద్ధించును. మఱియు 'మంత్రి చేత లలితుఁడు, ఇత రులు మంత్రుల యందు ఆయత్తసిద్ధులు' అను లక్షణంబును తన లక్షణ మును చెప్పుటచేతనే లక్షితుఁడైన ధీరలలితునికి మంత్రిమాత్రాయ త్తార్థచింతనోపపత్తివలననే గతార్థము. అర్థచింతనమందు అతనికి మంత్రి సహాయుఁడు కాఁడు, మఱి నేమునిన స్వయమే సంపాదకుఁడు ఆనాయకునికి అర్థచింతనాదికము లేనందున.

ఇఁక అంతఃపుర సహాయులు.—

౮౧. అట్లే యంతఃపురమందు, గుజ్జులు, షండులు, కిరాతులు, మ్లేచ్ఛులు ఆభీరులు, శకారులు, మఱుగుజ్జులు లోనగువారు. మద మూర్ఖతలచేత గర్వితుఁడు దుష్కులుఁడు, ఐశ్వర్యవంతుఁడు, రాజునకు అనూఢాభ్రాతయగు స్యాలుఁడు శకారుఁ డనఁబడును.

లోనగువా రనుటచే మూఁగలు లోనగువారు. అందు షండులు, పొట్టివాండ్రు, కిరాతులు, మఱుగుజ్జులు లోనగువారు రత్నావళియందుం బోలె.

5 "మనుష్యులలో గణన లేనందున నపుంసకులు లజ్జ నుజ్జగించి పలాయితు లైరి; భయముచేత ఈ పొట్టివాఁడు కంచుకియొక్క యంగీలో దూరుచున్నాఁడు, కడ

5. నష్టం వర్ష వరై ర్మనుష్యగణ నాభావా దపాస్య త్రపాం;
మ న్తః కఞ్చుకి కఞ్చుకస్య విశతి త్రాసా దయం వామనః;
పర్యన్తాశ్రయిభి ర్నిజస్య సదృశం నామ్నః కిరాతైః కృతం;
కుబ్జా నీచత యైవ యాన్తి శనకై రాత్మేక్షణాశఙ్కినః. [రత్నావళి.

లను ఆశ్రయించుటచేత కిరాతులు తమ నామమునను సరిగా నడచుకొనిరి; మఱి గుజ్జులు తమ్ము (విడఁబడ్డకోఁతి) చూచునో యను భయమున గ్రుంగి మెల్లగా పోవుచున్నారు.”

శకారుఁడు మృచ్ఛకటికాదులందు ప్రసిద్ధుఁడు. ఇతరులను (గ్రంథములలో) కనఁబడిన చోట నెఱుంగవలయును.

ఇఁక దండ సహాయులు.—

రా౨. దండమందు మిత్రుఁడు కుమారుఁడు ఆటవికులు సామంతులు సైనికాదులును.

దండ మన దుష్టనిగ్రహము. కడమ స్పష్టము.

రా౩. అట్లే ధర్మమందు ఋత్విజులు, పురోహితులు, బ్రహ్మవిదులు, తాపసులును.

బ్రహ్మవిదులనఁగా వేదవిదులు, లేక ఆత్మవిదులు// వీరిలో—

రా౪. పీఠమర్దాదులు ఉత్తములు.

ఆది శబ్దముచే మంత్రి పురోహితాదులు.

రా౫. మధ్యములు విట విదూషకులు. అట్లే శకార చేటాదులు అధములని చెప్పఁబడినారు.

ఆది శబ్దముచేత తాంబూలిక గాంధికాదులు. మఱి ప్రసంగవశమున దూతలకు విభాగగర్భమగు లక్షణముం జెప్పుచున్నాఁడు.—

రా౬. నిసృష్టార్థుఁడు, మితార్థుఁడు అట్లే సందేశహారకుఁడు అని దూత, కార్యప్రేష్యుఁడు, ముత్తెఱఁగులవాఁడు. దూతికలు కూడ అట్టివారే.

అందు, ‘ కార్యప్రేష్యుఁడు దూత ’ అని లక్షణము. అందు,

రా౭. ఇరుపురయు భావము నూహించి తానే ఉత్తరముచెప్పి కార్యమును చక్కఁగా ఘటింపఁజేయువాఁడు నిసృష్టార్థుఁ డనఁబడును.

‘ ఇరువుర ’ అనఁగా ఎవరు పంపిరో ఎవరి కడకు పంపిరో వారియొక్క.

౫౮. మితార్థభాషి కార్యసిద్ధికారి మితార్థుఁ డనఁబడును.

౫౯. చెప్పినది చెప్పినట్లు సందేశ మందించువాఁడు సందేశహారకుఁడు.

ఇఁక సాత్త్వికనాయక గుణములు..

౬౦. శోభ, విలాసము, మాధుర్యము, గాంభీర్యము ధైర్యము, తేజస్సు, లలితము, ఔదార్యము అని యెనిమిది పురుషులకు సత్త్వజము లయిన గుణములు.

అందు.—

౬౧. శూరత, దక్షత, సత్యము మహోత్సాహము, అనురాగిత, క్షుద్రునియందు కరుణ, అధికునియందుస్పర్ధ, ఇవి దేనివలననో దానిని శోభయని తలంతురు.

అందు, అనురాగితకు ఉదా.—

6 'ప్రకృతులలో ప్రతివాఁడును తానే తేనికి సమ్మతుఁ డని తలంచెను. సముద్రునికి నదీ శతములయందుం బోలె ఇతనికి ఎవరియందును తిరస్కారము లేక పోయెను.'

ఇట్లే ఇతరంబును.

ఇఁక విలాసము.

౬౨. విలాసమందు దృష్టి ధీరంబును, గమనము చిత్రంబును, వచనము సస్మితంబును,

ఉదా.—

7 "దృష్టి జగత్త్రయ సత్త్వ సారమును తృణీకరించుచున్నది, గతి ధీరోద్ధతము భూమిని క్రుంగించునది వోలె నున్నది. బాలుఁ డయ్యును కొండవలె గురుతం దాల్చినవాఁడు ఈ వచ్చుచున్న యీతఁడు. ఇతఁడు వీరరసమా యేమి! ఒండె దర్పమే యగునా!" [ఉత్తరరామ.

---

6. అహ మేవ మతో మహీపతే రితి సర్వః ప్రకృతి ష్వచిన్తయత్.
ఉదధే రివ నిమ్నగా శతే ష్వభవ న్నాస్య విమాననా క్వచిత్. [రఘు:

7. దృష్టి స్తృణీకృత జగత్త్రయ సత్త్వ సారా, ధీరోద్ధతా నమయతీవ గతిర్ధరిత్రీం
కౌమారకేఽపి గిరివ ద్గురుతాం దధానో, వీరో రసః కి మయ మిత్యుత దర్ప ఏవ,

౯౩. సంక్షోభములందు సయితము కలంగమి మాధుర్య మనంబడును.

ఉదాహరణము నూహించుకొనవచ్చును.

౯౪. భయ శోక క్రోధ హర్షాదులచేత వికృతిం జెందమి గాంభీర్యము.

ఉదా.—

౮ "అభిషేకార్థము పిలిచినప్పుడును వనమునకు పంపినప్పుడును అతనియందు నేను ఇంచుకేని యాకార విభ్రమమును గాననైతిని"

౯౫. విఘ్నము గొప్ప దయినను పూనుకొన్న దానిని వదలమి స్థైర్యము.

ఉదా —

౯ 'అట్టి యా సమయమున మహేశ్వరుఁడు అచ్చరల గానములను వినియుఁ ఆత్మానుసంధానమునుండి చలింపఁడాయెను. అది యెట్లన, మనోనిగ్రహము గల వారి సంయమమును విఘ్నములు బొత్తిగా భంగింపనేరవు.'

౯౬. పరుఁడు ప్రయోగించిన దూషణ తిరస్కారాదికమును తనకు ప్రాణాపాయము వచ్చునేనియును సహింపమి యేదో అది తేజ మనఁబడును. వాక్కునను వేష మందును మధురతయు మధురతాయుక్తమయిన శృంగార చేష్టితంబును లలిత మనంబడును. ప్రియభాషణపూర్వక మయిన యీవియు శత్రు మిత్రుల యందు సమతయు ఔదార్య మనంబడును.

వీని కుదాహరణము లూహ్యములు.

౯౭. స్వీయ అన్య సామాన్య అని నాయిక మూఁడు తెఱంగులది. నాయికయు యథాసంభవములైన నాయక సామాన్య గుణములు కలదిగా నుండును.

---

8. ఆహూతస్యాభిషేకాయ, విసృష్టస్య వనాయ చ
న మయా లక్షిత స్తస్య స్వల్పోఽప్యాకార విభ్రమః.

9. శ్రుతాప్సరోగీతిరపి క్షణేఽస్మిన్
హరః ప్రసంఖ్యాన పరో బభూవ,
ఆత్మేశ్వరాణాం న హి జాతు విఘ్నాః
సమాధి భేద ప్రభవో భవన్తి. [కుమారసం.

నాయికయు నాయక సామాన్య గుణములైన త్యాగాదులు యథాసంభవములు కలదిగా నుండును. నాయిక స్వస్త్రీ అన్యస్త్రీ సాధారణస్త్రీ అని మూఁడు భేదములు గలది.

అందు స్వస్త్రీ.—

౯౮. స్వీయ వినయము ఋజుత్వము లోనగు గుణములు కలదియు ఇంటిపనియందాసక్తయు పతివ్రతయు నగును.

ఉదా.—

10 'ధన్యుల యిండ్లలో లజ్జయే నిండు తొడవుగాఁ గలవారును పరభర్తలందు కోర్కి లేనివారును అవినయ మెఱుఁగనివారును అగు భార్యలు ఉందురు.'

౯౯. ముగ్ధ మధ్య ప్రగల్భయు నని స్వీయయు మూఁడు భేదములు గలది. అందు.—

౧౦౦. ప్రథమావతీర్ణ యౌవన మదన వికారయు, రతియందు ప్రతికూలయు మానమందు మృదువును, లజ్జావతియు ముగ్ధ.

అందు ప్రథమావతీర్ణ యౌవనకు మా తాతపాదులవారి పద్యము ఉదా.—

11 'నడుమురొక్క నిండుతనమును జఘనము పొందినది, కుచములరొక్క యులఁతితనము సర్వమును కడుపు స్వీకరించినది, నేత్రముల ఋజుత్వమును నూగారు ధరించినది; దీనిం బరికింపఁగా మదనుని క్రొత్తగా మనోరాజ్యమందు అభిషిక్తునిం

10. లజ్జా పజ్జత్త పసాణాఇం పరజత్తి ణిప్పివాసాఇం,
అవిణయ దుమ్మేధాఇం, ధణ్ణాణ ఘరే కళత్తాఇం.
(ఛాయా) లజ్జా పర్యాప్త ప్రసాధనాని, పరభర్తృ నిష్పిపాసాని,
అవినయ దుర్మేధాంసి, ధన్యానాం గృహే కళత్రాణి.

11. 'మధ్యస్య ప్రథిమాన మేతి జఘనం, వక్షోజయో ర్మన్దతాం
దూరం యా త్యుదరం చ, రోమలతికాం నేత్రార్జవం ధావతి,
కన్దర్పం పరివీక్ష్య నూతన మనోరాజ్యాభిషిక్తం క్షణా
దఙ్గానీవ పరస్పరం విదధతే నిర్లుణ్ఠనం సుభ్రువః! [చంద్రశేఖర.

గని ఆ సుభ్రువుయొక్క యవయవములు ఒండొకటిని దోఁచుకొనుచున్నవో యనునట్లుండెను.

ప్రథమావతీర్ణమదనవికారకు మదీయ ప్రభావతీపరిణయము నుండి ఉదా —

12 'ఆలసతతో మందముగా భూమియందు అడుగు పెట్టును, అంతిపురమును వెలువడదు, బిగ్గఱగా నవ్వదు, క్షణక్షణము సిగ్గుచేత ఏమో నిర్బంధమును వహించును, భావముచే ఇంచుక గంభీరముగాను వక్రతా లేశయుక్తముగాను కొంచెము భాషించును, ప్రియునికథను వచించుచున్న సఖిని బొమముడి దాల్చినదై చూచును.'

రతియందు ప్రతికూల యెట్లన. —

13 'నేను తన్నుఁ జూచిన తాను క్రింద చూచును, పలుకరించిన బదులాడదు, సెజ్జయందు పెడమరలి పరుండును, బలిమిం గవుంగిలించిన వణంకును, పడుకటింటి నుండి సఖులు వెలువడుచుండఁగా తానును వెలువడ నే కడఁగును, ఇపుడు ప్రతికూలయ యయ్యును నవోఢప్రియ నాకు ప్రీతి నే గావించినది.

మానమందు మృదు వెట్లన. —

14. 'ఆబాల పతి తొలిమాఱు అపరాధము గావించినప్పుడు సఖియొక్క యుపదేశము లేక విలాసముతోడి యంగవలనముచేతను వక్రోక్తిచేతను కోపమును

---

12. దత్తే సాలస మన్థరం భువి పదం, నిర్యాతి నాన్తఃపురా,
నోద్దామం హసతి, క్షణా త్కలయతే హ్రీయన్త్రణాం కా మపి,
కిఞ్చి ద్భావ గభీర వక్రిమలవ స్పృష్టం మనా గ్భాషతే.
సభ్రూభఙ్గ ముదీక్షతే ప్రియకథా ముల్లాపయన్తీం సఖీం.' [ప్రభావతి.

13. దృష్టా దృష్టి మధో దదాతి, కురుతే నాలాప మాభాషితా,
శయ్యాయాం పరివృత్య తిష్ఠతి, బలా దాలిఙ్గితా వేపతే,
నిర్యాన్తీషు సఖీషు వాసభవనా న్నిర్గన్తు మేవేహతే,
జాతా వామతయైవ సమ్ప్రతి మమ ప్రీత్యై నవోఢాప్రియా. [నాగానంద.

14. సా పత్యుః ప్రథమాపరాధ సమయే సఖ్యోపదేశం వినా
నో జానాతి సవిభ్రమాఙ్గవలనా వక్రోక్తి సంసూచనం;
స్వచ్ఛై రచ్ఛ కపోల మూల గలితైః పర్యస్త నేత్రోత్పలైర్
బాలా కేవల మేవ రోదితి లుఠల్లోలాలకై రశ్రుభిః. [అమరుక.

సూచింప నెఱుంగదు; మఱి యేమి సేయునన, స్వచ్ఛములును అచ్ఛ కపోల మూల గళితములును లుఠల్లోలాలకములును నేత్రోత్పలములను వ్యాకులీకరించి నవియు నైన యశ్రువులతో కేవలము రోదనము మాత్రమే సలుపును.'

సమధికలజ్జావతి యెట్లన— 'అలసతతో మందముగా.' ఇత్యాది.

ఇచట సమధిక లజ్జావతి యగుటంబట్టి కలిగినను రతి వామత యందు విచ్ఛిత్తివిశేషము ఉండుటంబట్టి మరల నుదాహరించుట.

ఇఁక మధ్య.—

౧౦౧. మధ్య - విచిత్ర సురతయు, ప్రరూఢ స్మర యౌవనయు, ఈషత్ప్రగల్భ వచనయు, మధ్యమ వ్రీడితయు.

అందు విచిత్ర సురత యెట్లన.—

౧౫. 'ఉద్ధత మన్మథయై మృగలోచన యెట్టెట్లో కాంతునియెడ చాతుర్యమును ఎట్లు ప్రకటించిన దనఁగా, పలుమాఱు ఆ యువతియొక్క మణితములను అనువదించుచు ఇంటి పావురములు వందలుగా ఆమెకు శిష్యులవలె ఆచరించినవి.'

ప్రరూఢయౌవన యెట్లన - మదీయము —

౧౬. 'నేత్రములు కాటుక పిట్టలను పరాభవించుచున్నవి, కరయుగళము కమలములపై స్పర్థ వహించుచున్నది, పాలిండ్లు గజకుంభము లనెడి దృఢభ్రమను కలిగించెడి యున్నతిని పొందుచున్నవి. దేహకాంతి బంగారమునకును సంపెంగకును

---

15. కాన్తే తథా కథమపి ప్రథితం మృగాక్ష్యా
చాతుర్య ముద్ధత మనోభవయా రతేషు
తత్కూజితా న్యనువదద్భి రనేకవారం
శిష్యాయితం గృహకపోతశతై ర్యథాస్యాః. [శృంగారతిలక.

16. నేత్రే ఖఞ్జన, గఞ్జనే, సరసిజ ప్రత్యర్థి పాణిద్వయం,
వక్షోజౌ కరికుమ్భ విభ్రమకరీ మత్యున్నతిం గచ్ఛతః,
కాన్తిః కాఞ్చన చమ్పక ప్రతినిధి, ర్వాణీ సుధాస్యన్దినీ,
స్మేరేన్దీవర దామ సోదర వపు స్తస్యాః కటాక్ష చ్ఛటా. కవి.

ప్రతినిధిగా నున్నది. వాక్కు అమృతము లొలుకుచున్నది. ఆమెయొక్క కడగంటి చూపుల ధార వికసిల్లుచున్న నల్లగలువల మాలకు తోఁబుట్టువుగా నున్నది.'

ఇట్లే కడమ వానికి.

ఇఁక ప్రగల్భ—

౧౦౨. స్మరాంధయు గాఢయౌవనయు సమస్త రత కోవిదయు భావోన్నతయు స్వల్ప వ్రీడయు ఆక్రాంత నాయకయు ప్రగల్భ యనఁబడును.

స్మరాంధ యెట్లన—

**17.** 'నీవు ధన్యురాలవు, ఏలన, ప్రియుఁడు గూడినప్పుడు కూడ రతముల నడుమ విస్రంభపూర్వక చాటుశతములం బలికెదవు. సఖులారా, నీవిం గూర్చి ప్రియుత ముఁడు చేయిచాపిన మాత్రనే నేను భ్రాంతిగా నేమియును స్మరింపనని ఒట్టుపెట్టు కొనియెదను.'

గాఢ తారుణ్య యెట్లన.—

**18.** 'ఆ యద్భుతయౌవనపు ఉరము అత్యున్నత స్తనములతో నొప్పుచున్నది. నయనములు, అతిదీర్ఘములు, కనుబొమలు కరము వంపులు, మాటలు అంతకన్నను (వక్రములు), నడుము మిక్కిలి సన్నము, పిఱుఁదు అతి గురువు, మఱి అది యేమో గాని గమనము మందమైనది.'

సమస్త రత కోవిద యెట్లన—

**19.** 'ఒక్కెడ తాంబూల మంటినదై, ఒక్కెడ అగురు పైపూఁత మఱకచే మలినమై, ఒక్కెడ గందవొడిం గ్రక్కుచు, మఱియు నొక్కెడ

---

17. ధన్యాసి, యా కథయసి ప్రియసఙ్గమేఽపి
విస్రబ్ధ చాటుక శతాని రతాన్తరేషు;
నీవీం ప్రతి ప్రణిహితే తు కరే ప్రియేణ
సఖ్యః, శపామి యది కిఞ్చిదపి స్మరామి. [విజ్జక.

18. అత్యున్నత స్తన మురో, నయనే సుదీర్ఘే,
వక్రే భ్రువా వతితరాం, వచనం తతోఽపి,
మధ్యోఽధికం తను, రనూనగురు ర్నితమ్బో,
మన్దా గతిః కిమపి, చాద్భుత యౌవనాయాః. [దశరూప.

19. క్వచి త్తామ్బూలాక్తః, క్వచి దగురు పఙ్కాఙ్క మలినః,
క్వచి చ్చూర్ణోద్గారీ, క్వచి దపిచ సాలక్తక పదః,

లత్తుకతోడి పదములు గలదై, మడతల పెంపుచేతను, నెఱి కురులనుండి రాలి చెదరియున్న పువ్వులచేతను, పఱపుమీఁది దుప్పటి స్త్రీయొక్క రతమును నానావస్థమును చెప్పుచున్నది.’

భానోన్నతి యెట్లన.—

20. ‘బొమముడితోడి తియ్యఁబల్కులచేతను, వ్రేలితోఁ జేయు బెదరింపులచేతను, అలస కృతములయి చూపఱకు కనువిందు లొసంగు నవయవముల తీరులచేతను, మాటిమాటికి కడునిడుదగా నిండించిన కడకంటి చూపులచేతను, ఆయువిద త్రైలోక్య విజయమందు పంచబాణునికి తోడ్పడుచున్నది.’

స్వల్పవ్రీడ యెట్లన– ‘నీవు ధన్యురాలవు’ ఇత్యాదియే.

ఆక్రాంతనాయక యెట్లన.—

21. ‘స్వామీ, కురులయందు నెఱులు గావింపుము; విలాసీ, నిటలమున తిలకము రచింపుము; ప్రాణనాథా, పాలిండ్లదరిని త్రెస్సిన ముత్తెంపుపేరును మరల కూర్పుము; ఇట్లు సురతావసాన సమయంబున పలికి ఆ సంపూర్ణచంద్రానన అతడు అట్లు తాఁకఁగానే పులకలం బడసి వెండియు మోహనముం బొందినది.’

మధ్యాప్రగల్భలయందు ఇతర భేదములం జెప్పుచున్నాఁడు.—

౧౦౩. వా రిరువురు ధీర అధీర ధీరాధీరయు నని ఆఱు తెఱంగు లగుదురు.

వా రనఁగా మధ్యాప్రగల్భలు.

అందు.—

---

వళీభఙ్గాభోగై గలకపతితైః శీర్ణకుసుమైః
స్త్రియాః సర్వావస్థం కథయతి రతం ప్రచ్ఛదపటః.

20. మధురవచనైః సభ్రూభఙ్గైః, కృతాఙ్గుళితర్జనై,
రలసవలితై రఙ్గన్యాసై ర్మహోత్సవబన్ధుభిః,
అసకృదసకృత్స్ఫారస్ఫారై రపాఙ్గవిలోకితై,
స్త్రిభువనజయే సా పఞ్చేషోః కరోతి సహాయతాం. [శృంగారతిలక.

21. ‘స్వామి, న్భఙ్గురయాలకం; సతిలకం ఫాలం విలాసి, న్కురు;
ప్రాణేశ, త్రుటితం పయోధరతటే హారం పున ర్యోజయ.’
ఇత్యుక్త్వా సురతావసానసమయే సమ్పూర్ణచన్ద్రాననా
స్పృష్టా తేన తథైవ, జాతపులకా ప్రాప్తా పున ర్మోహనం. [శృంగారతిలక.

౧౦౪. కోపమునందు మధ్యధీర ప్రియుని మర్మము దూఱెడు వంకర మాటలతో నెరియించును. (మధ్య) ధీరాధీర రోదనములచేతను; (మధ్య) అధీర పరుష వచనములచేతను.

అందు మధ్యధీర యెట్లన—

౨౨. 'నాకు నీవు వల్లభ వని నీవు పలుకుచుంటివే ఆమాట వమ్ముగాదు. ఎట్లన ప్రియజన పరిభుక్త మయిన దుకూలమును ధరించి నీవు నా యింటికి వచ్చితివి. కాములయొక్క యలంకారశోభ వల్లభ చూచుటచేతఁ గదా సఫలతం బొరయును!'

మధ్యయే ధీరాధీర యెట్లన—

౨౩. 'పిల్లా.' 'నాథుడా.' 'కోపము మాను మానినీ.' 'కోపముచే నేమి చేసితిని?' 'మాయెడ ఖేదమును.' 'నాకేమియు నపరాధము నీవు చేయలేదు. అపరాధము లన్నియు నాయందే కలవు.' 'అటయిన ఏల గద్గదస్వరముతో ఏడ్చెదవు?' 'ఎవనియెదుర నేడ్చుచున్నాను? 'ఇదె నా యెదుర నే.' 'నీ కేవతెను నేను?' 'దయితవు.' 'కానని యే యేడ్చుచున్నాను.'

మధ్యయే అధీర యెట్లన.—

౨౪. 'ఓయి వంచకుఁడా, నూఱు కోరికలతో నీ మనస్సులో మాయ హావములచేత మనోహర యైన యా కాంతియే నెలకొనియున్నది. అచట మాకు ఏమియు అవకాశము లేదు. కావున పాదముల వ్రాలు మోసముచేత ప్రయోజనము లేదు.'

---

22. 'తదవితథ మవాదీర్య న్మమ త్వం ప్రియేతి.
ప్రియజన పరిభుక్తం య ద్దుకూలం దధానః
మదధివసతి మాగాః. కామినాం మణ్డనశ్రీ
ర్వ్రజతి హి సఫలత్వం వల్లభాలోకనేన! [మాఘ.

23. 'బాలే.' నాథ.' 'విముఞ్చ మానిని, రుషం.' 'రోషా న్మయా కిం కృతం?'
'ఖేదోఽస్మాసు.' 'న మేఽపరాధ్యతి భవా, న్సర్వేఽపరాధా మయి.'
'త త్కిం రోదిషి గద్గదేన వచసా?' 'క స్యాగ్రతో రుద్యతే?'
'న న్వేత న్మమ.' 'కా తవాస్మి?' 'దయితా.' 'నాస్మీ త్యతో రుద్యతే.' [అమరుక.

24. సార్ధం మనోరథశతై స్తవ ధూర్త, కాన్తా
సైవ స్థితా మనసి కృత్రిమ హావ రమ్యా.
అస్మాక మస్తి నహి కశ్చి దిహావకాశః.
తస్మా త్కృతం చరణపాత విడమ్బనాభిః. [శృంగారతిలక.

౧౦౫. ప్రగల్భ ధీర యగు నేని నాయకుని నుండి తన కోపాకారమును దాఁచును; బయటికి ఆదరములు సూపుచు సురతమందు ఉదాసీనురాలుగా నుండును.

ఎట్లన—

౨౫. 'దూరమునుండి ఎదు రేఁగుటచేత ఒక్కడనే కూర్చుండుటను తప్పించుకొన్నది. తాంబూలము తెచ్చి యొసంగు మిషచేత హార్దాలింగనమునకు విఘ్నము చేసినది, చెంత పరిజనమునకు పని వెట్టునదై పలుకరించుట కూడ మానినది, కాంతునిఁగూర్చి ఆ జాణ ఉపచారముల చేతనే కోపమును నెఱవేర్చుకొన్నది.'

౧౦౬. (ప్రగల్భ) ధీరాధీర ఉపాలంభ వచనములచే నాయకుని ఖేద మొందించును.

ఉదా— మదీయము.—

౨౬. 'ఓయి సుందరుఁడా, నీవు అలంకృతుఁడవు గాకయే నా మనస్సును బలిమిని హరింతువు, మఱి యిపుడు దాని నఖక్షతములచే అలంకృతుఁడవు హరింతు వని చెప్పవలయునా?'

౧౦౭. (ప్రగల్భ) అధీర బెదరించును కొట్టును.

ఉదా.—"సఖుఁడా, నేను ఎట్టుఁ బాఱిన" ఇత్యాది. (౭౨). ఇట నంతటను 'కోపమున' అని యనువర్తించును.

౧౦౮. వారును ప్రత్యేకము నాయకుని ప్రణయమందు కనిష్ఠ జ్యేష్ఠత్వముల చేత ఇరుదెఱంగు లగుదురు.

వారును అనఁగా పూర్వోక్త లయిన యాఱు వగల నాయికలును. ఉదా.—

---

25. ఏకత్రాసన సంస్థితిః పరిహృతా ప్రత్యుద్గమా ద్దూరత,
స్తామ్బూలానయన చ్ఛలేన రభసాశ్లేషోఽపి సంవిఘ్నితః,
ఆలాపోఽపి న మిశ్రితః పరిజనంవ్యాపారయ న్త్యాన్తికే,
కా న్తం ప్ర త్యుపచారత శ్చతురయా కోపః కృతార్థీకృతః. [అమరుక.

26. అనలఙ్కృతోఽపి సున్దర హరసి మనో మే యతః ప్రసభం,
కిం పున రలఙ్కృత స్త్వం సంప్రతి నఖరక్షతై స్తస్యాః? [కవి.

27. 'ధూర్తుఁడు ఏకాసనమందుఁ గూర్చున్న ప్రియతమల నిరువురం గని వెనుకవైపున వచ్చి ఆదరముతో క్రీడామిషమున ఒకతె కన్నులు మూసినవాఁడై, మెడ కొంచెము వక్రీకరించుకొనియుఁ గగుర్పాటుం బొందినవాఁడునై ప్రేమోల్లాస తరంగిత మానసయు లోనినవ్వుచేత వికసిల్లుచున్న కపోలఫలకములు గలదియు నయిన రెండవదాని ముద్దుగొనుచున్నాఁడు.'

౧౦౯. అట్లే మధ్యాప్రగల్భ లిరువురయు భేదములు పండ్రెం డగును; ముగ్ధ ఒకతెయె. కావున స్వీయా భేదములు పదుమూఁడు. పరకీయ పరోఢయు కన్యయు నని ఇరుదెఱంగుల చెప్పఁబడినది.

అందు —

౧౧౦. పరోఢ యాత్రాది నిరతయు వ్యభిచారిణియు లజ్జ విడిచినదియు.

ఉదా.—

28. 'స్వామి నిట్టూర్చినను అసూయపడును, సవతులు మనస్సునే మూర్కొందురు, అత్త ఇంగితమునకు అధిదేవత, తోడికోడండ్రు కన్నుల చేష్టలనే నాకుదురు; కావున నీ కిదె దూరమునుండియే కేల్మోడ్చెదను; ఇపుడు ఏల చూపులచే భావముం దెలిపెదవు? జాణతనముచే ప్రియమయిన సురతప్రబంధమందు రసజ్ఞుఁడా, ఈ నీ శ్రమ వ్యర్థము.'

ఇట 'నన్నుఁ బెండ్లాడినవాఁడు అన్నాచ్ఛాదనాదు లిచ్చుట చేత నాకు స్వామి యగును, వల్లభుఁడేమో గాఁడు. నీవు వైదగ్ధీ మధుర ప్రబంధ రసికుఁడ వగుటంబట్టి నాకు వల్లభుఁడవు.' ఇత్యాది

౧౧౧. కన్య పెండ్లికానిది లజ్జావతి నవయౌవనయు.

---

27. దృష్ట్వైకాసనసంస్థితే ప్రియతమే పశ్చాదుపేత్యాదరా
దేకస్యా నయనే పిధాయ విహిత క్రీడానుబద్ధ చ్ఛలః,
ఈష ద్వక్రిత కన్ధరః, సపులకః, ప్రేమోల్లసన్మానసా
మన్తర్హాస లసత్కపోలఫలకాం ధూర్తోఽపరాం చుమ్బతి. [అమరుక.

28. స్వామీ నిఃశ్వసితేఽ ప్యసూయతి, మనోజిఘ్రః సపత్నీజనః,
శ్వశ్రూ రిఙ్గితదైవతం, నయనయో రీహాలిహో యాతరః;
త ద్దూరా దయ మఞ్జలిః కి మధునా దృగ్భఙ్గి భావేన తే?
వైదగ్ధీమధురప్రబన్ధరసిక, వ్యర్థోఽయ మత్ర శ్రమః. [శిఖాసట.

వ్యంగ్యార్థ వశమున ఈ స్త్రీ యొక్క పరనాయక విషయక రతి తోఁచుచున్నది.

ఈమెయు పిత్రాద్యధీనురాలగుటంబట్టి పరకీయ. ఉదా. మాలతీమాధవాదులయందు మాలత్యాది.

౧౧౨. సామాన్య నాయిక ధీరయు కలానిపుణయు నగును. నిర్గుణుల నయినను ద్వేషింపదు, గుణవంతులయందును రాగ మూనదు, ధనమును మాత్రము గని అది బయటికి రాగమును చూపును. తనకు మిక్కిలి యిష్టుఁడగువానిం గూడ ధనము కోలుపోయినాఁడని మరల గూడెడు నాసగలదై తల్లిచేత వెడల నడిపించును. వేశ్యలకు ప్రాయికముగా దొంగలు, (పురుష లనిపించుకొనం గోరు) *నపుంసకులు, మూర్ఖులు, సులువుగా ధన మబ్బినవారు, తాఁట దమ్మంద్రు, ప్రచ్ఛన్నకాముకులు లోనగువారు వల్లభులు, వేశ్యయు మదనాయత్తయై ఒకానొకనియందు వాస్తవానురాగము వహించును. ఇది రక్తయైనను విరక్తయైనను దీని కడ రతము కడు దుర్లభము.

*పండకుఁ డనఁగా వాతపండుఁడు లోనగువాఁడు ; ప్రచ్ఛన్నముగా అనఁగా చాటుగా కామించువారు ప్రచ్ఛన్నకాముకులు.

అందు, రాగహీనకు ఉదా.—లటకమేళకాదులయందు రాగమంజర్యాది. రక్తకు ఉదా.—మృచ్ఛకటికాదియందు వసంతసేనాది.

౧౧౩. ఈ చెప్పిన పదునాఱుతెగల నాయికలును వక్ష్యమాణావస్థలచేత ఎనిమిదేసి భేదములం బొందుదురు. స్వాధీనపతిక, ఖండిత, అభిసారిక, కలహాంతరిత, విప్రలబ్ధ, ప్రోషితభర్తృక, వాసకసజ్జిక, విరహోత్కంఠితయు నని.

అందు.—

౧౧౪. కాంతుఁడు రతిగుణాకృష్టుఁడై ఎవతెచెంతను బాయఁడో విచిత్రవిభ్రమాసక్త ఆ నాయిక స్వాధీనపతిక యనంబడును.

ఉదా.—'సఖీ, నాకు వలువలు' ఇత్యాది (23).

౧౧౫. ప్రియుఁడు అన్యతోడి సంభోగంపుఁ జిహ్నములు గలవాఁడై ఎవతె కడకు వచ్చునో ఈర్ష్యాకషాయిత యగు నా నాయికను ఖండిత యని పండితులు పేర్కొందురు.

ఉదా.—'నీవు నాకు వల్లభవని' ఇత్యాది (౧౦౨).

౧౧౬. ఎవతె మదనవశంవదయై కాంతుని తనకడకు రప్పించుకొనునో, లేక తానే అతనికడకుం బోవునో, ఆ నాయికను పండితులు అభిసారిక యందురు.

వరుసగా ఉదా.—

29. " 'ఎట్లు పల్కిన నతఁడు నాయందు లాఘవము నెంచఁడో, అంతియ గాక నాయందు కరుణ వహించునో అట్లు నిపుణముగా అతనికడకుంజని పలుకుమా' అని ఒకానొక తె దూతిని బోధించి ఇట్లు సందేశము పంపెను."

30. 'చేతుల కడియములను ఈ రెంటిని పైకి ఒత్తితిని, మొలనూలిని బిగువుగాఁ గట్టితిని, రవళించునవైన యందెలకు జతనముతో మూఁగతనమును కలిగించితిని. ప్రియసఖీ, నేను హర్షముతో క్రీడాభిసారోత్సవము నారంభింపఁగానే చండాలుఁడు చంద్రుఁడు చీఁకటి బురఖాను తివిచివైచినాఁడు.'

౧౧౭. కులస్త్రీ యభిసరించునేని తన యవయవములలో దాఁగినదై ఆభరణములు శబ్దింపకుండునట్లుగావించి ముసుంగుచే సంవృతయై యభిసరించును. వేశ్య యభిసరించునేని విచిత్రోజ్జ్వలవేషయై అందెలను కంకణములను మ్రోగించుచు సంతోషముతోడి నవ్వు మొగముతో నభిసరించును. చేటి మదముచే మాట తడఁబడ విభ్రమముచే నేత్రములు వికసితములు అగుచుండ పెద్ద యంజలిడి నడచుచు అభిసరించును.

అందు తొలిదానికి ఉదా.—'చేతుల కడియములు' ఇత్యాది (౧౧౫). ఈ యిరువురకు ఉదాహరణముల నూహించుకొనునది.

కొన్ని ప్రతులందు ప్రేష్యాభిసారికకు ఈ యుదాహరణము కలదు.—

---

29. 'నచ మేఽవగచ్ఛతి యథా లఘుతాం, కరుణాం యథా చ కురుతే సమయి, నిపుణం తథైన ముపగమ్య వదే' రభిదూతి కాచి దితి సన్దిశే. [మాఘ.

30. ఉత్క్షిప్తం కరకఙ్కణద్వయ మిదం, బద్ధా దృఢం మేఖలా,
యత్నేన ప్రతిపాదితా ముఖరయో ర్మఞ్జీరయో ర్మూకతా ;
ఆరబ్ధే రభసా మ్మయా ప్రియసఖి, క్రీడాభిసారోత్సవే
చణ్డాల స్తిమిరావగుణ్ఠనపటక్షేపం విధత్తే విధుః.

31. 'ఇట చేటి తాంబూలమంటిన దంతమును మాటిమాటికిని మాపుకొనుచు గోడిగ సలికించినట్లు వికారముగా బిగ్గరగా నిమిత్తము లేకయే నవ్వుచు ఒక్కొక్క చోటను జాఱిన యంజలతో ఆభాసించుచు కోడెకాండ్ర యెదుర పిఱుందుల మత్తుగా నర్తింపించుచు కుటిలముగా నిలుచున్నది.'

ప్రసంగవశమున అభిసార స్థానములం జెప్పుచున్నాఁడు.

౧౧౫. పొలము, ఆరామము, పడినగుడి, కుంటెనగత్తె యిల్లు, అడవి, పూఁదోఁట, వల్లకాడు, నద్యాదులదరియు. అని ఎనిమిది స్థానములు అభిసార మొనర్చు కులటలకు వినోదార్థము చెప్పఁబడినవి. అట్లే చీఁకటి కమ్మిన ప్రదేశము ఏదేనియు.

ప్రియోక్తులు పలుకుచున్నను ప్రాణనాథుని ఎవతె కోపముచే తొలఁగించి పిమ్మట తాప మొందునో అట్టిది కలహాంతరిత యనఁబడును.

ఉదా.—మా తాతపాదులవారిచే రచితము—

32. 'కాంతుని ప్రియోక్తులను సరకుగొననైతిని, నా చెంత నతఁ డిడిన హారమును కంటితో చూడనేని చూడనైతిని, అతనిపై దయ దాల్పుమని నా నెచ్చెలులు పలికిన మాటలను లక్ష్యపెట్టనైతిని; నాపాదముల వ్రాలి తత్క్షణ మతఁడు పోవుచున్నప్పుడు, అయ్యో! ఎంతటి మూఢురాలను! తటాలున అతనిని నా రెండు చేతులతోను అడ్డగించి కంఠమునం దర్పించుకొననైతిని!'

౧౧౬. ప్రియుఁడు సంకేత మేర్పఱిచియు ఎవతె సన్నిధికి రాఁడో మిక్కిలి అవమానిత ఆమె విప్రలబ్ధ యని యెఱుంగఁదగినది.

---

31. తామ్బూలాక్తం దశన మసకృ ద్దర్శయ న్తీహ చేటీ,
ఘోటీ హ్రేషా వికృత విరుతం హేతుహీనం హస న్తీ,
స్థానస్థాన స్ఖలిత పదవిన్యాస మాభాసమానా,
యూనా మగ్రే వసతి కుటిలం న ర్తి తో చ్చైర్నితమ్బమ్.

32. నో చాటు శ్రవణం కృతం, న చ దృశా హారో౽న్తికే వీక్షితః,
కా న్తస్య ప్రియ హేతవే నిజ సఖీ వాచో౽పి దూరీకృతాః;
పాదాన్తే వినిపత్య తత్క్షణ మసౌ గచ్ఛ న్మయా మూఢయా
పాణిభ్యా మవరుధ్య హ న్త! సహసా కణ్ఠే కథం నార్పితః! [చంద్రశేఖర.

33. "లేవే దూతీ, పోవుదము; జాము సేపయినది. అయినను రాఁడాయెను. ఎవతె ఇటు తర్వాతఁగూడ జీవించునో దానికి అతఁడు జీవితనాథుఁడగుగాక.'

౧౨౦. ఎవతె, పతి నానాకార్యవశమున దూరదేశ మేఁగునో మదనదుఃఖార్త యగు నామె ప్రోషితభర్తృక యగును.

ఉదా.—

34. 'సహచర మయిన చక్రవాకము దవ్వయిన చక్రవాకియుం బోలె సహచరుఁడ నయిన నేను దవ్వు అయినందున నొంటియైనదానిని మితభాషిణిని నా రెండవప్రాణమునుగా నెఱుంగుము. గాఢోత్కంఠ యాబాల విరహదుస్సహము లయిన యీదినములు గడచుటలో శిశిరముచే గాసింబడిన తామరతీవెయుం బోలె రూపాంతర మొంది యుండు నని తలంచెదను.'

౧౨౧. ఎవతెను సిద్ధమయినపడుకటింట సఖి అలంకారముచేయునో ఆమె ప్రియుని రాకను ఎదురుసూచుచున్నట్టిది, వాసకసజ్జిక యగును.

ఉదా —రాఘవానందులవారి నాటకమున.—

35. 'అంగదములను తొడుగకుము, చేదోయియందు రత్నాలగాజులు వలదు. ఈకంటె తీఁగ బరువు, ఇది యేల? మఱి నీవు ఆ క్రొత్త యొంటిపేట ముత్తెంపుఁ జేరును మాత్రము సవరింపుము. మదనోత్సవవిధమందు హెచ్చుగా నలంకరించుకొనుట హితముగాదు.'

౧౨౨. వచ్చుటకు ఉద్యుక్తుఁడయ్యును దైవవశమున ప్రియుఁడు రాఁడేని అతని రామి వలని వగచే పీడితమైనట్టిది విరహోత్కంఠిత యనఁబడును.

ఉదా —

---

33 ఉత్తిష్ఠ దూతి, యామో; యామో యాతి. స్తథాపి నాయాతః.
యాతః పర మపి జీవే జ్జీవితనాథో భవే త్తస్యాః.

34. తాం జానీథాః పరిమితకథాం జీవితం మే ద్వితీయం,
దూరీభూతే మయి సహచరే చక్రవాకీ మి వైకాం;
గాఢోత్కంఠాం, గురుషు దివసే ష్వేషు గచ్ఛత్సు, బాలాం,
జాతాం, మన్యే, శిశిర మథితాం పద్మినీం వాన్యరూపాం. [మేఘ.

35. విదూరే కేయూరే కురు, కరయుగే రత్నవలయై-
రలం, గుర్వీ గ్రీవాభరణలతి కేయం కి మనయా?
నవా మేకా మేకావలి మయి త్వం విరచయే
న నేపథ్యం పథ్యం బహుతర మనఙ్గోత్సవవిధౌ. [రఘువానంద.

36. "'ప్రియ యెవతె యేని అడ్డగించినదా? లేక నాసఖి బెదరఁగొట్టినదా? లేదే గొప్ప కారణ మేమయిన కలిగినదా? ఏల వల్లభుఁడు రాఁడాయెను?' ఇట్లని తలపోసి యా లేడికంటి అఱచేత మోముఁదమ్మి నుంచుకొని నిడుదయూర్పులు నిగిడించి తడవుగా నేడ్చి పూసరములను విసరి పాఱవైచినది."

౧౨౩. ఇట్లు నాయికాభేదములు నూఱునిరువదియెనిమిదియై మరల ఉత్తమ మధ్యమాధమ రూపముల మున్నూఱునెనుబదినాలుగు అయినవి.

మఱియు నిట "పరస్త్రీలు అనఁగా కన్య కాన్యోఢలు సంకేతమునకు పూర్వము విరహోత్కంఠితలు; పిమ్మట విదూషకాదులతో అభిసరణము చేసి అభిసారిక లగుదురు, ఏకారణముచేత నేని నాయకుఁడు సంకేతస్థానమునకు రాఁడేని విప్రలబ్ధ లగుదురు, ఇట్లు అస్వాధీనప్రియలగు నీ ఇరువురికిని అవస్థాంతరము సంభవింపదుగాన ఈ మూఁడే అవస్థలు" అని యొకండు వచించెను.

౧౨౪. లక్ష్యములందు ఒక్కొకచోట ఈ నాయికలకు అన్యోన్యసాంకర్యము కానిపించుచున్నది.

ఎట్లన—

37. 'మేము దీనికి దాన యోగ్యలము గాము. ఓయి విటుఁడా, ఏయీపె నిన్ను ఏకాంతమున త్రాగునో రక్షించునో ఈ విటపమును దానికే యిమ్ము. అందువలన ఇంతకాలమునకు సదృశులకు కూడిక కలుగును.

38. 'ధూర్తుఁడా, వృథాగా మాకు నీచెట్ల చిగుళ్ళను పువ్వులను కర్ణపూరములనుగా పెట్టెద వేల? ఓయి, లోకప్రసిద్ధములైన నీయప్రియవచనములచేత రెండు

---

36. 'కిం రుద్ధః ప్రియయా కయాచి? దథవా సఖ్యా మమోద్వేజితః?
కిం వా కారణగౌరవం కిమపి? య న్నాద్యాగతో వల్లభః'
ఇత్యాలోచ్య మృగీదృశా కరతలే విన్యస్య వక్త్రాంబుజం
దీర్ఘం నిశ్వసితం చిరం చ రుదితం క్షిప్తాశ్చ పుష్పస్రజః [శృంగారతిలక.

37. న ఖలు వయ మముష్య దానయోగ్యాః,
పిబతి చ పాతి చ యాऽసకౌ రహ స్త్వాం
విట, విటప మముం దదస్వ తస్యై;
భవతి యతః సదృశో శ్చిరాయ యోగః. [మాఘ.

38. తవ కితవ కి మాహితై ర్వృథా నః క్షితిరుహ పల్లవ పుష్ప కర్ణపూరైః?
నను జనవిదితై ర్భవ ద్వ్యలీకై శ్చిర పరిపూరిత మేవ కర్ణయుగ్మం. [మాఘ.

చెవులను నిండియే యున్నవి.' * ఇట్లు పలికినదై మఱియొకతె కాంతుని కోపమున ఉజ్జ్వల రమణీయ పత్త్ర కేసరంబును శ్రవణ నిరుద్ధంబును అయిన నీలోత్పలము తోను కంటితోను కొట్టినది.

ఈ నాయిక వక్రోక్తిచేతను పరుషవచనముచేతను కర్ణోత్పల తాడనము చేతను ధీరమధ్య తాధీరమధ్య తాధీరప్రగల్భలతో సంకీర్ణగా నున్నది. ఇతరస్థలములందును ఊహింపవలసినది.

౧౨౫. ఇతరలును అసంఖ్యలు; విస్తరభయముచే వారిని చెప్పలేదు.

వారిని అనఁగా ఆ నాయికలను.

ఇఁక వీరి యలంకారములు.

౧౨౬. వారికి యౌవనమందు సత్త్వజము లగు నలంకారములు ఇరువదియెనిమిది సంఖ్యగలవి కలవు. అందు భావ హావ హేలలు మూఁడును అంగజములు; శోభ కాంతి దీప్తి మాధుర్యము ప్రగల్భత ఔదార్యము ధైర్యము అను నీ యేడును అయత్నజములు; లీల విలాసము విచ్ఛిత్తి బిబ్బోకము కిలకించితము మోట్టాయితము కుట్టమితము విభ్రమము లలితము మదము విహృతము తపనము మౌగ్ధ్యము విక్షేపము కుతూహలము హసితము చకితము కేళి అను నీ పదునెనిమిది స్వభావజములు; భావాదులు పది పురుషులకును గలవు.

మొదటివి భావము మొదలుగా ధైర్యము తుదిగాఁ గలవి పది నాయకులకుం గూడ సంభవించును. అయినను ఇవన్నియు నాయికాశ్రితములుగానే విచ్ఛిత్తి (శోభా) విశేషమును పెంచును.

అందు భావము—

౧౨౭. నిర్వికారాత్మక మయిన చిత్తమందు ప్రథమవికారము భావ మనంబడును.

పుట్టువు మొదలు నిర్వికారమయిన మనస్సులో ఉద్బుద్ధమాత్రమైన వికారము భావము. ఉదా.—

---

* ఇతి గదితవతీ రుషా జఘాన స్ఫురిత మనోరమ పత్త్రకేసరేణ [మాఘ.
శ్రవణ నియమితేన కాన్త మన్యా సమ మసితామ్బురుహేణ చక్షుషా చ.

39. 'అదే వసంతకాలము, అదే మలయానిలము, అదే ఈయబల; అయినను దీని మనస్సు వేఱువిధముగా కానిపించుచున్నది.'

౧౨౮. భ్రూనేత్రాది వికారములచేత సంభోగేచ్ఛను తెలుపుచు ఇంచుకగా వికారమును చూపెడు భావము హావ మనఁబడును. ఉదా.—

40. 'పార్వతియు వికసిల్లుచున్న లేఁతకడిమికంటెనైన యంగములు లోని భావమును తెలుపుచుండఁగా బెదరిన కనులతో సుందరతరమయిన ముఖమును అడ్డుగా త్రిప్పుకొని నిలిచియుండెను.'

ఇఁక హేల—

౧౨౯. ఆ భావమే వికారము అత్యంతముగా తెలియనగుచుండెనేని హేలయగును.

ఉదా.—

41. 'అవధువునకు సర్వాంగ విభ్రమము లెల్ల తటాలున ఎట్లు ప్రవర్తిల్లినవనఁగా సఖులకుం గూడ దాని ముగ్ధభావమందు చిరసంశయము గలుగునట్లుగా ప్రవర్తిల్లినవి.'

ఇఁక శోభ—

౧౩౦. రూప యౌవన లాలిత్య భోగాదులచే అంగమునకుం గలుగు సొంపు శోభ యనఁబడును.

అందు యౌవనశోభకు ఉదా.—

42. 'అంత నామె నెమ్మేనియొక్క పెట్టనిసొడవును, మద్యము కాని యుల్లాస సాధనంబును, పూవు కాని మదనబాణంబును అగునట్టి యౌవనమును పొందెను.'

ఇట్లే ఇతరస్థలములందును.

---

39. స ఏవ సురభిః కాలః, స ఏవ మలయానిలః,
సైవేయ మబలా; కిన్తు మనోఽన్య దివ దృశ్యతే.

40. వివృణ్వతీ శైలసుతాపి భావ మఙ్గైః స్ఫురద్బాలకదమ్బకల్పైః
సాచీకృతా చారుతరేణ తస్థౌ ముఖేన పర్యస్తవిలోచనేన. [మాఘ.

41. తహ సే ఝత్తి పఉత్తా వహూఏ సవ్వంగ విబ్భమా సఅలా,
సంసఇఅ ముద్ధ భావా హోఇ చిరం జహ సహీణం పి.

[ఛాయ.] తథా తస్యా ఝటితి ప్రవృత్తా వధ్వాః సర్వాఙ్గవిభ్రమాః సకలాః,
సంశయిత ముగ్ధ భావా భవతి చిరం తథా సఖీనా మపి.

42. అసంభృతం మణ్డన మఙ్గయష్టే, రనాసవాఖ్యం కరణం మదస్య, [కుమార.
కామస్య పుష్ప వ్యతిరిక్త మస్త్రం, బాల్యాత్పరం సాథ వయః ప్రపేదే.

ఇఁక కాంతి—

౧౩౧. శోభయే మన్మథునిచే పెంపొందింపఁబడిన ద్యుతి గలదై కాంతి యనంబడును.

మన్మథోన్మేషము చేత అతి విస్తీర్ణమయిన శోభయే కాంతి యనఁబడును.

ఇఁక దీప్తి—

౧౩౨. కాంతియే అతివిస్తీర్ణయేని దీప్తి యనఁబడును.

ఉదా.—మదీయమైన చంద్రకళయనెడి నాటకమందు చంద్రకళావర్ణనము

43. 'యౌవనముయొక్క విలాసము, మించిన లావణ్యసంపదయొక్క హాసము, భూతలమునకు ఆభరణము యువజనుల మనస్సునకు వశీకరణము.'

ఇఁక మాధుర్యము—

౧౩౩. ఎల్ల యవస్థా విశేషములందును రమణీయత మాధుర్య మనఁబడును.

ఉదా.—

44. 'కమలము నాచుకమ్మినను రమణీయమే; మలిన మయినను మచ్చ చంద్రునికి సొంపునే చేయును; ఈలతాంగి నారచీరచేత సయితము అధికమనోజ్ఞగా నున్నది; ఏది మధురము లయిన యాకృతులకు అలంకారము కాదు?'

ఇఁక ప్రగల్భత.

౧౩౪. నిర్భయత్వము ప్రగల్భత.

ఉదా.—

45. 'స్త్రీలు ఆలింగితలై ఆలింగనములచేతను, చుంబితలై చుంబనములచేతను, దష్టలై దంశనములచేతను కాంతుని దాసునిం జేసికొందురు.'

---

43. తారుణ్యస్య విలాసః సమధిక లావణ్య సమ్పదో హాసః
ధరణితల స్యాభరణం యువజన మనసో వశీకరణం.

44. సరసిజ మనువిద్ధం శైవలే నాపి రమ్యం;
మలిన మపి హిమాంశో ర్లక్ష్మ లక్ష్మీం తనోతి;
ఇయ మధిక మనోజ్ఞా వల్కలే నాపి తన్వీ;
కి మివ హి మధురాణాం మణ్డనం నాకృతీనాం! [శాకుం.

45. సమాశ్లిష్టాః సమాశ్లేషై, శ్చుమ్బితా శ్చుమ్బనై రపి,
దష్టా శ్చ దంశనైః, కాన్తం దాసీకుర్వన్తి యోషితః.

ఇఁక ఔదార్యము.—

౧౩౫. ఎల్లప్పుడును వినయము గల్గుట ఔదార్యము.

ఉదా.—

46. 'నాయపరాధము స్ఫుటమైనను, కాంత కఠినోక్తిం బల్కదు, బొమలు ముడువదు, చెవినుండి అవతంసమును నేల వైవదు, శయనగృహమందున్నదై సఖికి, కిటికీ దారిని చూచుచున్న దానికి బయటికి మొగ మయినను జూపదు; కాని కన్నులు అశ్రుపూర్ణములు.'

ఇఁక స్థైర్యము.—

౧౩౬. ఆత్మశ్లాఘలేనిది చలింపని మనోవృత్తి ధైర్య మనఁబడును.

ఉదా.—

47. 'ప్రతిరాత్రియందును పూర్ణకళుఁడు చంద్రుఁడు మండును గాక; మదనుఁడు కాల్చును గాక; చావుకన్న నెక్కు డేమిచేయును? మఱి నాకు శ్లాఘ్యుఁడు నాయన ప్రియుఁడు, నిర్మలకులముది అమ్మ ప్రియ, అమలినమయిన కులము ప్రియము, అయినను ఈ జనుఁడు లేనేలేఁడేని ప్రాణంబును లేనేలేదు.'

ఇఁక లీల.—

౧౩౭. అవయవములచేతను వేషములచేతను అలంకారములచేతను ప్రేమతోడి వచనములచేతను ప్రీతి ప్రయోజితములచేత ప్రియుని అనుకరించుటను లీల యని తలంతురు.

ఉదా.—

---

46. నో బ్రూతే పరుషాం గిరం, వితనుతే న భ్రూయుగం భఙ్గురం,
నోత్తంసం క్షిపతి క్షితౌ శ్రవణతః, సా మే స్ఫుటేఽప్యాగసి
కాన్తా గర్భగృహే గవాక్షవివరవ్యాపారితాక్ష్యా బహిః
సఖ్యా వక్త్ర మభి ప్రయచ్ఛతి; పరం పర్యశ్రుణీ లోచనే.

47. జ్వలతు గగనే రాత్రౌ రాత్రావఖణ్డకలః శశీ;
దహతు మదనః; కింవా మృత్యోః పరేణ విధాస్యతి?
మమ తు దయితః శ్లాఘ్య స్తాతో, జన న్యమలాన్వయా,
కుల మమలినం; న త్వే వాయం జనో న చ జీవితం. [మాలతి.

48. 'నాగకంకణమువలె తమ్మితూఁటిని ధరించి, జటాజూటమువలె వేనలి బంధముం గావించుకొని లీలచే హరు ననుకరించుచున్న పార్వతి జగంబును రక్షించుగాక!'

ఇఁక విలాసము.—

౧౩౮. ఇష్ట సందర్శనాదులచే నడక నిలుచుట కూర్చుండుట లోనగు వానియందును, ముఖము నేత్రములు లోనగువాని వ్యాపారములందును, గలుగు విశేషము విలాస మనంబడును.

ఉదా.—

49. 'ఈలోపల ఆ వాలుఁగంటికి పలుకులచే వర్ణింప నలవిగాని వైచిత్రి కలదు, విభ్రమములు ఉల్లసిల్లినట్టిది, సాత్త్విక వికారములు పెల్లుగా వెల్లివిరియుచున్నట్టిది, వాధైర్యమును విసరివైచినట్టిదియు నైన మన్మథుని యొజ్జనము జయశీలము ఆవిర్భవించినది.'

ఇఁక విచ్ఛిత్తి.—

౧౩౯. కొంచమయ్యును కాంతిని పోషించునట్టి వేషవిన్యాసము విచ్ఛిత్తి యనఁబడును.

ఉదా.—.

50. 'విలాసవతులకు స్వచ్ఛాంబు స్నానముచేత ధౌతమయిన దేహము, తాంబూల కాంతిచే నలరారుచున్న మోవి, కడుసన్ననిదియు విమలమును అగు వలువయు నుండుఁగాక, మదన హీనము కాదేని ఈ పాటియే నిండు కైసేఁత!'

ఇఁక బిబ్బోకము.—

---

48. మృణాళ వ్యాళ వలయా, వేణీ బన్ధ కపర్దినీ,
హరానుకారిణీ పాతు లీలయా పార్వతీ జగత్.

49. అత్రాన్తరే కిమపి వాగ్విభ వాతివృత్త
వైచిత్ర్య, ముల్లసిత విభ్రమ, ముత్పలాక్ష్యాః
తద్భూరి సాత్త్విక వికార, మపాస్త ధైర్య,
మాచార్యకం విజయి మాన్మథ మావిరాసీత్. [మాలతి.

50. స్వచ్ఛామ్భః స్నపన విధౌత మఙ్గ, మోష్ఠ
స్తామ్బూల ద్యుతి విశదో, విలాసినీనాం,
వాస స్తు ప్రతను వివిక్త మ. స్త్వితీయా
నాకల్పో యది కుసుమేషుణా న శూన్యః. [మాలతి

౧౪౦. అతిగర్వముచేత ఇష్టవస్తువునందు నయితము అనాదరము బిబ్బోకము.

ఉదా.—

51 'ఏ స్త్రీలు సుగుణములను కాంచుచునే దోషమునే వెల్లుగా నుద్భావింతురో, ఎవరు ప్రియునికై ప్రాణములనైన అర్పింతురు గాని సంపూర్ణవీక్షణముం బొలయింపరో, ఎవరు అత్యంత ప్రియమైన వస్తువునుగూడ వలదనియే పల్కుదురో, త్రైలోక్యముకంటె విలక్షణ మయిన స్వభావము కలవారగు నా వామలు నీవ ప్రసన్న లగుదురుగాక.'

ఇఁక కిలకించితము.—

౧౪౧. లేనగవు శుష్కరోదనము నవ్వు భయము శ్రమ కోపము లోనగువానియొక్క సాంకర్యము, ఇష్టతమ సంగమాది కృతమయిన హర్షముచేత కలుగునట్టిది కిలకించిత మనఁబడును.

ఉదా.—

52. 'కరభోరువు కామికి కోరికను విరోధింపకయే చేతిని అడ్డగించును, బెదరింపులను మనోహర స్మితముతోనే కావించును, సుఖమందే కన్నీటి బొట్టు లేకుండ మనోహరముగా ఏడ్చును.'

ఇఁక మోట్టాయితము.—

౧౪౨. వల్లభుని కథను వినుట లోనగు సమయములందు మనస్సు అతని మీఁద తగులముం బొరసియుండ చెవి గోకికొనుట లోనగునది మోట్టాయిత మనఁబడును.

ఉదా.—

53. 'సొబగుఁడా, నీకథఁ జెప్ప నారంభింపఁగనే ఆ యంగన చెవి గోకికొనం దొడఁగును, వదనాంభోజమున ఆవులింత లుప్పతిల్ల ఒడలు విఱుచుకొనును.'

ఇఁక కుట్టమితము.—

---

51. యాసాం సత్యపి సద్గుణానుసరణే దోషానువృత్తిః పరా,
యాః ప్రాణా న్వర మర్పయన్తి న పునః సంపూర్ణ దృష్టిం ప్రియే,
అత్యన్తాభిమతే ౽పి వస్తుని విధి ర్యాసాం నిషేధాత్మక,
స్తా స్త్రైలోక్య విలక్షణ ప్రకృతయో వామాః ప్రసీదన్తు తే.

52. పాణిరోధ మవిరోధిత వాఞ్ఛం, భర్త్సనాశ్చ మధురస్మిత గర్భాః,
కామినః స్మ కురుతే కరభోరూ హారి శుష్కరుదితం చ సుఖే౽పి. [మాఘ.

53. సుభగ, త్వత్కథారమ్భే కర్ణ కణ్డూతి లాలసా,
ఉజ్జృమ్భ వదనామ్భోజా, భిన త్త్యఙ్గాని సాఙ్గనా.

౧౪౩. కేశపాశమును స్తనములను మోవి లోనగువానిని గ్రహించునప్పుడు ఆనందమే కలుగుచున్నను సంభ్రమంబున శిరమును కరములను విదులుచుటను కుట్టమిత మందురు.

ఉదా.—

౫౪. 'ప్రియుఁడు తరుణియొక్క బింబాధరము కాటు సేయఁగా చిగురుపాటిచేత చెలి యైనహస్తము ఎక్కుడుగా చలించుచున్న గాజులు గలదినొప్పి గొన్నదియుం బోలె మిక్కిలి శబ్దించినది.'

ఇఁక విభ్రమము.—

౧౪౪. ప్రియాగమనాదులయందు త్వరచే సంతోష ప్రేమాదులవలన అస్థానమందు భూషణాదులను తాల్చుట విభ్రమ మనఁబడును. ఉదా.—

౫౫. 'కాంతుఁడు బయట వచ్చుచున్నాఁడని విని కాంత కై సేఁత ముగియ కుండఁగా, లలాటమున కాటుకను, కన్నుల లత్తుకను, చెక్కిలియందు బొట్టును పెట్టుకొన్నది.'

ఇఁక లలితము.—

౧౪౫. అంగములను సుకుమారముగా నుంచుట లలిత మనఁబడును. ఉదా.—

౫౬. 'అంత నామె అందియ సాంద్రతరమయిన మధురనాదముం గావింప ఎడమ యడుగుఁదమ్మిని సలీలముగా చలింపజేయుచు కుడిపదమును అనతిచపలముగా పెట్టుచు కామాలసముగా నడచెను.'

ఇఁక మదము —

౧౪౬. సౌభాగ్యము యౌవనము లోనగువానివలని గర్వముచేత గలుగు వికారము మద మనఁబడును. ఉదా.—

---

54. పల్లవోపమితి సామ్య సపక్షం దష్టవ త్యధరబిమ్బ మభీష్టే,
పర్యకూజి సరుజేవ తరుణ్యా స్తార లోల వలయేన కరేణ. [మాఘ.

55. శ్రుత్వాయాన్తం బహిః కాన్త మసమాప్త విభూషయా
భాలేఽఞ్జనం దృశో ర్లాక్షా కపోలే తిలకః కృతః!

56. గురుతర కల నూపురానునాదం సులలిత నర్తిత వామ పాద పద్మా
ఇతర దనతిలోల మాదధానా పద మథ మన్మథ మన్థరం జగామ. [మాఘ.

57. ‘నీ చెక్కిట కాంతుఁడు తనచేతితో వ్రాసిన పూగుత్తి వెలుఁగుచున్నదని గర్వపడకు; కంపము వైరియై విఘ్నము గావింపకుండునేని ఇతరయు ఇట్టివానికి పాత్రము కాదాయేమి?’

ఇఁక విహృ(కృ. పా)తము.

౧౪౭. చెప్పవలసిన సమయమందు సయితము సిగ్గుచేత చెప్పమి విహృ(కృ.పా.) త మనఁబడును.

58 ‘దూరమునుండి వచ్చి నేను కుశల మడుగఁగా ప్రియ ఏమియు బదులు చెప్పక యుండెను; మఱి, బాష్పములు వెల్లివాఱిచిన తదీయ నేత్రములే సర్వమును జెప్పివైచినవి.’

౧౪౮. ప్రియమునకు విచ్ఛేదము కాఁగా మన్మథావేగముచేఁ గలుగు చేష్టితము తపన మనంబడును. ఉదా.—మదీయము.—

59. ‘నిట్టూర్పులు పుచ్చును, నేల దొర్లును, నీవచ్చుదారి నెదురుచూచును, చాల సేపు ఏడ్చును, చిక్కిన బాహువల్లరిని ఇటునటు విసరును. మఱి ప్రాణసమానుఁడా, కలలోనైన నీ పొందును కోరినదై నిద్రను వాంఛించును, కాని పాడు దైవము దానినైనను ఇయ్యదు.’

ఇఁక మౌగ్ధ్యము.—

౧౪౯. తనకు చక్కఁగాఁ దెలిసియున్న వస్తువుం గూర్చియే వల్లభునిమ్రోల తెలియమిచేతనుం బోలె ప్రశ్నించుట, మౌగ్ధ్యమని తత్త్వజ్ఞులు చెప్పుదురు. ఉదా. —

57. మా గర్వ ముద్వహ ‘కపోలతలే చకాస్తి
కాన్త స్వహస్త లిఖితా మమను మంజ’ రీతి;
అన్యాపి కిం న ఖలు భాజన మీదృశీనాం,
వైరీ న చే ద్భవతి వేపథు రన్తరాయః?

58. దూరాగతేన కుశలం పృష్టా నోవాచ సా మయా కిఞ్చిత్;
పర్యశ్రుణీ తు నయనే తస్యాః కథయామ్బభూవతుః సర్వం.

59. శ్వాసా న్ముఞ్చతి, భూతలే విలుఠతి, త్వన్మార్గ మాలోకతే,
దీర్ఘం రోదితి, విక్షిప త్యత ఇతః క్షామాం భుజావల్లరీం,
కిఞ్చ ప్రాణసమాన, కాఙ్క్షితవతీ స్వప్నేఽపి తే సఙ్గమం
నిద్రాం వాఞ్ఛతి, న ప్రయచ్ఛతి పున ర్దగ్ధో విధి స్తా మపి.

౬౦. 'నాథా, నా కంకణములలోఁ గ్రుచ్చిన యీ ముక్తాఫలములు ఏ చెట్ల ఫలములో అవి యేమి చెట్లు? ఏ గ్రామమునం దున్నవి? వానిని పెంచువా రెవరు?'

ఇఁక విక్షేపము.—

౧౫౮. దయితుని మ్రోల భూషలను కొంతగా రచించుకొనుట, విష్కారణముగా అన్నివైపులం గాంచుట, కొంచెముగా రహస్యమును చెప్పుటయు విక్షేప మనంబడును. ఉదా.—

౬౧ 'అతన్వి కొప్పును సగము విప్పుకొనును, ఫాలమున తిలకమును కొంతగా పెట్టుకొనును, ఇందుకే రహస్యము చెప్పును, బెదరుఁ జూపుల అన్నివంకలం జూచును.'

ఇఁక కుతూహలము —

౧౫౯. రమ్యవస్తువును చూచుటకై యుదయించు మిక్కుటపుఁ గోర్కి కుతూహల మనఁబడును. ఉదా.—

౬౨. 'ఒక తె కై సేసెడి నాతి చేతఁ బట్టుకొన్నియున్న తన మునిపాదమును తడి యోడుచున్న పారాణితోనే లాగికొన్నదై లీలాగమనము మాని కిటికీవఱకును దారిని లత్తుక చిహ్నములు కలదానింగాఁ గావించెను.'

ఇఁక హసితము.—

౧౬౦. యౌవనోదయముచేఁ గలుగు వృథా హాసము హసిత మనంబడును. ఉదా.—

౬౩. 'కారణము లేకయే యీతన్వంగి మరల నవ్వినది, కావున నిశ్చయముగా ఈ మెయందు కుసుమబాణుఁడు స్వారాజ్యము నధిష్ఠించుచున్నాఁడు.'

ఇఁక చకితము.—

౧౬౧. ఏదో ఒక కారణమున, ప్రియుని మ్రోల భయసంభ్రమము చకిత మనఁబడును.

---

60. కే ద్రుమాస్తే? క్వ వా గ్రామే సన్తి? కేన ప్రరోపితాః?
నాథ, మత్కఙ్కణ న్యస్తం యేషాం ముక్తాఫలం ఫలం.

61. ధమ్మిల్ల మర్ధ ముక్తం కలయతి, తిలకం తథా సకలం,
కిఞ్చి ద్వదతి రహస్యం, చకితం విష్వ గ్విలోక తే తన్వీ.

62. ప్రసాధి కాలమ్బిత మగ్రపాద మాక్షిప్య కాచిద్ ద్రవరాగ మేవ
ఉత్సృష్ట లీలాగతి రాగవాక్షా దలక్త కాఙ్కాం పదవీం తతాన. [రఘు.

63. అకస్మా దేవ తన్వఙ్గీ జహాస యు దియం పునః.
నూనం ప్రసూనబాణో ఽస్యాం స్వారాజ్య మధితిష్ఠతి.

ఉదా.—

౬౪. 'సంచరించుచున్న శఫరికలు (అడుచేపలు) తొడల నొరయుటచేత భయపడినదై వామోరువు విలాసమునకు అతిశయమును బొందినది. జవరాండ్రు హేతువు లేకయే లీలలచేతనే కడుం గలంగుదురు, మఱి కారణమే గలిగినచో చెప్పవలయునా?'

ఇఁక కేళి.—

౧౫౪. కాంతునితోఁ గూడ విహరించుటలో క్రీడితము కేళి యనఁబడును. ఉదా.—

౬౫. 'నోటి యూపిరిచేత తన కంటిలోని పుప్పొడిని ఊఁదివైవలేనందులకు ప్రియుని ఉన్నతపీవరస్తని ఒకతె ఉత్సుకరాలై స్తనములతో రొమ్మునం బొడిచినది.'

ఇఁక ముగ్ధా కన్యల యనురాగేంగితములు.—

౧౫౫. అనురాగిణి యగు బాల తన్ను ప్రియుఁడు గనినయెడ సిగ్గుం జూపును. అతనిని ఎప్పుడును ఎట్టయెదురుగాఁ జూడదు. చాటుననుండి యేని, లేక అతడు సంచరించుచుండఁగా గాని, లేక దాఁటి చన్నంతట గాని చూచును, అతఁడు పలుమాఱు అడిగినను ప్రాయికముగా మెల్ల మెల్లఁగా, తల వాంచి గద్గదముగా క్రిందు చూచుచు ప్రియముగా ఇంచుక పలుకును. అన్యులు అతని కథను చెప్పుకొనుచున్నచో తాను వేఱొకచోఁ జూచుచు సావధానముగా వినును.

ఇఁకను నాయిక లందఱియొక్కయు ననురాగేంగితములు.—

౧౫౬. అనురక్త యగు నితంబిని తనచెంత ప్రియుఁడు చాలసేపు ఉండిన సంతసించును; అలంకరించుకొనక అతని కంటియెదుటికిం బోదు; ఎపుడేని కొప్పు తీర్చుకొను మిషచేతను పైట సర్దుకొను మిషచేతను స్ఫుటముగా బాహామూలమును స్తనములను పొక్కిలి తమ్మిని చూపును; వాగాదులచేత ప్రియుని పరి

---

64 త్రస్యన్తీ చలశఫరీవిఘట్టితోరు
ర్వామోరూ రతిశయ మాప విభ్రమస్య।
క్షుభ్యన్తి ప్రసభ మహో వినాపి హేతో
ర్లీలాభిః; కిము సతి కారణే తరుణ్యః?

65. వ్యపోహితుం లోచనతో ముఖానిలై రపారయన్తం కిల పుష్పజం రజః
పయోధరేణోరసి కాచి దున్మనాః ప్రియం జఘానోన్నతపీవరస్తనీ.
[భారవి

చారకులను కప్పును (?); అతని మిత్రులను నమ్మును; వారిని గౌరవించును; తన సఖులనడుమ అతని గుణములం బలుకును; అతనికి తన ధనము నిచ్చును; అతఁడు నిద్రించిన తా నిద్రించును; అతనికి దుఃఖము వచ్చిన తానును దుఃఖపడును; అతనికి సుఖ మయిన తానును సుఖముండును; దూరమునుండి అతఁడు చూచుచుండఁగా అతని చూపు మార్గములో నున్నదై తత్పరిజనులతో మాటలాడుచుండును; తనకు సమ్ముఖముగా అతనియందు స్మరవిక్రియనే కొంచెమెనియు కాంచిన సంతోషముతో నవ్వును; చెవి గోకుకొనును, అట్లే కొప్పును విప్పి ముడుచుకొనును; ఆవులించును; ఒడలు విఱుచుకొనును; శిశువును కౌఁగిలించుకొని ముద్దులుగొనును: అట్లే చెలికి లలాటమున తిలకమును రచించును; బొట్టనవ్రేలి కొనతో నేలం గీఱును; కడకంటిచూపుతో చూచును; తన మోవిని కఱచుకొనును; ప్రియమును క్రింద చూచుచు పచించును, అతఁ డెక్కడనుండి అగపడునో ఆ చోటిని వదలదు; ఏదేని పని మిషపెట్టి అతని యింటికి వచ్చును. కాంతుఁ డేదైన నిచ్చిన దానిని దేహమున ధరించి సారెసారెకుం గనుచుండును; అతనితోడి కూటమియం దెప్పుడును హర్షించును; ఎడఁబాసినప్పుడు మలినయు కృశయు నగును. అతని నడవడిని మిక్కిలి గణించును; అతని ప్రియమును తన ప్రియముగా నెంచును; కొంచెము వెలగల వస్తువులను అతనిని యాచించును; నిద్రలో అతనికి పెడమొగము గాచు, అతనికి సమ్ముఖీన యైనప్పుడు సాత్త్విక వికారములం జెందును; అనురక్తితో సత్యమును పలుకును. వీనిలో నవ వధువునకు చేష్టితములు అధికలజ్జ కలవిగా నుండును, మధ్యకు మధ్యలజ్జములు, లజ్జ నెడయుచున్నట్టివి పరస్త్రీకిని, ప్రగల్భకును, వార స్త్రీకిని కలుగును.

దిఙ్మాత్ర ముదాహరణము. మదీయము.—

౬౬. ‘ఈరమణి చెంతకు వచ్చియున్న నన్ను చూచియు చూడనిదియుంబోలె నవ నఖక్షతి లక్షితమయిన బాహుమూలమును ప్రకటించుచున్నది.’

---

66. అన్తికగత మపి మా మియ మలోకయ న్తీవ హన్త దృష్ట్వాపి
సరస నఖ క్షత లక్షిత మావిష్కురుతే భుజామూలం. [కవి.

౧౫౭. జాబులు పంపుటచేతను ప్రేమతోడి చూపులచేతను మృదువులగు భాషణముల చేతను, దూతికం బంపుటచేతను స్త్రీ తన భావముం దెలుపు నని పెద్దలు చెప్పుదురు.

దూతికలు.—

౧౫౮. సఖి! నటి, దాసి, ధాత్రీసుతుఁడు, పొరుగింటిది, బాల, సన్న్యాసిని, కారువు, శిల్పిని ఇత్యాదులును తానును దూతికలు.

కారు వనఁగా చాకిత లోనగునది. శిల్పిని చిత్రకారాది స్త్రీ (మూలములో) ఆదిశబ్దముచేత తాంబూలిక గాంధిక స్త్రీ ప్రభృతులు.

అందు సఖికి ఉదా.—'నిట్టూర్పులు పుచ్చును.' ఇత్యాది (౧౪౭) స్వయందూతికి ఉదా.—మదీయము —

67. 'పాంథుఁడా, దప్పిగొన్న ట్లగపడుచున్నావు, పోయెద వేమి మఱియొక చోటికి? ఈ యింట వలదనువా రెవరును లేరు, వచ్చి ఘనరసమును త్రాగుము.'

వీరలు నాయికకడకుం బంపుటకు నాయకులకును దూతిక లగుదురు.

దూతీ గుణములం జెప్పుచున్నాఁడు.

౧౫౯. కళా కౌశలము, ఉత్సాహము, భక్తి, చిత్తజ్ఞత, స్మృతి, మాధుర్యము, పరిహాస విజ్ఞానము, మాటనేర్పు, అని యివి దూతి గుణములు. ఈ దూతికలే యౌచిత్యముం బట్టి ఉత్తమ మధ్య మాధములగుదురు.

ఇఁక ప్రతినాయకుఁడు.—

౧౬౦. ప్రతినాయకుఁడు ధీరోద్ధతుఁడును పాపకారియు వ్యసనియు నగును.

---

67. పన్థిఅ, పిఆసిఓ విఅ లచ్ఛీఅసి. జాసి తా కిమణ్ణత్తో?
ణ మణం పి వారఓ ఇధ అత్థి ఘరే, ఘణరసం పిఅంతాణం.

[ఛాయ.] పాన్థ పిపాసిత ఇవ లక్ష్యసే, యాసి తత్ కిమన్యత్ర?
న మనాగపి వారక ఇహాస్తి గృహే, ఘనరసం పిబతాం. [శవి.

ఉదా.— రామునికి రావణుఁడు.

ఇఁక ఉద్దీపన విభావములు.—

౧౬౧. ఏవి రసమును ఉద్దీపించునో అవి ఉద్దీపన విభావములు.

అవియు.—

౧౬౨. ఆలంబనముయొక్క చేష్టాద్యములును అట్లే దేశకాలాదులును.

చేష్టాద్యములు అన్నచో ఆద్య శబ్దముచేత రూప భూషణాదులు; కాలాదు లన్నచో ఆది శబ్దముచేత చంద్రుఁడు చందనము కోకిల కూజితము తేంట్ల ఝంకారము లోనగునవి.

అందు చంద్రాదులకు మదీయము ఉదా.—

౬౮. 'వీఁడే అమృతకిరణుఁడు చీఁకటి యనెడి సన్నవలువ యొడసినయుదయాద్రి స్తనాగ్రమున కరమునుంచి వికసించిన తెల్లగలువలనెడి నేత్రములతోడి యింద్రదిశా ముఖమును ముద్దుగొనుచున్నాఁడు.

ఏరసమున కేది యుద్దీపన విభావమో దానిని ఆ రసమును వర్ణించుటలో చెప్పెడిని.

ఇఁకను అనుభావములు.—

౧౬౩. తనతన కారణములచేత నుద్బుద్ధమయిన భావమును బయటికి వెల్లడించుచు లోకములో ఏది కార్యత్వముఁ బొందియున్నదో అదే కావ్య నాట్యముల యందు అనుభావ మనంబడును.

ఏదేని లోకములో తనతన యాలంబనోద్దీపన కారణములైన సీతాది చంద్రాదులచేత రామాదులకు ఉద్బుద్ధమయిన రత్యాదికమును బయటికి వెల్లడించుచు కార్య మని చెప్పఁబడునో అది కావ్య నాట్యములందైన అనుభావ మనఁబడును. మఱి అది యేదనఁగా చెప్పుచున్నాఁడు.

౧౬౪. అంగజములును స్వభావజములు నని స్త్రీల యలంకారము లేవి చెప్పఁబడినవో అవియు, సాత్త్వికభావములును, అట్లే ఇతరచేష్టలును, అనుభావ స్వరూపములు.

---

68. కర ముదయ మహీధర స్తనాగ్రే గళిత తమః పట లాంశుకే నివేశ్య
వికసిత కుముదేక్షణం విచుంబ త్యయ మమరేశదిశో ముఖం సుధాంశుః. [కవి.

ఇట ఏరసమునకు ఏది యనుభావమో దానిని ఆయారసమును వర్ణించు ప్రస్తావమునఁ జెప్పును.

అందు సాత్త్వికములు.—

౧౬౫. సత్త్వమువలనఁ బుట్టిన వికారములు సాత్త్వికము లనంబడును. సత్త్వమనఁగా తన యాత్మయొక్క విశ్రామమును వెల్లడించునదైన యొకానొక మానసిక ధర్మము.

౧౬౬. అవి సత్త్వమాత్రోద్భవము లగుటంబట్టి కడమ యనుభావములకంటె వేఱును అయియున్నవి.

'గోబలీవర్ద న్యాయంబున' అని శేషము.

అవి యేవనఁగా చెప్పుచున్నాఁడు.—

౧౬౭. స్తంభము స్వేదము రోమాంచము స్వరభంగము వేపథువు వైవర్ణ్యము అశ్రువు ప్రళయము అని సాత్త్విక భావములు ఎనిమిదిగా చెప్పఁబడినవి.

అందు.—

౧౬౮. స్తంభము భయ సంతోష రోగాదులచేత చేష్టఁ దక్కుట; రతి ఉక్కు శ్రమము లోనగు కారణములచేత దేహజలము వెలికురుకుట స్వేదము; సంతోషము ఆశ్చర్యము భయము లోనగు కారణములచేత వెంట్రుకలందుఁ గలుగు విక్రియ రోమాంచము; మదము సమ్మదము పీడ లోనగువానిచేఁ గలుగు గద్గదస్వరమును వైస్వర్యముగా నెఱుంగుదురు. రాగ ద్వేష శ్రమాదులచే గలుగు దేహకంపము వేపథువు; విషాద మద రోగాదులచే వర్ణము మాఱుట వైవర్ణ్యము; అశ్రువనఁగా క్రోధ దుఃఖ ప్రహర్షములవలన కలిగిన కన్నీరు; సుఖదుఃఖములచేత చేష్టాజ్ఞానము లెడలుట ప్రళయము.

ఉదా.—మదీయము.—

౬౯. 'రమణియొక్క దేహస్పర్శమువలన వెంటనే నాకన్నులు అర్ధనిమీలితములయినవి, దేహమెల్ల పులకలం దాల్చుచు జడతం బొందినది, చెక్కులు చెమటచేఁ

---

69. తనుస్పర్శా దస్యా దరముకులితే హన్త నయనే,
ఉదఞ్చ ద్రోమాఞ్చం వ్రజతి జడతా మఙ్గ మఖిలం,

దడిసినవి. నిశ్చయముగా నా మనస్సు సాంద్రానందమైన పరబ్రహ్మమును అంటు చున్నది.'

ఇట్లే ఇతరంబును.

ఇఁక వ్యభిచారులు ___

౧౬౯. స్థాయియందు తేలినవియు మునిఁగినవియునై, విశేషముగా ఆభిముఖ్యముతో చరించును గాపున వ్యభిచారు లనంబడును; వాని భేదములు ముప్పది మూఁడు.

స్థిరముగా నున్నట్టి రత్యాదియందు నిర్వేదాదులు ప్రాదుర్భావ తిరోభావములఁ బొందుచు అభిముఖ్యముతో చరించుటం బట్టి వ్యభిచారు లనంబడును. అవి యెవ్వియన చెప్పుచున్నాఁడు :—

౧౭౦. నిర్వేదము ఆవేగము దైన్యము శ్రమము మదము జడత ఉగ్రత మోహము విబోధము స్వప్నము అపస్మారము గర్వము మరణము అలసత అమర్షము నిద్ర అవహిత్థ ఔత్సుక్యము ఉన్మాదము శంక స్మృతి మతి వ్యాధి త్రాసము లజ్జ హర్షము అసూయ విషాదము ధృతి చపలత గ్లాని చింత వితర్కము.

అందు నిర్వేదము.___

౧౭౧. తత్త్వ జ్ఞానము ఆపద ఈర్ష్య లోనగువానివలన తన్ను తాను అవమానించు కొనుట నిర్వేదము. దైన్యము చింత అశ్రుపుల నిశ్వాసము వైవర్ణ్యము ఉచ్ఛ్వసిత ఇత్యాదులు దీని కార్యములు. తత్త్వ జ్ఞానమువలన నిర్వేదమునకు

ఉదా.___

70. 'అయ్యో! నేను మట్టికుండలో ఇసుకవలననైన చిల్లును పూడువఁగోరిన వాఁడనై ఈ దక్షిణావర్త శంఖమును సున్నము గావించితిని!'

ఇఁక ఆవేగము.___

౧౭౨. ఆవేగ మనఁగా సంభ్రమము; అది హర్షజ మగునేని ఒడలు సంకుచితమగును; ఉత్పాత ప్రభవమేని అంగమంత స్రస్తత గలుగును; అగ్నిజమేని పొగ లోనగువానిచే కలఁత పడుట కలుగును; పరరాజుల ధాటి లోనగు కారణముల

---

కపోలౌ ఘర్మార్ద్రౌ, ధ్రువ ముపరతాశేష విషయం
మనః సాన్ద్రానన్దం స్పృశతి ఝటితి బ్రహ్మ పరమం. [కవి.

70 మృత్కుమ్భవాలుకారన్ధ్రపిధానరచనార్థినా
దక్షిణావర్తశఙ్ఖోఽయం హన్త! చూర్ణీకృతో మయా!

వలన సంభవించినదేని ఆయుధములను ఏనుఁగులు లోనగువానిని సమకూర్చుకొనుట కలుగును; గజాదిజమైన స్తంభ కంపాదులం గలిగించును; వాతజమేని ధూళ్యాదులచేత కలఁతంబెట్టును. ఇష్టమువలన హర్షములు, అనిష్టమువలన దుఃఖములు, యథాయోగముగా నెఱుంగఁదగినవి.

అందు శత్రుజమునకు ఉదా.—

71. 'అర్ఘ్యమర్ఘ్యమని వాక్రుచ్చుచున్న నృపతిని సరకుగొనక ఆతఁడు క్షత్త్రియులమీఁదికోపమనెడి యగ్నియొక్క జ్వాలయయిన దృష్టిని ఉదగ్రతారకమును రాముఁ డెటనుండెనో అటకు నిగిడించెను.'

ఇట్లు ఇతరము నూహించుకొనునది.

ఇఁక దైన్యము.—

౧౭౩. దారిద్ర్యాదులచేత నిస్తేజస్కత్వము దైన్యము; అది మలినతాదులం జేయును.

ఉదా.—.

72. 'పతి యీయన ముదుసలి అంధుఁడు మంచానం బడియున్నాఁడు. ఇల్లు స్తంభావశిష్టము, కాలమా వానల రాకకు చేరువుగా నున్నది. పుత్త్రుఁడు కుశలిగా నున్న వార్తయేని లేదు, కష్టపడి సేకరించుకొన్న నూనెబొట్టు గల పిడత పగిలి పోయినది.' అని తల్లడము చెంది అత్త పూర్ణగర్భిణిని కోడలిం గాంచి చాలసేపు ఏడ్చుచున్నది.

ఇఁక శ్రమము.—

౧౭౪. రతి పయనము నడచుట లోనగు వానివలన ఖేదము శ్రమ మనంబడును. దానివలన నిశ్వాస నిద్రాదులు కలుగును. ఉదా.—

73. 'వెంటనే శిరీషకుసుమకోమల సీత వడిగా మూఁడు నాలుగు అడుగులిడి పురముచెంతం బాయకముందే 'ఇంకను నడవవలసినది ఎంత కలదు?' అని

---

71. అర్ఘ్య మర్ఘ్య మితి వాదినం నృపం సోఽనవేక్ష్య భరతాగ్రజో యతః
క్షత్త్రకోప దహనార్చిషం తతః సన్దధే దృశ ముదగ్రతారకాం. [రఘువం.

72. వృద్ధోఽన్ధః పతి రేష మఞ్చకగతః, స్థూణావశేషం గృహం,
కాలోఽభ్యర్ణ జలాగమః, కుశలినో వత్సస్య వార్తాపి నో,
యత్నా త్సఞ్చిత తైలబిన్దు ఘటికా భగ్నేతి పర్యాకులా
దృష్ట్వా గర్భభరాలసాం నిజవధూం శ్వశ్రూ శ్చిరం రోదితి.

73. సద్యః పురీ పరిసరేఽపి శిరీషమృద్వీ
సీతా జవాత్త్రిచతురాణి పదాని గత్వా,

పలుమాఱు అడుగుచు రాముని కంటికిఁ గండి తొలుమాఱు బాష్పముల రాలం జేసెను.'

ఇఁక మదము.—

౧౬౫. మద్యసేవవలనం గలుగుగాది తెలివి తప్పుట యొక్కయు ఆనందము యొక్కయు మిశ్రము మదము. దీనివలన ఉత్తముఁడు పరుండును, మధ్యముఁడు నవ్వును, పాడును. అధమప్రకృతియన్ననో పరుసములు పలుకును ఏడ్చును. ఉదా.—

74. 'త్రిపానము చేత ప్రతిభావిశేషముం బొంది సుభ్రువులు అంతవఱకు దాఁచుకొనియుండిన రహస్యములను అప్పుడు సూచించుకొనుటచేత హాసయుక్తంబును వక్రోక్తులరచన చేత రమణీయంబును అగు పరిహాసములయందు ప్రవర్తిల్లిరి.'

ఇఁక జడత —

౧౬౬. ఇష్టానిష్టములను కనుటచేతను వినుటచేతను ఏమిచేయనుందోఁ(పమి జడత యనఁబడును; తెప్పపాటు లేక చూచుట ఊరకుండుటయు దానఁగల్గును.

ఉదా.—కువలయాశ్వచరితమను మదీయప్రాకృతకావ్యమున,

75. 'ఆయువయుగ్మము ఒండొరులను సజల మంథర దృష్టులతోఁ గాంచుచు చిత్రార్పితముంబోలె క్షణమాత్రము అచట సంగము మానియుండెను.'

ఇఁక ఉగ్రత.—

౧౬౭. శౌర్యము అపరాధము లోనగువానివలనం గలుగు చండత్వము ఉగ్రత యనంబడును; అందు, చెమట శిరఃకంపము బెదరింపులు కొట్టుట లోనగునవి.

ఉదా.—

'గన్తవ్య మస్తి కియ' దిత్యసకృ ద్బ్రువాణా,
రామాశ్రుణః కృతవతీ ప్రథమావతారం. [హనుమన్నాటక.

74. ప్రాతిభం త్రిసరకేణ గతానాం వక్ర వాక్య రచనా రమణీయః
గూఢ సూచిత రహస్య సహాసః సుభ్రువాం ప్రవవృతే పరిహాసః. [మాఘ.

75. ణవరిఅ తం జుఅ జుఅలం అణ్ణోణ్ణం ణిహిద సజల మంథర దిట్ఠి
ఆలేక్ఖ ఓప్పిఅం విఅ ఖణ మేత్తం తత్థ సంఠిఅం ముఅసణ్ణం...
[ఛాయా] నవరం త ద్యువయుగళ మన్యోన్యం నిహిత సజల మంథర దృష్టి
ఆలేఖ్యార్పిత మివ క్షణమాత్రం తత్ర సంస్థితం ముక్తసజ్ఞం. [కవి.

76. 'ప్రణయసఖులు చెలులు ఆటగా పరిహాసరసముచే మృదులశిరీషపుష్పములతో వేసినయు గొట్టినమాత్రకే సొలయునో అట్టి యావపువునందు చంపుటకై కత్తిని వైచుచున్నట్టి నీ తలమీఁద అకాల యమదండమువలె ఈ భుజము పడును గాక.'

ఇఁక మోహము.—

౧౭౮. భీతి దుఃఖము సంభ్రమము అతిచింత వీనిచేతఁ గలిగెడి విచిత్తత మోహ మనఁబడును; అది మూర్ఛ అజ్ఞానము పాటు సుడియుట చూపులేమి ఇత్యాదులం జేయునది. ఉదా.—

77. 'పట్టరాని దుఃఖమువలన జనించినదై ఇంద్రియముల వ్యాపారమును స్తంభింపఁ జేసినట్టి మూర్ఛచేత ముహూర్తము భర్తృదుఃఖమును మఱచినదై రతీదేవి ఉపకృతయుంబోలె నయ్యెను.'

ఇఁక విబోధము.—

౧౭౯. నిద్రం దొలఁగించు కారణములచే చేతన వచ్చుట విబోధ మనఁబడును: ఆవులింతలు ఒడలు విఱుచుకొనుట కన్నులు దెఱచుట అవయవములం జూచుకొనుటయు దానివలనం గలుగును. ఉదా.—

78. 'జవ్వనులు దీర్ఘ సురతమువలని బడలికచేత సుఖనిద్రం జెందినవారైన ప్రియులకు పిమ్మట నిద్రించియు ముందే మేలుకొన్నవారై బిగువైన భుజచక్ర పరిరంభమునకు భంగము గలిగెడునని ఒడలిం గదలింపక యున్నారు.'

ఇఁక స్వప్నము.—

౧౮౦. నిద్రలోనున్నవాని విషయానుభవము స్వప్న మనంబడును: అది కోపము త్రొట్రుపాటు భయము గ్లాని సుఖము దుఃఖము ఇత్యాదులంజేయును.

ఉదా.—

---

76 ప్రణయసఖీసలీలపరిహాసరసాధిగతై
ర్లలితశిరీషపుష్పహననైరపి తామ్యతి యత్
వపుషి వధాయ తత్ర తవ శస్త్ర ముపక్షిపతః
పతతు శిరస్యకాండయమదండ ఇవైష భుజః. [మాలతీ.

77. తీవ్రాభిషంగప్రభవేణ వృత్తిం మోహేన సంస్తంభయతేంద్రియాణాం
అజ్ఞాతభర్తృవ్యసనా ముహూర్తం కృతోపకారేవ రతిర్బభూవ. [కుమా.

78. చిరరతిపరిఖేదప్రాప్తనిద్రాసుఖానాం
చరమమపి శయిత్వా పూర్వమేవ ప్రబుద్ధాః
అపరిచలితగాత్రాః కుర్వతే న ప్రియాణా
మశిథిలభుజచక్రాశ్లేషభేదం తరుణ్యః. [మాఘ.

79 'ఎట్టకేలకు స్వప్న సందర్శనములయందు దొరికినట్టి నిన్ను నిర్దయముగా కౌఁగిలించుటకై భుజములను నేను మింటివైపు చాఁపుటను పలుమాఱు చూచుచున్న స్థలీదేవతల యశ్రుబిందువులు ముత్తెములంత దొడ్డవి చెట్ల చిగుళ్ళయందు పడక మానవు.'

ఇఁక అపస్మారము.—

౧౮౧. గ్రహాదుల యావేశనాదులవలన మనస్సు చెదరిపోవుట అపస్మార మనంబడును. అందుల కార్యములు నేలం గూలుట వణఁకు పెనుజెమట నోట నురుగు చొంగ లోనగునవి. ఉదా.—

80. 'భూమిని ఆలింగించి బిగ్గరగా మ్రోయుచు (గోలయిడుచు) చంచలములగు బాహువులం బోని పెద్దయలలు కలిగి నురుగులఁ గ్రక్కుచున్న నదీభర్తను అతఁడు అపస్మారినిఁగా శంకించెను.'

ఇఁక గర్వము.—

౧౮౨. గర్వ మనఁగా ప్రభావము సిరి విద్య సత్కులత్వము ఇత్యాదుల వలనం గలుగు మదము. దీని కార్యములు తిరస్కరించుట ఒయ్యారముతో ఒడలిం జూపుకొనుట అవినయము ఇత్యాదులు.

అందు శౌర్య గర్వమునకు ఉదా.—

81 'నేను కైదువుం బూనియుండఁగా ఇతరాయుధములతో పని యేమి? నా యస్త్రముచే నొకటి సిద్ధము గాదేని అది మఱి దేనికి సాధ్యమగును?'

ఇఁక మరణము.—

౧౮౩. శరాదులచే జీవత్యాగము మరణ మనఁబడును, అది దేహపాతాదులం గావించును. ఉదా.—

---

79. మా మాకాశ ప్రణిహిత భుజం నిర్దయాశ్లేష హేతో
ర్లబ్ధాయా స్తే కథ మపి మయా స్వప్న సన్దర్శనేషు
పశ్యన్తీనాం న ఖలు బహుశో న స్థలీదేవతానాం
ముక్తాస్థూలా స్తరుకిసలయే ష్వశ్రులేశాః పతన్తి. [మేఘ.

80. ఆశ్లిష్టభూమిం రసితార ముచ్చై ర్లోల ద్భుజాకార బృహ త్తరఙ్గం
ఫేనాయమానం పతి మాపగానా మ సావపస్మారిణ మాశశఙ్కే. [మాఘ.

81. ధృతాయుధో యావ దహం తావ దన్యైః కి మాయుధైః?
యద్వా న సిద్ధ మస్త్రేణ మమ త త్కేన సేత్స్యతి? [వేణీ.

82. 'ఆనిశాచరి దుస్సహమయిన రామమన్మథుని బాణముచేత హృదయంబున తాడితయై గంధము గల రక్తచందనమునం బోలుచు జీవితేశుని (యముని, ప్రాణ దయితుని) యింటికిం బోయెను.'

ఇంక ఆలస్యము.—

౧౮౪. శ్రమము గర్భము లోనగు కారణములవలన కలిగెడి జడత ఆలస్య మనం బడును; ఆవులింతలు కూర్చుండియే యుండుట ఇత్యాదులు దాని కార్యములు.

ఉదా.—

83. 'గర్భభరాలస బాల శరీరమును మునుపటివలె కైసేసికొనదు; సఖితో మును పటివలె భాషింపదు; కూర్చుండి మాటిమాటికి ఆవులించును.'

ఇంక అమర్షము.—

౧౮౫. నింద ఆక్షేపము అవమానము ఇత్యాదులవలనం గలిగిన పగ అమర్ష మనం బడును. ఇది నేత్రరాగము శిరఃకంపము బొమముడి బెదరింపులు ఇత్యాదులం గావించును. ఉదా.—

84. 'పూజ్యుల రయిన మీమాట విననందులకు ప్రాయశ్చిత్తము చేసికొందును. అంతియకాని శస్త్రగ్రహణ మహావ్రతమునకు కళంకము దెచ్చుకోను.'

ఇంక నిద్ర.—

౧౮౬. బడలిక కైపు ఇత్యాదులచేత మనస్సు ముణుఁచుకొనిపోవుట నిద్ర; అది ఆవులింతలు కన్నులు మూఁతపడుట ఉచ్ఛ్వాసము ఒడలు విఱుపు ఇత్యాదులకు కారణము. ఉదా.—

85. 'మాట అర్థము కలదిగాను అర్థము లేనిదిగాను అవ్యక్తాక్షరమునుంగాను పలుకుచు నిద్రచే అర్ధ నిమీలితాక్షియై ఆతన్వి నా హృదయములో చిత్తరువు వ్రాసినట్లు నిలయుచున్నది.'

---

82. రామమన్మథశరేణ తాడితా దుఃసహేన హృదయే నిశాచరీ
గన్ధవద్రుధిరచన్దనోక్షితా జీవితేశవసతిం జగామ సా. [రఘు.

83. న తథా భూషయత్యఙ్గం, న తథా భాషతే సఖీం,
జృమ్భతే ముహు రాసీనా బాలా గర్భభరాలసా.

84. ప్రాయశ్చిత్తం చరిష్యామి పూజానాం వో వ్యతిక్రమాత్,
న త్వేవం దూషయిష్యామి శస్త్రగ్రహమహావ్రతం. [వీరచరిత.

85. సార్థకానర్థకపదం బ్రువతీ మన్థరాక్షరం
నిద్రార్ధమీలితాక్షీ సా లిఖితే వాస్తి మే హృది.

ఇఁక అవహిత్థ.—

౧౮౩. భయ గౌరవ లజ్జాదులవలన హర్షాద్యాకారమును దాఁచుట అవహిత్థ; అది వేఱు వ్యాపారమందు సక్తిని వేఱు భావముగా భాషించుట చూచుట లోనగు వానిం గలిగించును. ఉదా.—

౮౬. 'దేవర్షి (నారదుఁడు) ఇట్లు పలుకుచుండఁగా పార్వతి తండ్రి పజ్జను క్రిందు చూచుచు లీలాతామరసముయొక్క రేకులను లెక్కించుచుండెను'

ఇఁక ఔత్సుక్యము.—

౧౮౪. ఇష్టము సమకూడుటకు కాలవిలంబము నోర్వమి ఔత్సుక్యము; చిత్తతాపము త్వర దీర్ఘనిశ్వాసములు ఇత్యాదులం జేయును.

ఉదా.—'నాకన్నెతీకమును' ఇత్యాది—(౨)

ఇచ్చోట కావ్యప్రకాశకారుఁడు రసమునకు ప్రాధాన్య మని యేమి చెప్పినాఁడో అది రసనధర్మయోగము కలిమిం జేసి వ్యభిచారి భావమునకు సయితము రస శబ్ద వాచ్యత్వముచేత గతార్థమని తలంపవలసినది. ఇఁక ఉన్మాదము.—

౧౮౫. కామ శోక భయాదులవలన చిత్త సమ్మోహము ఉన్మాద మనఁబడును: అది అస్థాన హాసము రుదిత గీత ప్రలపనాదులం గావించును.

ఉదా.—మదీయము.—

౮౭. 'అన్నా తుమ్మెదా, నీవు ఎల్లెడలం ద్రిమ్మరుచు నా ప్రాణాధిక ప్రియతమను కంటివా?' [ఝుంకారము ననుభవించి ఆనందముతో] ('ఓమ్') ఔను చూచితి ననియెదవా? సఖుఁడా, నాకు తటాలునం జెప్పుము,—ఏమేమిచేయ దొరంకొనుచున్నదో ఎట నున్నదో ఈ తరుణి ఎట్టిదో.'

ఇఁక శంక.—

86. ఏవం వాదిని దేవర్షౌ పార్శ్వే పితు రధోముఖీ
లీలా కమల పత్రాణి గణయామాస పార్వతీ. [కుమార.

87. భ్రాత, ర్ద్విరేఫ, భవతా సమన్తా
త్ప్రాణాధికా ప్రియతమా మమ వీక్షితా కిం?
(ఝఙ్కార మనుభూయ సానన్దం)
బ్రూషే కి మోమితి? సఖే, కథయాశు తన్మే
కిం కిం వ్యవస్యతి, కుతోఽస్తి చ, కీదృశీయం.

౧౮౦. పరుల క్రౌర్యము తన దోషము ఇత్యాదులవలన చెఱుపు గలుగునని ఊహించుట శంక; వైవర్ణ్యమును కంపమును వైస్వర్యమును ప్రక్కలం జూచుటను నోరెండుటను కలిగించును ఉదా.— మదీయము.

౮౮. 'వేగుతటిని ఈ కృశాంగి ప్రాణేశుఁడు గోళ్ళు గ్రుచ్చిన యంగకములయందు వెఱగొన్నదై చాలసేపు చందనము పూయును; దంతపుఁగాటులంబడసిన మోవికి మాటిమాటికిని లత్తుకను ఇడును; భయపడుచు చుట్టురా చూపులను సాగించుచున్నది.'

ఇఁక స్మృతి.—

౧౮౧. సదృశజ్ఞాన చింతాదులవలన పూర్వానుభూతార్థ విషయక జ్ఞానము స్మృతి యనఁబడును: అది బొమలు నిక్కించుట లోనగు వానికిం గారణమగును.

ఉదా.—మదీయము.—

౮౯. 'సకపటముగా దేని కేనియో ఇంచుక చూపును నిగిడ్చియున్న నేను ఓరగా నిగిడ్చిన కనీనికతోడి తన నేత్రములకు ఇంచుక తిగులఁగా ఆ కలువకంటి తన్నుఁగని ఎలనగవు పూనిన సఖిని కాంచి లజ్జచే వాంచిన నెమ్మొగమును మాటికిని లేనవ్వు వహించిన దానిని స్మరించుచున్నాను.'

ఇఁకను మతి.—

౧౮౨. నీతిశాస్త్రానుసరణము లోనగువానిచే అర్థమును నిర్ధారించుకొనుట మతి; మందహాసము ధైర్యము సంతోషము గౌరవంబును దానం గలుగును.

ఉదా.—

౯౦. 'సందియము లేదు. ఈ తరుణి క్షత్త్రియుఁడు వివాహమాడఁ గూడినదే

---

88. ప్రాణేశేన ప్రహిత నఖరే ష్వఙ్గకేషు క్షపాన్తే
జాతాతఙ్కా రచయతి చిరం చన్దనాలేపనాని;
ధత్తే లాక్షా మసకృ దధరే దత్త దన్తావఘాతే;
క్షామాఙ్గీయం చకిత మభిత శ్చక్షుషీ నిక్షిపన్తీ. [కవి·

89. మయి సకపటం కిఞ్చి త్క్వాపి ప్రణీత విలోచనే
కి మపి నయనం ప్రాప్తే తిర్య గ్విజృమ్భిత తారకం
స్మిత ముపగతా మాలీం దృష్ట్వా సలజ్జ మవాఞ్చితం
కువలయదృశః స్మేరం స్మేరం స్మరామి త దాననం. [కవి.

90. అసంశయం క్షత్త్రపరిగ్రహక్షమా, యదార్య మస్యా మభిలాషి మే మనః,

అందులకు అర్యమయిన వామనన్ను అభిలషించుటయే తాత్పర్యము, సజ్జనులకు సందేహగ్రస్త విషయములందు తమ యంతఃకరణప్రవృత్తియే ప్రమాణము గదా.'

ఇఁక వ్యాధి.—

౧౯౩. వ్యాధి వాతామలవలన జనించు జ్వరాది వట్టి నేలఁ బరుండనిచ్చు కుదుపు లోనగువానిం జేయును.

అది దాహమయ మైన భూమిీచ్ఛాదులు. శైత్యమయ మైన కుదుపు లోనగునవి. ఉదాహరణము స్పష్టము.

ఇఁక త్రాసము.—

౧౯౪. పిడుగులు మెఱుపులు కొఱవులురాలుట లోనగు కారణముల వలన త్రాసము కలుగును, అది కంపాదులను గలిగించును. ఉదా.—

91. 'దూటుచున్న మీలు తొడలనుం బొడుచుఁగా సురాంగనలు త్రాసచంచల వీక్షణలై కేలుఁజివుర్పను విసరుచు సఖీజనమునకు సయితము దర్శనీయలైరి.'

ఇఁక వ్రీడ.—

౧౯౫. దురాచారమువలన వదన నమ నాదులం జేయునట్టిది మన స్సంకోచము వ్రీడ. ఉదా.—'సకపటముగా దేనికేసియో' (౧౯౧)

ఇఁక హర్షము.—

౧౯౬. ఇష్టప్రాప్తివలన మనఃప్రసాదము అశ్రుగద్గదాదికరము హర్షము.

ఉదా.—

92 'దరిద్రుఁడు నిధి కంఠ ముఖముంబోలె చిరకాలమునకు పుత్త్రుని ముఖమును జూచి తండ్రి చంద్రోదయముచేత పొంగిన సముద్రునివలె తన శరీరమందు సంతోషముచేత ఇముడలేక పోయెను.'

ఇఁక అసూయ.—

౧౯౭. ఏపుచేతను ఒరులగుణములను బుద్ధిని ఓర్వలేమి అసూయ. అది దోషోద్ఘోషణమును బొమముడిని తిరస్కారమును క్రోధ చిహ్నములనుం జేయును.

---

సతాం హి సన్దేహపదేషువస్తుషు ప్రమాణ మన్తఃకరణప్రవృత్తయః [శాకుం.

91. పరిస్ఫురన్మీన విఘట్టితోరవః సురాఙ్గనా స్త్రాస విలోల దృష్టయః ఉపాయయుః కమ్పిత పాణి పల్లవాః సఖీజన స్యాపి విలోకనీయతాం. [మాఘ.

92. సమీక్ష్య పుత్త్రస్య చిరా త్పితా ముఖం నిధాన కుమ్భస్య యథైవ దుర్గతః ముదా శరీరే ప్రబభూవ నాత్మనః పయోధి రిన్దూదయ మూర్ఛితో యథా.

93. 'అనంతరము ఆసభయందు ధర్మరాజుచే శ్రీకృష్ణునికి చేయఁబడిన గౌరవమును చేదిరాజు (శిశుపాలుఁడు) సహింపనేరఁడాయెను. ఏలన మానవంతుల మనస్సు పరుల వృద్ధియందు మత్సరము వహించును.'

ఇఁక విషాదము.—

౧౯౦. ఉపాయము లేమిచే సత్త్వము క్షయించుట విషాదము; అది నిశ్వాసోచ్ఛ్వాసములను హృత్తాపమును సహాయాన్వేషణాదికమునుం గావించును.

ఉదా.—మదీయము.—

94. 'సఖీ, కుటిల సాంద్రమయిన కేశకలాపముచేత పన్నఁబడిన యీ నీలవేణి నాహృదయమును ఇనుపగుదియవోలె చీల్చుచున్నది, నల్లత్రాచువోలె కఱచుచున్నది.'

ఇఁక ధృతి.—

౧౯౧. జ్ఞానముచేతను అభీష్టాగమనముచేతను కోర్కి తీఱుట ధృతి; దానివలన తృప్తి వచనోల్లాసము హాసముతోడి ప్రతిభాదికమును కలుగును.

ఉదా.—మదీయము.—

95. 'పేదలను పీడించి స్వజనముతో కలహము చేసి దుర్భరములును చిరకాలమనుభవింపఁబడునవియు నగు నాముష్మిక యాతనలను బొత్తిగా ఆలోచింపక దేనికొఱకు ధన సముచ్చయములను పోగుచేసితినో ఆ యీతనువు ఇప్పుడు నివ్వరిదోసిటిమాత్రముతో నైనను కృతార్థ మగుచున్నది.'

ఇఁక చపలత.—

---

93. అథ తత్ర పాణ్డుతనయేన సదసి విహితం మధుద్విషః
మాన మసహత న చేదిపతిః, పర వృద్ధి మత్సరి మనో హి మానినాం. [మాఘ,

94. ఏసా కుడిల ఘణేణ చిఉర కడాపేణ తుహ ణిబద్ధా వేణీ
మహ సహి దారఇ డంసఇ ఆఅస జట్ఠివ్వ కాలఉర ఇవ్వ హిఅఅం
[ఛా.] ఏషా కుటిల ఘనేన చికుర కలాపేన తవ నిబద్ధా వేణీ
మమ సఖి దారయతి దంశతి ఆయసయష్టిరివ కాలోరగీవ హృదయం.

95. కృత్వా దీన నిపీడనాం, నిజజనే బద్ధ్వా వచో విగ్రహం,
నై వాలోచ్య గరీయసీ రపి చిరా యాముష్మికీ ర్యాతనాః,
ద్రవ్యౌఘాః పరిసఞ్చితాః ఖలు మయా యస్యాః కృతే సామ్ప్రతం
నీవా రాఞ్జలి నాపి కేవల మహో సేయం కృతార్థా తనుః!

౨౦౦. మాత్సర్య ద్వేష రాగాదులవలన వికారము లేమి చాపల్య మనఁబడును; దాని కార్యములు దూషణము, పరుష వచనములు స్వచ్ఛందాచరణము లోనగునవి.

ఉదా.—

౯౬. 'ఓభృంగమా, ఉపమర్దసహము లయిన యితర పుష్పలతలందు నీ మనమును సాభిలాషమును వినోద మొందింపుము; రజస్సు పుట్టనిదానిని నవమాలిక యొక్క లేఁత మొగ్గను అకాలములో వ్యర్థముగా నిర్బంధించెద వేల?'

ఇఁక గ్లాని.—

౨౦౧. గ్లాని రత్యాయాస మనస్తాప క్షుత్పిపాసాదులవలన జనించును, నిష్ప్రాణత వణఁకు కార్యానుత్సాహము ఇత్యాదులం గలిగించును. ఉదా.—

౯౭. 'హృదయ కుసుమమును ఎండఁగొట్టునట్టి దారుణ దీర్ఘ శోకము తొడిమ నుండి త్రెంపిన కిసలయమువలె ముగ్ధ మయిన యీమె శరీరమును పరిపాండుకృశమును శరత్కాలపు టెండ మొగలిపూవుయొక్క లోరేకునుంబోలె వాడ్చుచున్నది.'

ఇఁక చింత —

౨౦౨. హితము చేకూరమిచేత ధ్యానము చింత యనంబడును; శూన్య హృదయతను నిట్టూర్పులను తాపమునుం గావించును.

ఉదా.—మదీయము.—

౯౮. 'ఓ సుముఖి, కరకమలమందు ముఖమును వాల్చి, వికసించిన కమలముతో వైరిని చంద్రుని కూర్చుచు, హృదయమందు ఏమి తలపోయుచున్నావు?'

---

96. అన్యాసు తావ దుపమర్ద సహాసు భృఙ్గ,
లోలం వినోదయ మనః సుమనోలతాసు;
ముగ్ధా మజాతరజసం కలికా మకాలే
వ్యర్థం కదర్థయసి కిం నవమాలికాయాః? [వికటనితంబ.

97. కిసలయ మివ ముగ్ధం బన్ధనా ద్విప్రలూనం
హృదయ కమల శోషీ దారుణో దీర్ఘ శోకః
గ్లపయతి పరిపాణ్డు క్షామ మస్యాః శరీరం
శరదిజ ఇవ ఘర్మః కేతకీ గర్భపత్రం. [ఉత్తరరామ.

98. కమలేణ విఅసిఏణ సంజోఏంతీ విరోహిణం ససిబింబం
కరఅల పల్లత్థ ముహీ కిం చిన్తసి సుముహి అంతరాహిఅ హిఆఅ? [కవి.

ఇఁక వితర్కము —

౨౦౩. వితర్కము సందేహమువలని విచారము, భ్రూశిరోంగుళులను నర్తింపఁ జేయును.

ఉదా.—'ప్రియ యౌవతే యేని' (౧౨౧)

ఈ చెప్పఁబడినవి ముప్పదిమూఁడును వ్యభిచారి భేదము లని చెప్పినాఁడు గదా ఆ చెప్పుట ఉపలక్షణ మని చెప్పుచున్నాఁడు.

౨౦౪. ఇత్యాదులు అనియతరసమందు వ్యభిచారు లగును.

అందుల వివరము - శృంగారమందు తెంపు లేక కూడనుండుట వలన రతియే స్థాయి శబ్ద వాచ్యము; హాస్య మన్నదో నడుమ పుట్టునది గావున వ్యభిచారి లక్షణము కలిమిచే వ్యభిచారియే. దానిని చెప్పియున్నారు. 'రసావస్థను పొందెడి భావము స్థాయితను పొందును' అని.

మఱి ఏస్థాయి యేరసమందు సంచారి యగునో చెప్పుచున్నాఁడు.—

౨౦౫. శృంగార వీరములందు హాసము, వీరమందు క్రోధము, శాంతమందు జుగుప్సయు వ్యభిచారు లని చెప్పఁబడినవి. ఇట్లు ఇతరమును భావిత బుదులు ఊహించుకొనవలయును.

ఇఁక స్థాయిభావము.—

౨౦౬. దేనిని విరుద్ధములు గాని అవిరుద్ధములు గాని మఱుచుటకు సమర్థములు కావో ఆస్వాద మను నంకురమునకు దుంపయయిన యా భావము స్థాయి యని యంగీకృతము.

ఇట్లు చెప్పియున్నారు.

'పరమందు దారముంబోలె ఇతరభావములతోఁ గూడఁ బోవునది, వానిచే మఱుపఁబడదు, పైగా పోషింపఁబడును.'

వాని భేదములం జెప్పుచున్నాఁడు.—

౨౦౭. రతి హాసము శోకము క్రోధము ఉత్సాహము భయము జుగుప్స విస్మయము అని ఎనిమిది చెప్పఁబడినవి; శమంబును చెప్పఁబడినది.

---

[ఛాయా.] కమలేన వికాసితేన సంయోజయన్తీ విరోధినం శశిబిమ్బం,
కరతల పర్యస్తముఖీ, కిం చిన్తయసి సుముఖి, అన్తరాహిత హృదయా ?

౨౦౮. మనోనుకూల మయిన యర్థంబున మనస్సు ఆసక్తిం జెందుట రతి; వాగాది వైకృతములచేత చిత్తవికాసము హాస్యము; ఇష్టనాశాదులచేత మనస్సు వశము తప్పుట శోక మనఁబడును; ప్రతికూలముల విషయమై తీక్ష్ణత జ్వలించుట క్రోధము; కార్యములం దొడంగుటయందు స్థిరతర సంరంభము ఉత్సాహ మనఁబడును; రౌద్ర శక్తిచేత పుట్టింపఁబడినది చిత్త వైక్లబ్యమును గావించునట్టిది భయము; దోష దర్శ నాదులచేత గలిగిన యేవ విస్మయముం బుట్టించునట్టిది జుగుప్స; లోక మర్యాద నతిక్రమించిన నానాపదార్థములను గూర్చిన చిత్తము విస్తరణము విస్మయమనఁబడును; శమ మనఁగా కోర్కి లేని దశయందు ఆత్మ విశ్రామమువలనం గలుగు సుఖము.

ఉదా.—మాలతీమాధవమున రతి, లటక మేళకమున హాసము, రామాయణమున శోకము, మహాభారతమున శమము. ఇట్లే ఇతర స్థలములందును. ఇవి తమ నడుమ ఉత్పద్యమానములైనవి యాయా విరుద్ధావిరుద్ధ భావములచే తెంపుం జెందనివై పైగా పోషణనే చెందుచున్నవిగా సహృదయులకు అనుభవ సిద్ధములు గదా.

మఱియు.—

౨౦౯. నా నాభినయ సంబంధము లయిన రసములను నెలకొల్పుటచేత ఈ స్థాయి సంచారి సాత్త్వికములు భావము లనంబడుచున్నవి.

ఇట్లు చెప్పినారు.—'సుఖ దుఃఖాది భావములచేత రసత్వమును కలిగించుట భావము' అని.

ఇఁక రసముయొక్క భేదములం జెప్పుచున్నాఁడు.—

౨౧౦. శృంగార హాస్య కరుణ రౌద్ర వీర భయానక బీభత్సాద్భుతములు అని యెనిమిది రసములు, అట్లే శాంతమును చెప్పఁబడినది.

ఇఁక శృంగారము.—

౨౧౧. శృంగ మనఁగా మన్మ థోద్భేదము, దాని రాకచేఁ బుట్టునది, ఉత్తమ ప్రకృతి ప్రాయము, రసము శృంగార మనఁబడును; ఇందులకు పరోఢయు అననురాగిణి యగు వేశ్యయును గాక (కడమ) నాయికలును దక్షిణాదులగు నాయకు

లును ఆలంబనములు; చంద్రుఁడు చందనము తుమ్మెదల రుతము లోనగునవి ఉద్దీపనము లనఁబడును; భ్రూవిక్షేప కటాక్షాదికము అనుభావముగాఁ జెప్పఁబడినది; ఔగ్ర్యము మరణము ఆలస్యము జుగుప్సయుం గాక కడమ వ్యభిచారులు దీనికిం జెప్పఁబడినవి; స్థాయిభావము రతి; ఇది శ్యామవర్ణము; దీని దైవతము విష్ణువు.

ఉదా.__ 'పడుకటింట ఎవ్వరును?' ఇత్యాది (3); ఇట ఉక్తస్వరూపుఁడు పతియు ఉక్తస్వరూప బాలయు ఆలంబన విభావములు; శూన్యమయిన పడుకటిల్లు ఉద్దీపన విభావము; చుంబన మనుభావము; లజ్జాహాసములు వ్యభిచారులు: వీనిచేత అభివ్యక్తమై సహృదయవిషయమైనరతిభావము శృంగార రసరూపతం బొందును. దాని భేదములం జెప్పుచున్నాఁడు.

౨౧౨. విప్రలంభము సంభోగము నని యిది యిరుదెఱంగు లగును. అందు.

౨౧౩. ఎందు రతి ప్రకృష్టమై అభీష్టముం బొందకయున్నదో అది విప్రలంభము.

అభీష్ట మనఁగా నాయకునిఁ గాని నాయికనుఁ గాని.

౨౧౪. అది పూర్వరాగ మాన ప్రవాస కరుణాత్మకమై నలువగ లగును.

౨౧౫. వినుటవలనఁ గాని కనుటవలనఁగాని అన్యోన్య సంరూఢ రాగులగు నిరువురకు (స్త్రీ పురుషులకు) అప్రాప్తియందు దశావిశేషము ఏదో అది పూర్వరాగ మనఁబడును. అందు వినుట దూత వంది సఖీ ముఖమున నగును; ఇంద్రజాలమందును చిత్తరువునందును ప్రత్యక్షముగాను, స్వప్నమందును కనుట యగును; ఇందు కామదశలు పది; ఏవన,- అభిలాషము చింత స్మృతి గుణకథనము ఉద్వేగము ప్రలాపము ఉన్మాదము వ్యాధి జడత మృతియు: అభిలాష మనఁగా కోరిక; చింత ప్రాప్త్యుపాయాదులను అరయుట; ఉన్మాదము చేతనాచేతనములయందు పైతము అపరిచ్ఛేదము (విశేష నిర్ధారణము లేమి); మనస్సు మిక్కిలి సుడివడుటచేత విషయము లేని మాట ప్రలాపము; మఱి

దీర్ఘ నిశ్వాసపాండుతా కృశతాదులు వ్యాధి; జడత యనఁగా అంగములు చేష్టలు దక్కుట, అట్లే మనస్సు (వ్యాపారము దక్కుటయు.)

కడమ స్పష్టము—క్రమముగా నుదాహరణములు :—

99. 'ఏచేష్టలను కోరికచే కల్పించుకొన్నమాత్రాన అంతఃకరణమునకు క్షణములో బయటికరణముల వ్యాపారమును ఆఁపివైచునదైన లయము ఆనంద భూయిష్ఠము కలుగునో ప్రేమదోలంకునవియు ప్రణయము పుట్టించునవియు పరిచయమువలన గాటంపు రాగోదయము వెలయించునవియు స్వభావ మధురంబులును అగునవి ముగ్ధాక్షియొక్క యాచేష్టలు నాయందు కలుగునుగాక.'

ఇట మాలతీ సాక్షాద్దర్శనముచేత మాధవునికిం గలిగిన యభిలాషము.

100. 'మదనుని సాక్షాల్లక్ష్మిని ఆకురంగాక్షిని ఎట్లు ఈక్షింతునో అని చింతావలుఁడై కాంతుఁడు రేయెల్ల నిద్రం బొందఁడాయెను.'

ఇచట ఒకానొక నాయికం గూర్చి ఇంద్రజాల దర్శనముచేత ప్రరూఢ రాగుఁడైన నాయకుని చింత. వక్ష్యమాణము మదీయము.- 'సకపటముగా దేనికేసి' ఇత్యాదియందు (౧౯౧) నాయకుని స్మృతి. 'నేత్రములు కాటుక పిట్టలను' (౧౦౧) ఇత్యాదియందు గుణకథనము. 'నిట్టూర్పులు పుచ్చును' (౧౮౪) ఇత్యాదియందు ఉద్వేగము.

101. 'రాత్రులందు మూఁడవ భాగము మిగిలియుండఁగా ఈమె క్షణముసేపు కన్ను మూసినదై తటాలున 'నీలకంఠుఁడా, ఎట కేఁగెదవు?' అని లక్ష్యము [శ్రోత]

---

99. ప్రేమార్ద్రాః ప్రణయ స్పృశః పరిచయా దుద్గాఢ రాగోదయా
స్తా స్తా ముగ్ధదృశో నిసర్గ మధురా శ్చేష్టా భవేయు ర్మయి
యా స్వన్తఃకరణస్య బాహ్యకరణ వ్యాపార రోధీ క్షణా
దాశంసా పరికల్పితా స్వపి భవ త్యానన్దసాన్ద్రో లయః. [మాలతీ.

100. కథమీక్షే కురఙ్గాక్షీం సాక్షాల్లక్ష్మీం మనోభువః
ఇతి చిన్తాకులః కాన్తో నిద్రాం నైతి నిశీథినీం.

101. త్రిభాగశేషాసు నిశాసు చ క్షణం నిమీల్య నేత్రే సహసా వ్యబుద్ధ్యత
క్వ నీలకణ్ఠ వ్రజసీ త్యలక్ష్యవా గసత్యకణ్ఠార్పిత బాహుబన్ధనా. [కుమార.

లేకయే మాట పలికి, లేని కంఠమందు తన బాహుబంధనము నర్పించి, మేల్కొనును.'

ఇందు ప్రలాపము. 'అన్నా తుమ్మెదా' (౧౮౯) ఇత్యాది యందు ఉన్మాదము.

**102.** 'సఖీ, పాలిన కృశించిన నీ ముఖము సరసమయిన హృదయము అలసమైన వపువును నీ హృదయములోని కుదురని కఠిన రోగమును తెలుపుచున్నవి.'

ఇందు వ్యాధి —

**103.** 'తామరాకుల సెజ్జయందు దేహ మంతయు బొత్తిగా కదలక యున్నది. నిడుద నిట్టూర్పుల యీ పెల్లిదము మాత్రము బ్రతికియున్నదని తెలుపుచున్నది.'

ఇట జడత ; ఇది మదీయము.

౨౧౬. రస విచ్ఛేద కారణ మగుటంబట్టి మరణమును వర్ణింపనే వర్ణింపరు; సంభవించెడు నవియేని మనస్సున కోరఁబడినట్లనియు చెప్పవచ్చును; ప్రత్యుజ్జీవనము సమీపముననే కలుగునేని మరణముం గూడ వర్ణింతురు.

**104.** అందు తొలిదానికి ఉదా:—'ఆతన్వి వికసించిన నల్లవావిలిం గనుటచే ప్రాణములు పోఁదొడంగఁగా ఎట్టకేలకు వానిని నిలుపుకొనఁ గలిగినది, మఱి యిప్పుడు కోర్కె తీఱఁదను వీని ఆదినురాలు ఏమయిపోవునో ఎఱుంగ లేకున్నాను.'

---

102. పాండు క్షామం వదనం హృదయం సరసం త వాలసం చ వపుః
ఆవేదయతి నితాన్తం క్షేత్రియ రోగం సఖి హృదన్తః.

103. బిసిణీ అల సఅణీఏ ణిహిఅం సవ్వం సుణిచ్చలం అంగం
దీహో ణీసాసహరో ఏసో సాహేఇ జీఅఇ త్తి పరం
[ఛా] బిసినీదళ శయనీయే నిహితం సర్వం సునిశ్చలం అఙ్గం
దీర్ఘో నిశ్వాస భర ఏవ సాధయతి జీవ తీతి పరం. [కవి.

104. శేఫాలికాం విదలితా మవలోక్య తన్వీ
ప్రాణాన్కథఞ్చి దపి ధారయితుం ప్రభూతా,
ఆకర్ణ్య సమ్ప్రతి రుతం చరణాయుధానాం
కిం వా భవిష్యతి న వేద్మి తపస్వినీ సా. [కవి.

105. 'రెండవదానికి ఉదా:— 'తుమ్మెదలు ఝుంకార కోలాహలములతో దిక్కులను పూరించును గాక; చందన వన సంజాతమైన వాయువు కూడ మెల్ల మెల్లఁగా వీతెంచును గాక; మద మెక్కినవై పెంపుడు కోయిలలు మావి శిఖరమందు పంచమ స్వరమును పలుకును గాక; ఇనుమువలె కఠినములైన యీ ప్రాణములు వడిగా పోవును గాక పోవును గాక.'

ఈ రెండును మదీయములు.

మూఁడవదానికి ఉదా.—కాదంబరిలో మహాశ్వేతా పుండరీక వృత్తాంతమందు. ఈ ప్రకారము కరుణ విప్రలంభ విషయమని పిమ్మట చెప్పెదము.

కొందఱు మఱి.—'తొలుత చక్షుఃప్రీతి, పిమ్మట చిత్తాసంగము, తర్వాత సంకల్పము, నిద్రాచ్ఛేదము, కార్శ్యము, విషయ నివృత్తి, లజ్జానాశము, ఉన్మాదము, మూర్ఛ, మృతి, అను నీ పదియు స్మరదశలు' అని చెప్పుదురు. మఱి యందును,—

౨౧౭. ఆదిలో స్త్రీకి రాగమును చెప్పవలసినది, పిమ్మట స్త్రీయింగితములచేత పురుషునికి (చెప్పవలసినది).

ఇంగితములు ఉక్తములు. ఉదా.—రత్నావళియందు సాగరికా వత్సరాజులకు. ఆదిలో పురుష రాగము సంభవించుటయు సిద్ధమే. అయినను ఇట్లు (స్త్రీకి ముందు చెప్పుట) హృదయంగమ మగును.

౨౧౮. మఱియు, నీలి కుసుంభము మంజిష్ఠ అని పూర్వరాగము మూఁడు విధములు.

అందు.—

౨౧౯. ఏ ప్రేమ ఎక్కువగా శోభిల్లదో, మనోగతమై వదలిపోవో, అది నీలీ రాగమని పేర్కొనంబడును; ఉదా.—శ్రీరామ సీతలరాగము. ఏది పోదో [పోవునో?] శోభించునో దానిని కుసుంభరాగ మందురు. ఏది పోదో అత్యంతముగా శోభించునో అది మంజిష్ఠారాగ మనంబడును.

ఇఁక మానము.—

---

105 రోలమ్బాః పరిపూరయన్తు హరితో ఝఙ్కార కోలాహలైః;
మన్దం మన్దముపైతు చన్దన వనీ జాతో నభస్వానపి;
మాద్యన్తః కలయన్తు చూతశిఖరే కేలీపికాః పఞ్చమం;
ప్రాణాః సత్వర మశ్మసార కఠినా గచ్ఛన్తు గచ్ఛన్త్వమీ. [కవి.

౨౧౯. మాన మనఁగా కోపము, అది ప్రణయమువలనను ఈర్ష్యవలనను సంజాత మగును; ప్రమోదము కడు దొడ్డదిగా నున్నను ఇరువురకును ప్రేమయొక్క కుటిలగామిత్వమువలన ఏకోపము కారణము లేకయే జనించునో అది ప్రణయ మాన మగును.

ఇరువురకు అనఁగా నాయకునికి నాయికకును ఇరువురకును ప్రణయమానము వర్ణనీయము.

**106**. ఉదా:—అందు నాయకునికి—'మాయనిద్రపోవుచు కన్నులు మూసికొని యున్న యోసొబగుఁడా, చెక్కిటిని ముద్దుగొన్నంతలకు పులకలం బాల్చిన వాఁడా, నాకు చోటిమ్ము ఇఁక నెప్పుడు విలంబము సేయను.'

నాయికకు ఉదా.—కుమారసంభవములో సంధ్యావర్ణనావసరమునందు.

**107**. ఇరువురకు ఉదా.—'ప్రణయకుపితులై మానమున నేర్పరులై అవాస్తవపు నిద్రలోనుండి కదలక ఊపిరి బిగఁబట్టుకొని చెవియొగ్గి యున్న యిరువురలో గెలిచినవా రెవరు?'

అనునయ పర్యంతము ఓర్పు లేనియెడల ఇది విప్రలంభ భేదము కాదు, మఱే మన సంభోగసంచారి యనుపేరి భావ మగును.

**108**. ఉదా.—'బొమలను ముడిచినను చూపు ఎక్కుడు ఉత్కంఠతో చూచును; మాట మానుకొన్నను ఈ చెడు మొగము సస్మిత మగును; మనస్సున

---

106. అలిఅ పసుత్తఅ, ణిమీలిఅచ్ఛ, దేసు సుహఅ, మజ్ఝ ఓఆసం
గండ పరిఉంబణ పులఇఅంగ ణ ఉణో చిరాఇస్సం.
[ఛా.] అలీక ప్రసుప్తక నిమీలితాక్ష దేహి సుభగ మహ్య మవకాశం.
గణ్డ పరిచుమ్బన పులకితాఙ్గ, న పున శ్చిరయిష్యామి. [గాథాసప్తశతి.

107. పణఅ కువిఆణం దోణ్ణం వి అలిఅ సుత్తాణం మాణఇణ్ణాణం
ణిచ్చల ణిరుద్ధ ణీసాస దిణ్ణ అణ్ణాణం కో మల్లో?
[ఛా.] ప్రణయకుపితయో ర్ద్వయో ర ప్యలీకసుప్తయో ర్మాన విజ్ఞయోః
నిశ్చల నిరుద్ధ నిఃశ్వాస దత్త కర్ణయోః కో మల్లః? [గాథాసప్తశతి.

108. భ్రూభఙ్గే రచితేఽపి దృష్టి రధికం సోత్కణ్ఠ ముద్వీక్షతే;
రుద్ధాయా మపి వాచి సస్మిత మిదం దగ్ధాననం జాయతే;
కార్కశ్యం గమితేఽపి చేతసి తనూ రోమాఞ్చ మాలమ్బతే;
దృష్టే నిర్వహణం భవిష్యతి కథం మానస్య తస్మిన్ జనే? [అమరుక.

కర్కశత్వము నెలకొల్పుకొన్నను దేహము పులకలం దాల్చును; ఆ జనుని చూచి నప్పుడు మానమును నిర్వహింపుటయెట్లు.'

109. ఇది యొండొక ఉదా.—'ఒకశేజ్జయందు పరాఙ్ముఖత్వము వహించి ఒండొరులతో పలుకక ఉత్తలపడుచు, ఒకరొకరి హృదయమందును అనునయము ఉన్నను గౌరవము దక్కించుకొనుచు, ఉన్న దంపతులకు, మెల్లఁగా కడకంటి చూపుల ప్రసారముచే కన్నులు కలియఁగా హసించుచు హర్షమున ఒకరి కంఠము నొకరు కౌఁగిలించుకొనఁగా మానయుద్ధము భగ్నమాయెను.'

౨౨౦. పతియొక్క యన్యదయితాసంగము చూచినను ఊహించినను లేక విన్నను, స్త్రీలకు ఈర్ష్యామానము కలుగును; అందు ఊహ మూఁడువిధములు: నిద్రలోని పలవరింతలచేతను సంభోగచిహ్నములచేతను. గోత్రస్ఖలితము చేతను జనించును.

110. అందు చూచినందులకు ఉదా.—'దయితుఁడు సుముఖియొక్క కన్నుల నుండి పుష్పాడిని నోటి యూపిరితో తొలఁగించుచుండఁగా, దానికి ద్వేషిణియైన జవ్వనియొక్క కన్నులు రెండును కోప పరాగములచేత నిండిపోయినవి.'

111. సంభోగ చిహ్నములచేత ఊహించినందులకు ఉదా.—'మేని క్రొత్త గోటి నొక్కులను వలువచేత కప్పుచున్నావు, పలు గాట్లు గల మోవిని చేతితో కప్పు చున్నావు, ప్రతిదిక్కునకును అన్యస్త్రీ సంభోగమును చాటుచు పర్వుచున్న యీ నవపరిమళగంధమును దేనిచే వారింపనేర్తువు?'

ఇట్లు కడమవానికిని.

---

109. ఏకస్మిన్ శయనే పరాఙ్ముఖతయా వీతోత్తరం తామ్యతో-
రన్యోన్యస్య హృది స్థితేఽప్యనునయే సంరక్షతోర్గౌరవం,
దమ్పత్యోః శనకైరపాఙ్గవలనా న్మిశ్రీభవ చ్చక్షుషో-
ర్భగ్నో మానకలిః సహాస రభస వ్యాసక్త కణ్ఠగ్రహః. [అమరుక.

110. వినయతి సుదృశో దృశోః పరాగం, ప్రణయిని కౌసుమ మాననానిలేన,
తదహిత యువతే రభీక్ష్ణ మక్ష్ణో ర్ద్వయమపి రోష రజోభి రాపుపూరే.
[మాఘ.

111. నవ నఖ పద మఙ్గం గోపయ స్యంశుకేన,
స్థగయసి పున రోష్ఠం పాణినా దన్తదష్టం,
ప్రతిదిశ మపరస్త్రీ సఙ్గ శంసీ విసర్ప
న్నవపరిమళ గన్ధః కేన శక్యో వరీతుం? [మాఘ.

౨౨౧. మానమును భంజించుటకు పతి క్రమముగా సామము భేదము దానము నతి ఉపేక్ష రసాంతరము అను నా ఉపాయములను ప్రయోగింపవలయును. అందు సామ మనఁగా ప్రియవచనము; భేదము తత్సఖిని కైవసము చేసికొనుట; దానము భూషాదులను మిషగా ఇచ్చుట; పాదములం బ్రెల్లుట నతి; సామాదులు నెగ్గనప్పుడు ఒప్పరికించుట ఉపేక్ష యగును; సంభ్రమము త్రాసము హర్షము ఇత్యాదులవలన కోపము తొలంగుట రసాంతరము.

ఉదా. — 'కాంతుని ప్రియోక్తులను' ఇత్యాది (౧౧౮); ఇందు సామాదులు అయిదు సూచింపఁబడినవి. రసాంతర మూహించుకొనునది.

ఇఁక ప్రవాసము—

౨౨౨. ప్రవాస మనఁగా కార్యవశమున శాపమువలన సంభ్రమంబున వేఱువేఱు తావుల నుండుట. అందు దేహ వస్త్ర మాలిన్యము, ఏకవేణీధర మయిన శిరము, నిశ్వాసోచ్ఛ్వాస రుదితములు, నేల పైఁబడుట ఇత్యాదులు కలుగును. మఱియు—

౨౨౩. ప్రవాసమందు అవయవముల యసౌష్ఠవము, తాపము, పాండుత, కృశత, అరుచి, అధృతి, అనాలంబము, తన్మయము, ఉన్మాదము, మూర్ఛ, మృతియు నని వరుసగా పదునొకండు స్మరదశల నెఱుంగవలయును. అసౌష్ఠవ మనఁగా మాలిన్యము ఆపాదిల్లుట; తాపమన విరహజ్వరము; అరుచి యన వస్తు వైరాగ్యము; అన్నిటను రాగములేమి అధృతి; అనాలంబనత శూన్యహృదయత్వము; తన్మయము బాహ్యమందును మనస్సునందును ఆమెయే, లేక అతఁడే, అగపడుట.

కడమ స్పష్టము—ఇందు కొంతకు మాతాతపాదులవారి యుదా.—

112. చింతలచేత మనస్సు జడను వదినది; చెక్కిలి అఱచేత అణఁగినది; ముఖము ప్రాతశ్చంద్రునివలె పాండు వయినది; మోవి వేఁడి శ్వాసములచే ఖిన్నమయినది,

---

112. చిన్తాభిః స్తిమితం మనః, కరతలే లీనా కపోలస్థలీ,
ప్రత్యూష క్షణదేశ పాణ్డు వదనం, శ్వాసైశ్చ ఖిన్నోఽధరః,
అమ్భః శీకర పద్మినీ కిసలయై ర్నాపైతి తాపః శమం;
కోఽస్యాః ప్రార్థిత దుర్లభోఽస్తి సహతే దీనాం దశా మీదృశీమ్? [చంద్ర.

నీటి తుంపురులకును లేఁత తామరాకులకును తాపము అంటుకున్నది. ఈమె యొక్క ఇట్టి దీనదశను ఓర్చెడువాఁడు ప్రార్థితదుర్లభుఁడు ఎవఁడున్నాఁడు?'

౨౨౪. కార్యజ మగుప్రవాసము భావి(కానున్నది) వర్తమానము భూతము అని ముత్తెఱఁగులు.

కార్యము బుద్ధిపూర్వకము గావున త్రైవిధ్యము.

113. ఇందు భావికి ఉదా.—మదీయము.— 'సుందరీ, పోయెదను; పో తెరువరీ; ప్రేయసీ వృథాగా దుఃఖపడకుము; నీపోకలో నాకు శోక మేల? అటయిన బాష్ప మేల విడిచెదవు? త్వరగా పోకని; నన్ను పంపుటకు నీకు ఈత్వర యెందులకు; నీతోఁగూడఁ బోఁగోరుచున్న యీజీవనమునకు సంభ్రమము పెల్లుగా నున్నది.'

114. వర్తమానమునకు ఉదా.— 'కంకణములు తరలినవి, ప్రియ సఖములయిన యశ్రువులు నిరంతరము పోవుచునే యున్నవి. ధృతి క్షణమయినను నిలువకున్నది. మనస్సు ముందుగా పోవుటకు ఉద్యమించి యున్నది, ప్రియతముఁడు పోవుటకు మనస్సున నిశ్చయించుకోఁగా అన్నియు కూడనే తరలినవి; పోవలసియుండఁగా ఓయి ప్రాణప్రియుఁడా, మిత్రులబిడారును వదలుదురా?'

భూతమునకు ఉదా.— 'చింతలచేత మనస్సు' ఇత్యాది (౨౨౩). శాపమువలన నెట్లన.— 'సహచరుఁడనయిన నేను' ఇత్యాది (౧౨౦). సంభ్రమము దివ్యమానుష నిర్ఘాతాదిజము— ఉదా.—విక్రమోర్వశీయందు ఉర్వశీ పురూరవులకు.

---

113. యామః సున్దరి; యాహి పాన్థ; దయితే శోకం వృథా మా కృథాః;
శోకస్తే గమనే కుతో మమ? తతో బాష్పం కథం ముఞ్చసి?
శీఘ్రం న వ్రజ సీతి; మాం గమయితుం కస్మా దియం తే త్వరా?
భూయా నస్య సహ త్వయా జిగమిషో ర్జీవస్య మే సమ్భ్రమః. [క

114. ప్రస్థానం వలయైః కృతం, ప్రియసఖై రస్రై రజస్రం గతం,
ధృత్యా న క్షణ మాసితం, వ్యవసితం చిత్తేన గన్తుం పురః,
యాతుం నిశ్చిత చేతసి ప్రియతమే, సర్వే సమం ప్రస్థితా;
గన్తవ్యే సతి జీవితప్రియ సుహృ త్సార్థః కిము త్యజ్యతే? [అమరు.

ఇట పూర్వరాగోక్తములైన యభిలాషాది దశలును ఇటఁ జెప్పంబడిన యనురాగోత్పన్నవాది దశలును ఉభయములును ఉభయత్ర సంభవించునవియు నైనను చిరకాలపుఁ బ్రసిద్ధినిబట్టి విడఁదీసి చెప్పుట.

ఇఁక కరుణావిప్రలంభము.—

౨౨౫ యౌవనవంతులగు నిరువురు స్త్రీపురుషులయందు ఒకరు లోకాంతరమునకుం బోయి వెండియు దొరకువారై యుండ రెండవవారు దుఃఖపడుట కరుణవిప్రలంభ మగును.

ఉదా.—కాదంబరియందు పుండరీక మహాశ్వేతా వృత్తాంతమున. మరల దొరకని పక్షమునఁగాని శరీరాంతరముచేత దొరకెడు పక్షమునఁ గాని కరుణ మను పేరి రసమే అగును. మఱియు 'ఇట ఆకాశవాణి పలికిన యనంతరమే శృంగారము, ఏలన సంగమ ప్రత్యాశచే రతి జనించుటవలన. ప్రథమమందో కరుణమే.' అని పెద్దలు తలంతురు. మఱి 'సంగమ ప్రత్యాశానంతరము సయితము కలిగెడు విప్రలంభ శృంగారము యొక్క ప్రవాసాఖ్య భేద మిది' యని కొందఱు చెప్పుట యేది కలదో దానిని ఇతరులు 'మరణ మనెడి విశేష మొకటి సంభవించుటం బట్టి దానికన్న (ప్రవాసము కన్న) వేఱే' అని తలంతురు.

ఇఁక సంభోగము.—

౨౨౬, ఎందు అనురక్తులైన విలాసులు ఒండొరుల దర్శన స్పర్శనాదులను అనుభవింతురో అది సంభోగ మనఁబడును.

అది శబ్దమువలన ఒండొరుల యధరపాన చుంబనాదులు.

ఉదా.— 'పడుకటింట ఎవ్వరును' ఇత్యాది (3).

౨౨౭. ముద్దుగొనుట కౌఁగిలించుట లోనగు బహుభేదములం బట్టి లెక్కించుట యశక్యమైనందున ఈ సంభోగశృంగారము ఒకటిగానే విద్వాంసులచేత చెప్పఁబడినది. అందు ఆఱు ఋతువులు సూర్యచంద్రులు అట్లే ఉదయాస్తమయములు జలక్రీడ ఉద్యానవన విహారము ప్రభాతము సురాపానము రాత్రి

ఇత్యాదులును మైపూఁత అలంకారము లోనగునవియు వర్ణనీయములు. ఇంక నిర్మలమగు వితరంబును వర్ణనీయము.

అట్లే భరతముని— లోకములో నిర్మలము పవిత్రము ఉజ్జ్వలము దర్శనీయ మేని ఏయించుక కలదో దాని నెల్ల శృంగారరసము ఉపయోగించుకొనును.' అని.

మఱియు —

౨౫౯. ఇది పూర్వరాగాదులకు తర్వాత వచ్చుటం బట్టి నాలుగు విధములదిగా చెప్పఁబడినది.

దానినె ఇట్లు చెప్పినారు.—

'విప్రలంభము లేక సంభోగము పుష్టిం జెందదు. కావిఁ బెట్టిన వస్త్రాదియందు గదా ఎఱుపు మిక్కిలి పెంపొందును.' అని.

అందు పూర్వరాగానంతరము సంభోగము ఎట్లన—కుమారసంభవమున పార్వతీపరమేశ్వరులకు; ప్రవాసానంతర సంభోగమెట్లన, మాతాతపాదుల పద్యము.—

౧౧౫. 'ఓపత్మలాక్షీ నీవు సేమము గదా? నాదేహము దృఢముగా నున్నది, క్షేమము కృశము; ఇట్టి కృశత నీకేల కలిగినది? నీ శరీరము పుష్టమయిన కారణమున. ప్రేయసీ, ఏ కారణమున నా దేహము పెంపొందినది? ప్రణయినీ దేహమును కూడుకొనుటచేత. ఓసుభ్రువా నీకన్న నాకన్య తెయ్యు లేదే. అటయిన క్షేమమేల యడిగెదవు?'

ఇట్లు కడమవానికి ఊహించుకొనవచ్చును.

ఇఁక హాస్యము.—

౨౬౦. వికృతము లయిన యాకారము హక్కు వేషము చేష్టలు ఇత్యాదులయొక్క వేడుకవలన హాస్యము కలుగును. దానికి హాసము స్థాయి భావము. దాని

115. క్షేమం తే నను పత్మలాక్షి? కిసఅం ఖేమం, మదంగంష్టదిఢం;
ఏతా దృక్కృశతా కుతః? తుహ పుణో పుట్టం సరీరం జగో.
కే నాహం పృథులః ప్రియే? పణఇణీ దేహస్స సంమేలణాత్
త్వత్తస్త్వన్యా, న కాపి మే. జఇ ఇదం ఖేమం కనో పుచ్ఛసి? [చంద్ర.

వర్ణము తెలుపు. దైవతములు ప్రమథులు. వికృతాకార వాక్చేష్టాదులు గల దేనిని చూచి జనులు హసింతురో అది దీనికి ఆలంబనమని వచింతురు. దాని చేష్ట ఉద్దీపనముగా నంగీకృతము; కన్ను చిముటుట మొగమున స్మేరత ఇత్యాదులు అనుభావములు; నిద్ర ఆలస్యము అవహిత్థ ఇత్యాదులు ఇందు వ్యభిచారులు. ఉత్తములకు స్మిత హసితములును; మధ్యులకు విహసి తావ హసితములు, నీచులకు అపహసితము అతిహసితంబును అని హాసము ఆఱు భేదములుకలది. ఇంచుక నేత్రవికాసము అధరచలనంబును కలది స్మితము; అదియే దంతములు ఇంచుక యగపడుచున్నచో విద్వాంసులచే హసిత మనఁబడుచున్నది. మధుర స్వరము విహసితము; అంస శిరఃకంప సమేతము <u>అవహసితము</u> బాష్పముల తోడిది. ఒడలు విసరుట కలది అతిహసితము.

**౧౧౬.** ఉదా.—'ప్రభాకరుని శాస్త్రమును అయిదు దినములు నేర్చి, వేదాంత శాస్త్రములను మూఁడు దినములు చదివి, తర్క వాదములను గూడ ఆఘ్రాణించి, వీరె కుక్కుట మిశ్రపాదులవారు వచ్చినారు.'

దీని పరిపోషమును లటకమేళక ప్రభృతులయందు కనవచ్చును.

మఱి దీనియందు.—

౨౩౦. హాసము ఎతనిదో అతనిని ఎటను ప్రత్యక్షముగా చెప్పకున్నను అతఁడు విభావాది సామర్థ్యముచేత ఎఱుఁగబడును. అభేదముగా విభావాది సాధారణ్యముచేత తోఁచును; అందువలన సామాజికులచేత హాస్య రసము అనుభవింపఁబడును.

ఇట్లు ఇతర రసములయందును ఎఱుఁగవలయును.

ఇఁక కరుణము.—

**౨౩౧.** ఇష్ట నాశమువలనను అనిష్టాప్తివలనను కరుణ మనెడి రసము కలుగును. ఇది కపోత వర్ణ మనియు యమదైవతమనియు విద్వాంసులు చెప్పియున్నారు. దీనికి స్థాయి భావము శోకము, శోచనీయమేదో అది ఆలంబనము, దాహాది

---

116. గురో ర్గిరః పఞ్చ దినా న్యధీత్య, వేదాన్త శాస్త్రాణి దినత్రయం చ,
అమీ సమాఘ్రాయ చ తర్కవాదాన్ సమాగతాః కుక్కుటమిశ్రపాదాః.
[లటకమేళక]

కావస్థ ఉద్దీపనము, దైవనింద భూపతనము రోదనము ఇత్యాదులు అనుభావములు, వైవర్ణ్యము ఉచ్ఛ్వాస నిశ్వాసములు స్తంభప్రళయములు నిర్వేద మోహాపస్మార వ్యాధి గ్లాని స్మృతిశ్రమలు విషాద జడ తోన్మాద చింతాదులు వ్యభిచారులు.

శోచనీయము బంధువును కోలుపోయినవారు లోనగువారు.

117. ఉదా.—మదీయ రాఘవవిలాసమందు.—'అడవిలో జడలందాల్చుట యెక్కడ, ఈనీ మనోహరమయిన వపు వెక్కడ! విధి వీనిం గూర్చుట నిశ్చయముగా కత్తితో శిరీషపుష్పమును ఖండించుట.'

ఇందు రామ వనవాసముచేత దుఃఖార్తుఁడైన దశరథుఁడు దైవమును దూఱుట. ఇట్లు బంధువియోగము విభవనాశము ఇత్యాదులకుం గూడ ఉదాహరణము లరయవలయును. పరిపోషమో మహాభారతమందు స్త్రీపర్వమునం జూడనచ్చును.

దీనికి కరుణ విప్రలంభమునుండి భేదమును చెప్పుచున్నాఁడు.

౨౩౨. శోకస్థాయిక మగుటవలన ఈ రసము విప్రలంభముకన్న భిన్నము. విప్రలంభమందు పునస్సంభోగ హేతుకము రతిస్థాయి.

ఇఁక రౌద్రము —

౨౩౩. రౌద్ర రసమునకు క్రోధము స్థాయి భావము, వర్ణము రక్తము, అధిదేవత రుద్రుఁడు. శత్రువు ఆలంబనము, వానిచేష్ట ఉద్దీపనము: పిడికిటి పోటులు, పడఁద్రోయుటలు, మోటుతనము, నఱకుట, చీల్చుట, పోరాడుట, వడి ఇత్యాదులచే నిది గాటముగా నుద్దీపిత మగును: బొమలు ముడుచుట, బొదు గఱచుట, మల్లచఱచుట, తర్జనము తనచేసిన పనుల నుగ్గడించుకొనుట, ఆయుధములను జళిపించుట, ఉగ్రత, ఆవేగము. పులకలు, స్వేదము, కంపము. మదము, ఇవి అనుభావములు. అల్లే దూఱుట, క్రూరముగా చూచుట, అమర్షము ఇత్యాదులు వ్యభిచారి భావములు.

---

117. విపినే క్వ జటా నిబన్ధనం! తవ చేదం క్వ మనోహరం వపుః!
అనయోర్ఘటనా విధేః స్ఫుటం నను ఖడ్గేన శిరీష కర్తనం. [శవి.

118. ఉదా.—'నరపశువులయిన యేమీరు నిర్మర్యాదులరై ఆయుధము దాల్చిన వారై యీగురుపాతకమును చేసితిరో అంగీకరించితిరో చూచితిరో నరకశత్రువుతో గూడిన భీమార్జునులతోఁడి వారి రక్తమేదోమాంసములతో ఇదె నేను దిక్కులకు బలిం గావించుచున్నాను.'

దీనికి యుద్ధవీరము నుండి భేదమును చెప్పుచున్నాఁడు.—

౨౩౪. రక్తాస్యత్వ రక్తనేత్రత్వము (ల వలన వ్యంగ్యంబగు క్రోధమే) దీనిని యుద్ధవీరమునుండి వేఱుసేయునది. ఇఁక వీరము.—

౨౩౫. ఇందు నాయకుఁడు ఉత్తముఁడు, స్థాయి భావము ఉత్సాహము, మహేంద్రుఁడు దేవత, బంగారు వర్ణము; ఎవనిని జయింపవలయునో అతఁడు లోనగువారు ఆలంబన విభావములు, ఆ విజేతవ్యాదుల చేష్టాదులు ఉద్దీపన విభావములు, సహాయులను వెదకుకొనుట లోనగునవి అనుభావములు; ధృతి మతి గర్వ స్మృతి తర్క రోమాంచాదులు సంచారులు; అది దాన ధర్మ యుద్ధములతోను దయతోను కూడినదై నాలుగు విధములగును.

అది దానవీరము ధర్మవీరము యుద్ధవీరము దయావీరము నని నాలుగు విధములగును. అందు దానవీరునికి ఉదా.—పరశురాముఁడు. 'త్యాగము ఏడు సముద్రముల చేతను వేష్టితమయిన భూమిని నిర్వ్యాజముగా ఇచ్చుట అవధిగాఁ గలది' అని. ఇట పరశురాముని త్యాగమందు ఉత్సాహము స్థాయిభావము సంప్రదాన భూతులైన బ్రాహ్మణుల నెడి యాలంబన విభావముల చేతను సత్త్వము అధ్యవసాయము లోనగు నుద్దీపన విభావముల చేత విభావితమై సర్వస్వ త్యాగాదులగు ననుభావముల చేత అనుభావితమై హర్ష ధృత్యాది సంచారుల చేత పుష్టమై దానవీరతం బడయుచున్నది.

119. ధర్మవీరునికి ఉదా.—యుధిష్ఠిరుఁడు.—రాజ్యము ధనము దేహము భార్య

---

118. కృత మనుమతం దృష్టం వా యై రిదం గురు పాతకం
మనుజ పశుభి ర్నిర్మర్యాదై ర్భవద్భి రుదాయుధైః
నరక రిపుణా సార్ధం తేషాం సభీమకిరీటి నా
మయ మహ మసృ క్మేదో మాంసైః కరోమి దిశాం బలిం. [illegible]

119. రాజ్యం చ వసు దేహ శ్చ భార్యా భ్రాతృ సుతా శ్చ యే
యచ్చ లోకే మ మాయత్తం త ద్ధర్మాయ స దోద్యతం.

సోదరులు సుతులు ఎవరు కలరో వారును లోకములో ఇంక నాకధీన మేమి కలదో అదియును సర్వదా నా ధర్మమునకై సిద్ధము.'

120. యుద్ధవీరునికి ఉదా.—శ్రీరామచంద్రుఁడు.—'ఓయి లంకేశ్వరుఁడా, ఇమ్ము జానకిని, రాముఁడు స్వయము యాచించుచున్నాఁడు. నీ కేమి యీమతి విభ్రమము? నీతిని స్మరింపుము. ఇప్పటికిని ఏమియు మిగిలి పోలేదు. అట్లు చేయ కేని, ఖర దూషణ త్రిశిరసుల కంఠ రక్తముచే అడుసయిన యీ నాబాణము వింటి నారికట్టునకు చుట్టము గావింపఁబడినట్టిది ఓర్వదు.'

121. దయావీరునికి ఉదా.—జీమూతవాహనుఁడు,—'నరముల నోళ్ళనుండి రక్తము పాఱుచునే యున్నది, ఇంకను నాదేహమున మాంసము ఉన్నది, నీకును ఆఁకలి తీఱినట్లు అగపడదు, గరుత్మంతుఁడా, ఏల భక్షించుటను మానితివి?'

వీనియందును విభావాదులను పూర్వోదాహరణమునందు బోలె ఊహింపవలయును.

ఇఁక భయానకము.-

122. భయానకమునకు స్థాయి భావము భయము; కాలుఁడు అధిదైవతము, అందు స్త్రీలును నీచులును నాయకులు, తత్త్వ విశారదులు దానికి కృష్ణవర్ణముం జెప్పెదరు, దేనివలన భయము కలుగునో అది ఆలంబనము, ఘోరతరము లైన చేష్టలు ఉద్దీపనము, వైవర్ణ్యము గద్గదస్వర భాషణము, ప్రళయము స్వేదము కంపము దిక్కులు చూచుట ఇత్యాదులు అనుభావము, జుగుప్స ఆవేగము సమ్మోహము సంత్రాసము గ్లాని దైన్యము శంక అపస్మారము సంభ్రాంతి మృతి ఇత్యాదులు వ్యభిచారులు.

ఉదా.—'మనుష్యులలో గణన' ఇత్యాది (౮౧).

---

120. భో లంకేశ్వర, దీయతాం జనకజా, రామః స్వయం యాచతే,
కోఽయం తే మతివిభ్రమః? స్మర నయం, నాద్యాపి కిఞ్చిద్గతం.
నైవం చేత్ ఖర దూషణ త్రిశిరసాం కణ్ఠాసృజా పఙ్కిలః
పత్రీ నైష సహిష్యతే మమ ధనుర్జ్యా బన్ధ బన్ధూకృతః. [బాలరామా.

121. శిరాముఖైః స్యన్దత ఏవ రక్త, మద్యాపి దేహే మమ మాంస మస్తి,
తృప్తిం న పశ్యామి తవాపి తావత్, కిం భక్షణా త్త్వం విరతో
గరుత్మన్? [నా గా.

ఇఁక బీభత్సము.—సూ.

౨౩౭. బీభత్సరసమునకు జుగుప్స స్థాయి భావము. ఇది నీలవర్ణము, మహాకాలుఁడు దీనికి దైవతము, దుర్గంధము మాంసము నెత్తురు మేదస్సును ఆలంబనము; అందే పురుగులు పడుట లోనగునది ఉద్దీపనము. ఉమియుట పెడమొగము చేయుట, కన్నులను కుదియించుట ఇత్యాదులు అనుభావములు; మోహము అపస్మారము ఆవేగము వ్యాధి మరణము లోనగునవి వ్యభిచారులు.

122. ఉదా.—' (ప్రేతదరిద్రుఁడు ఒడిలో శవము నిడుకొని ముందుగా తోలును పీకిపీకి, తర్వాత అతిఘోర దుర్గంధము కలవానిని లావులును ఉన్నతిములునైన తావుల మెండుగా దొరకుచున్నవానిని బుజములు పిఱ్ఱలు వీఁపు వీని పిండములందు సులువుగా దొరకు మాంసములను తిని త్వరపడుచు ఇటునటు కన్నులను వైచుచు దంతములను వెడలఁబెట్టుకొని ఎముకలలో విషమమయిన యిఱుకులలోనున్న మాంసమును కూడ అవ్యాకులముగా భక్షించుచున్నాఁడు.'

ఇఁక అద్భుతము.—

౨౩౮. అద్భుతమునకు స్థాయిభావము విస్మయము; గంధర్వుఁడు దైవతము; వర్ణము పసుపు; లోకాతీతమయిన వస్తువు ఆలంబనము; గుణముల మహత్త్వము: ఉద్దీపనము; స్తంభము స్వేదము, రోమాంచము, గద్గదస్వరము, సంభ్రమము, నేత్రవికాసాదులును అనుభావములు, వితర్కము ఆవేగము సంభ్రాంతి హర్షము లోనగునవి వ్యభిచారులు.

123. ఉదా.—' (మాయన్నయ్య) బాహుదండమునుం జెంది శివధనుర్దండము విఱుగుటచేఁబుట్టిన టంకారశబ్దము, అన్నయ్యయొక్క బాలచరిత ప్రస్తావనకు డిండిమమైనట్టిది, తటాలున తదుదవితివేళ కపాలసంపుటము ఎగిరిపోఁగా కలసిన

122. ఉత్కృత్యోత్కృత్య కృత్తిం ప్రథమమథ పృథూత్సేధభూయాంసిమాంసా
న్యంసస్ఫిక్పృష్ఠపిణ్డాద్యవయవసులభాన్యుగ్రపూతీని జగ్ధ్వా
ఆర్తః పర్యస్తనేత్రః ప్రకటితదశనః ప్రేతరఙ్కః కరఙ్కా
దఙ్కస్థాదస్థిసంస్థం స్థపుటగతమపి క్రవ్యమవ్యగ్రమత్తి. [మాలతి.

123. దోర్దణ్డాఞ్చితచన్ద్రశేఖరధనుర్దణ్డావభఙ్గోద్యత
ష్టఙ్కారధ్వనిరార్యబాలచరితప్రస్తావనాడిణ్డిమః,
ద్రాక్పర్యస్తకపాలసమ్పుటమిలద్బ్రహ్మాణ్డభాణ్డోదర
భ్రామ్యత్పిణ్డితచణ్డిమా కథమహో నాద్యాపి విశ్రామ్యతి! [వీరచరిత.

బ్రహ్మాండ భాండము కడుపులో ఘూర్ణిల్లుచు ఒక్కటే మొత్తమయిన చండత్వము గలదై ఇప్పటికిని తగ్గకున్నది.'

ఇఁక శాంతము,—

౨౩౯. శాంతమునకు శమము స్థాయి భావము; నాయకుఁడు ఉత్తముఁడు, కుందేందు సుందరము వర్ణము, నారాయణుఁడు అధిదేవత, అనిత్యతాది కారణంబున సకలవస్తు నిస్సారతయేని పరమాత్మస్వరూపమేని ఆలంబనము, పుణ్యాశ్రమములు హరిక్షేత్రములు తీర్థములు రమ్యములైన వనములు మహాపురుష సంగము ఏవమాదులు ఉద్దీపనములు, రోమాంచాదులు అనుభావములు, నిర్వేద హర్ష స్మరణ మతి భూతదయాదులు వ్యభిచారులు.

124. ఉదా—'పెద్దవీథిలో నడచుచు ప్రాఁత బొంత పేలికను దాల్చినవాఁడనై నాగరులు అధ్వగులు దయా భయ కౌతుకములతో కనుచుండ నిర్వ్యాజీకృతమైన జ్ఞానామృత రసానందమున తూఁగులాడుచు నేనుండఁగా ఎప్పుడు కాకి సాపుడి చిలి దొన్నెలోని భిక్షను జంకులేక హరించునో!'

దీని పుష్టిని మహాభారతాదులయందు గనవచ్చును.

౨౪౦. ఇది దయావీరాది కానేరదు, ఏలన, నిరహంకార రూపము గావున. ఎట్లన— దయావీరాదులయందు నాగానందాదులలో జీమూతవాహనాదులకు మధ్యలో మలయవత్యాద్యనురాగాదియు అంతమున విద్యాధర చక్రవర్తిత్వాది ప్రాప్తియుం గనఁబడుటం బట్టి అహంకారోపశమము కనఁబడదు. అందువలన శాంతము సర్వప్రకారములచేతను అహంకార ప్రశమ నైకస్వరూపమగుటం బట్టి దాని (దయావీరాది) యందు అంతర్భావమును జెందఁ దగదు. అందువలన నాగానందాదులు శాంతరసప్రధాన మనుట అప్రాప్తమయినది.

అటయిన మఱి —

---

124. రథ్యాన్తశ్చరత స్తథా ధృత జరత్కన్థాలవ స్యాధ్వగైః
సత్రాసం చ సకౌతుకం చ సదయం దృష్టస్య తైర్నాగరైః
నిర్వ్యాజీ కృత చిత్సుధారస ముదా నిద్రాయమాణస్య మే
నిఃశఙ్కం కరటం కదా కరపుటీ భిక్షాం విలుణ్ఠిష్యతి!

"ఎందు దుఃఖము లేదో సుఖము లేదో చింత లేదో ద్వేష రాగములును లేవో ఏయిచ్ఛయును లేదో అది ఎల్లభావము లందును శమస్థాయికము శాంతరసము అని మునీంద్రులు చెప్పి యున్నారు"

అని యేవంరూపమయిన శాంతమునకు ఆత్మ స్వరూపప్రాప్తి లక్షణమయిన మోక్ష దశయందు మాత్రమే ప్రాదుర్భవించు దానికి ఆ దశయందు సంచార్యాదులు ఉండవుగదా రసత్వ మెట్లు గలుగును?

అనినం జెప్పుచున్నాఁడు.

౨౪౧. ఆత్మసాక్షాత్కార దశయందును తదసాక్షాత్కార దశయందును రెంటను సాధారణమయినట్టి శమ మేదో అదే రసత్వముం జెందును. కావున అందు సంచార్యాదుల కలిమియు విరుద్ధము కాదు.

మఱియు నిందు సుఖాభావము ఏది చెప్పఁబడినదో అది వైషయిక సుఖపరంబగుటంబట్టి అదియు విరుద్ధము గాదు. చెప్పినారు గదా.—"లోకములో కామసుఖ మేదికలదో స్వర్గమున మహత్తయిన సుఖమేదో ఇవి తృష్ణాక్షయ సుఖమునొక్క పదు నాఱవ భాగమున కేనియు సాటిగావు. అట్లే ఎల్ల ప్రకారములను నిరహంకారత్వమును పొందునెడల దయావీరాదులును ఇందు అంతర్భావముం జెందఁదగును." ఆదిశబ్దముచేత ధర్మవీర దానవీర దేవతా విషయ రతి ప్రభృతులు.

౧౨౫. అందు దేవతా విషయ రతికి ఉదా.—'ఎప్పుడు వారాణసిలో సురనది యొడ్డున నిట వసించుచు కౌపీనముం దాల్చినవాఁడనై శిరమున అంజలి పుటముం జేర్చుకొని 'ఓయి గౌరీనాథుఁడా, త్రిపురహరుఁడా, శంభుఁడా, త్రినయనుఁడా, కరుణింపుము' అని మొఱయిడుచు దినములను నిమిషములుగాఁ గడపెదనో!'

---

౧౨౫. కదా వారాణస్యా మిహ సురధునీ రోధసి వసన్
వసానః కౌపీనం శిరసి నిదధానోఽఞ్జలి పుటం
'అయే, గౌరీనాథ, త్రిపురహర, శమ్భో, త్రినయన,
ప్రసీ' దేతి క్రోశ న్నిమిష మివ నేష్యామి దివసాన్!

ఇఁక మునీంద్ర సమ్మతము వత్సల రసము.—

౨౪౨. ఉత్కటముగా చమత్కారి యగుటం బట్టి వత్సలమును గూడ రసమని తలంతురు. దానికి స్థాయి ప్రేమతోడి రతి, పుత్త్రాదిది ఆలంబనము. పుత్త్రాదుల చేష్టల విద్యా శౌర్య దయాదులును ఉద్దీపనములు, ఆలింగనము అంగస్పర్శము మూర్ధాఘ్రాణము చూచుట పులకము ఆనందబాష్పాదులు అనుభావములు, వర్ణము పద్మములోపలి కాంతి, దైవతము లోకమాతలు.

126. ఉదా.—'ఆయర్భకుఁడు దాది మొదట పలికిన మాటను పలికియు, దాని వ్రేలిం బట్టుకొని నడచియు, ప్రణమిల్ల నేర్పినప్పుడు వంగియు, తండ్రికి సంతోషమును పెంచెను.'

రసములకు పరస్పర విరోధముం జెప్పుచున్నాఁడు —

౨౪౩. శృంగారమునకు కరుణ బీభత్స రౌద్ర వీర భయానకములు విరోధులు, భయానక కరుణములు హాస్యమునకు, కరుణమునకు హాస్యశృంగార రసములు; రౌద్రమునకు హాస్య శృంగార భయానకములు, వీరరసమునకు భయానక శాంతములు, భయానకమునకు శృంగార వీర రౌద్ర హాస్య శాంతములు, శాంతమునకు వీరశృంగార రౌద్ర హాస్య భయానకములు, బీభత్సమునకు శృంగారము, అవి విరోధిత చెప్పఁబడినది. వీనికి సమావేశప్రకారమును పిమ్మట చెప్పఁగలఁడు.

౨౪౪. ఏదో యొక కారణ విశేషమువలన ఎటనేని స్థిరత్వమును పొందినను ఉన్మాదాది పాత్రమందు స్థైర్యముం బొరయమిం జేసి స్థాయి కానేరదు.

ఉదా —విక్రమోర్వశియందు చతుర్థాంకమున పురూరవసుని యున్మాదము.

౨౪౫. రసభావములు, రసముయొక్క యాభాసము, భావముయొక్క యాభాసము, భావముయొక్క ప్రశమోదయములు, సంధి, శబలతయు నని అన్నియు రసనంబువలన రసములు.

---

126. ఉవాచ ధాత్ర్యా ప్రథమోదితం వచో,
యయౌ తదీయా మవలమ్బ్య చాఙ్గులిం,
అభూచ్చ నమ్రః ప్రణిపాత శిక్షయా,
పితుర్ముదం తేన తతాన సోఽర్భకః. [రఘు.

రసనగుణ యోగిత్వమువలన భావాదులకును రసత్వము ఉప చారము చేత నని యభిప్రాయము.

భావాదులను చెప్పుచున్నాఁడు:—

౨౪౬. ప్రధానములగు సంచారులును, దేవాది విషయక మయిన రతియు ఉద్బుద్ధ మాత్రమైన స్థాయియు భావ మని చెప్పఁబడును.

"భావహీన మయిన రసము లేదు, రసవర్జిత మయిన భావంబును లేదు, రసభావములకు సిద్ధి అన్యోన్యకృతము." అని చెప్పిన దిక్కుగా పరమాలోచనచేత పరిమ విశ్రాంతి స్థాన మయిన రసముతోఁ గూడనే ఉండున వైనను తేని వెంట వచ్చుచున్న వివాహ ప్రవృత్త భృత్యునివలె అప్పటికి ప్రాధాన్యముతో అభి వ్యక్తములైన వ్యభిచారులును దేవముని గురు నృపాది విషయమైన రతియు ఉద్బుద్ధమాత్రములు అనఁగా విభావాదులచే పరిపుష్టిం జెంద నందున రసరూపత్వములు పొందకయున్న స్థాయిభావములును భావ శబ్ద వాచ్యము లగును.

అందు వ్యభిచారికి ఉదా.—'దేవర్షి నారదుఁడు' ఇత్యాది; ఇందు అవహిత్థ.

127. దేవవిషయమైన రతికి ముకుందమాలయందు ఉదా.—'ఓయి నరకాంతకుఁడా, నా యునికి స్వర్గమందుఁ గానీ, భూమియందుఁ గానీ, నరకమందుఁ గానీ, శరత్కాలారవిందములం దిరస్కరించు నీ చరణములనే మరణమందును చింతించెదను.'

128. మునివిషయమైన రతికి ఉదా.—'ఓముని, నీయీదర్శనము చేతనే నా పాప ములు తీఱి నేను కృతార్థుఁడనైతిని, అయినను గరిష్ఠములయిన నీవాక్కులను వినఁ గోరుచున్నాను; ఎవఁడేనియు ఎంత శ్రేయస్సునకైనను తనియునా??'

127. దివి వా భువి వా మమాస్తు వాసో నరకే వా నరకాన్తక, ప్రకామం,
అవధీరిత శారదారవిన్దౌ చరణౌ తే మరణేఽపి చిన్తయామి. [ముకుందమాల.
128. విలోకనేనైవ తవామునా మునే కృతఃకృతార్థోఽస్మి నిబర్హితాంహసా;
తథాపి శుశ్రూషురహం గరీయసీర్గిరోఽథవా శ్రేయసి కేన తృప్యతే? [మాఘ.

129. రాజవిషయమైన రతికి ఉదా.—‘నీగుఱ్ఱముల శ్రేణిచే లేపఁబడిన ధూళీ పటలములచేత అదు సయిన గంగను హరుఁడు పెను బరువునకు వెఱచి శిరమునఁ దాల్పకున్నాఁడు.’

ఇటులే కడమయు.

130. ఉద్బుద్ధమాత్ర మయిన స్థాయి భావమునకు ఉదా.—‘హరుఁడును ధైర్యము ఇంచుక తూలి నెలపొడుపు తఱిని మున్నీరుంబోలె ఉమాముఖంబున బింబఫలాధరోష్ఠంబున కన్నులను ప్రసరింపఁజేసెను.’

ఇచట పార్వతివిషయమైన భగవంతుని రతి.

మఱి పానకరసముంబోలె నిట విభావాదులకు ఒక్కటే అవభాసము రసమని చెప్పితిరి గదా అందులో సంచారికి వేఱిమి లేదే అట్లుండఁగా దానికి ప్రాధాన్యమున అభివ్యక్తి యెట్లు? అనినం జెప్పుచున్నాఁడు.—

౨౪౭. పానకమందు మిరియపుఁ జీద్రుపలు లోనగువానికి ఏకీభావము కలిగియున్నను దేనికేని ఎటనేవి ఎక్కువ గాటు ఎట్లో అట్లే సంచారికిని రసమందు.

ఇఁక రసాభాస భావాభాసములు.—

౨౪౮. రస భావములకు అనౌచిత్య ప్రవృత్తత్వమువలన ఆభాసము కలుగును.

ఇట అనౌచిత్యమును రసములకు భరతాది ప్రణీత లక్షణముల యొక్క సమగ్రత లేనిచో ఒకకొంత కలిమికి ఉపలక్షణముగా నెఱుంగవలయును. బాలబోధనార్థమై దాని నించుక వివరించుచున్నాఁడు.—

౨౪౯. శృంగారమందు ఉపనాయకునిమీఁదను ముని గురు పత్నులయందును పెక్కురు నాయకులందును రతిం జెందుటచేతను, అటే ఉభయనిష్ఠము గామిచేతను, ప్రతినాయక నిష్ఠత్వమునను, అధమపాత్ర తిర్యగాది గతత్వమునను అనౌచిత్యము, రౌద్రమందు గుర్వాదులపై కోపమున, శాంతమందు హీనుని యం దునికిచేత, హాస్యమునందు గుర్వాది ఆలంబ మయినయెడలను, అటే

129. త్వద్వాజి రాజి నిర్ధూత ధూళీ పటల పఙ్క్తిలాం
న ధత్తే శిరసా గఙ్గాం భూరి భార భియా హరః. [కవి

130. హరస్తు కిఞ్చి త్పరివృత్త ధైర్య శ్చన్ద్రోదయారమ్భ ఇ వామ్బురాశిః
ఉమాముఖే బిమ్బఫ లాధరోష్ఠే వ్యాపారయామాస విలోచనాని. [కుమార.

వీరము నందు ఉత్సాహము బ్రహ్మవధాదికమందుఁ గలిగెనేని, అధమపాత్రము లందు ఉన్నను; భయానకంబున ఉత్తమ పాత్ర గతత్వముచేతను అనౌచిత్యము. ఇట్లె కడమవానియందు నెఱుంగునది.

అందు రతి యుపనాయక నిష్ఠ మయినందులకు మదీయము ఉదా.—

131. 'స్వామి కడుంగోల, ఇది జీబుటడవి, నేనుబాలను ఒంటిదానను, తమాల మలీమస వర్ణమైన చీఁకటిరాశి భూమిని కప్పియున్నది, కావున ఓయి సుందరుఁడా నల్లనయ్యా తటాలున నాదారిం దొరంగుము,' అని గోపి పలుకఁగా విని దానిం గవుంగిటం బొదివి మదనకలాసక్తుఁడయిన హరి మిమ్ము గాచుఁగావుత,'

132. బహు నాయక నిష్ఠమునకు ఉదా—'ఓ సుందరీ, ఎవరికై యీ చెక్కిలి పాండిమం దాల్చియున్నదో మూఁడు లోకములందును వారే కాంతులని తలంచెదను.'

అనుభయ నిష్ఠమునకు ఉదా.—మాలతీమాధవమందు నందనునికి మాలతియందు.

'రతికి పిమ్మట ఉభయ నిష్ఠత్వ మైనను తొలుత ఏకనిష్ఠత్వమే అయినచో ఆభాసత్వ' మని శ్రీమల్లోచనకారులు. అందులకు ఉదా.—రత్నావళియందు సాగరికకు అన్యోన్య సందర్శనమునకు పూర్వమే వత్సరాజునందు రతి.

ప్రతినాయక నిష్ఠమయిన రతికి ఉదా.—హయగ్రీవవధమందు హయగ్రీవుని జలక్రీడా వర్ణనలో.

---

131. 'స్వామీ ముగ్ధతరో, వనం ఘన మిదం, బాలాహ మేకాకినీ,
క్షోణీ మావృణుతే తమాల మలిన చ్ఛాయా తమః సన్తతిః,
త న్మే సున్దర ముఞ్చ కృష్ణ సహసా వ' ర్త్మేతి గోప్యా గిరః
శ్రుత్వా తాం పరిరభ్య మన్మథ కలాసక్తో హరిః పాతు వః. [కవి.

132. కాన్తా స్తఏవ భువనత్రితయేఽపి మన్యే
ఏషాంకృతే సుతను పాణ్డురయం కపోలః.

133. అధమపాత్రగతమైన రతికి ఉదా.—'ఒకానొక భిల్లి నడుమునకు ఆకుఁ దీఁగను చుట్టుకొని, కొండమల్లెపువ్వులను కోసి తెచ్చుకొని కొండమీఁద ఎదురుగా కూర్చుండి మగనిచే తన వెంట్రుకలను కై సేయించుకొనుచున్నది.'

134. తిర్యగ్గత రతికి ఉదా.—'తేఁటి వనాంతరములందు ఒండు లతయం దుండిన వల్లభుని పిలుచుకొని మల్లీతల్లజములందు చంచద్వీణా వాదమధురంబగు సంగీతముం గావింపందొడంగినది.'

ఆది శబ్దముచే తాపసాదులు.

135. రౌద్రాభాసమునకు ఉదా.—'ధర్మజుని కటువచనములచే దగ్ధుఁడై అర్జునుఁడు ఎఱ్ఱని వికసించిన వెడందకన్నులు త్రిప్పుకొనుచు, శిరఃకంపము సేయుచు, కర్ణుని వదలి, భయము మాని, కేల ధనుర్బాణముం బూని, కృష్ణుని కంటి యెదుర, తన బాహు విక్రమమును మాటికిని చెప్పుకొనుచు, భుజశిరమును గట్టిగా చఱచుకొనుచు, ధర్మరాజుం బరిమార్చుటకు ప్రవేశించినాఁడు.'

136. భయానకాభాసమునకు ఉదా.—'అతనిని (రావణుని) వేవెలుఁగునుం బోలెఁ బిఱికికన్నులువడి చూడ నశక్తుఁడై పెడకొండ గవి యింటిలోపలఁ జొచ్చి భయపడుచు కౌశికుఁడు దినములు గడపినాఁడు.'

భయము స్త్రీనీచవిషయమైననే రసప్రకృతి. ఇట్లే కడమయు.

౨౫౦. లజ్జాదికము వేశ్యాది విషయమగునేని భావాభాసమగును.
స్పష్టము.

---

133. జఘనస్థల నద్ధ పత్రవల్లీ గిరిమల్లీ కుసుమాని కాపి భిల్లీ [హాయ.
అవచిత్య గిరౌ పురో నిషణ్ణా స్వకచా నుత్కచయాఞ్చకార భర్త్రా).

134. మల్లీమతల్లీషు వనాన్తరేషు వల్ల్యన్తరే వల్లభ మాహ్వయన్తీ
చఞ్చ ద్విపఞ్చీకలనాద భఙ్గీ సఙ్గీత ముద్గిరతే స్మ భృఙ్గీ. [ఉదారరాఘవ.

135. రక్తోత్ఫుల్లవిశాలలోలనయనః, కమ్పోత్తరాఙ్గో ముహు,
ర్ముక్త్వా కర్ణ, మపేతభీ, ర్ధృత ధనుర్బాణో, హరేః, పశ్యతః,
ఆధ్మాతః కటుకోక్తిభిః స్వమసకృ ద్దోర్విక్రమం కీర్తయ,
న్నంసాస్ఫోటపటు ర్యుధిష్ఠిర మహో హన్తుం ప్రవిష్టోఽర్జునః

136. ఆశఙ్కమాన స్సోఢు మధీరలోచనః సహస్రరశ్మే రివ యస్య దర్శనం.
ప్రవిశ్య హేమాద్రిగుహాగృహాన్తరం నినాయబిభ్య ద్దివసాని కౌశికః. [మాఘ.

౨౫౧. భావమునకు శాంతి ఉదయము సంధియుం గలిగిన క్రమముగా భావశాంతి భావోదయము భావసంధియు నని చెప్పఁబడును.

క్రమముగా ఉదా.—

137. "సుందరీ, కోపమును మానుము. పాదానతుని నన్నుఁ జూడుము, నీ కెప్పుడును ఇట్టి కోపము వచ్చియుండలేదు సుమా." నాథుఁడు ఇట్లు పలుకుచుండఁగా ఆతరుణి అడ్డముగా కన్నులు మూసికొని పెల్లుగా కన్నీటిని విడిచెను, ఏమియు బదులు పలుకరింపదాయెను.

ఇచట బాష్పమోచనముచేత ఈర్ష్యాఖ్య సంచారిభావముయొక్క శమము.

138. "ఆయింతి తన పాదముల వ్రాలిన రమణుని తిరస్కరించి అందువలన అతఁడు మఱి బతిమాలుకొనుట మానఁగా, 'రహస్య కపటవర్తనుఁడా' అని అధిక్షేపించినదై అందువలన అతఁడు కోపించి మనస్సు విఱిగి వెడలిపోవుచుండఁగా, పెచ్చు నిట్టూర్పు పుచ్చి స్తనములయందు చేయియుంచుకొని కన్నీళ్ళు గ్రమ్మిన దృష్టిని సఖులపై నెఱపినది."

ఇచట విషాదమునకు ఉదయము.

139. "ఎంత చూచినను కనుఁగవకుం దనివితీఱనిది మానసవృత్తికి సయితము అందనిది మదిరాక్షి యొక్క యీరూపము నాహృదయమును మదమును నెగులును గొల్పుచున్నది."

ఇచట హర్ష విషాదములకు సంధి.

---

137. సుతను జహీహి కోపం పశ్య పాదానతం మాం
న ఖలు తవ కదాచి త్కోప ఏవంవిధోఽభూత్
ఇతి నిగదతి నాథే తిర్యగామీలితాక్ష్యా
నయనజల మనల్పం ముక్త ముక్తం న కిఞ్చిత్. [అమరు.

138. చరణ పతన ప్రత్యాఖ్యానా త్ప్రసాద పరాఙ్ముఖే
నిభృత కిత వాచా రేత్యుక్త్వా రుషా పరుషీకృతే
వ్రజతి రమణే నిఃశ్వస్యోచ్చై స్తన స్థిత హస్తయా
నయన సలిల చ్ఛన్నా దృష్టిః సఖీషు నివేశితా. [అమరు.

139. నయనయుగాసేచనకం మానస వృత్త్యాపి దుష్ప్రాపం
రూప మిదం మదిరాక్ష్యా మదయతి హృదయం దునోతి చ మే. [కవి

140. (పురూరవసుని వచనము:—) 'అకార్యమెక్కడ? చంద్రునివంశ మెక్కడ? ప్రియ(ఊర్వశి) వెండియుం గనఁబడునా? నాశ్రుతము దోషముల నడంచుటకు; అహో! ఆవదనము కోపమందును కాంతమే. అపకల్మషులైన చిత్తసంస్కారవంతులు ఏమందురో? స్వప్నమందు సఖి దొరకదు. ఓ మనసా స్వస్థతం బొందుము; ఎవఁడో యౌవనవంతుఁడు ధన్యుఁడు (ఆ) యధరమును ఆనెడును."

ఇచట వితర్కౌత్సుక్య మతి స్మరణ శంకా దైన్య ధృతి చింతల యొక్క శబలత.

ఇది సాహిత్యదర్పణమందు
రసస్వరూపనిరూపణమను పేరిటి
తృతీయపరిచ్ఛేదము

---

140. క్వాకార్యం? శశలక్ష్మణః క్వ చ కులం? భూయోఽపి దృశ్యేత సా?
దోషాణాం ప్రశమాయ నః శ్రుత; మహో కోపేఽపి కాన్తం ముఖం.
కిం వక్ష్యన్త్యపకల్మషాః కృతధియః? స్వప్నేఽపి సా దుర్లభా.
చేతః స్వాస్థ్య ముపైహి. కః ఖలు యువా ధన్యోఽధరం పాస్యతి. [విక్ర.

# చతుర్థపరిచ్ఛేదము

## కావ్యభేద నిరూపణము

ఇఁక కావ్య భేదములం జెప్పుచున్నాఁడు.—

౨౫౨. ధ్వనియు గుణీభూతవ్యంగ్యము నని కావ్యము ఇరు దెఱంగు లగును. అందు.

౨౫౩. దేనియందు వాచ్యమును వ్యంగ్యము అతిశయించునో అది ధ్వని యనఁబడును. అది యుత్తమకావ్యము.

వ్యంగ్యార్థము వాచ్యార్థముకన్న అధికచమత్కారి యగునేని 'ధ్వనింపఁబడును దీనియందు' అను వ్యుత్పత్తిచేత ధ్వని యనుపేరి యుత్తమ కావ్యము.

౨౫౪. ధ్వనికిని లక్షణాభిధామూలములు రెండు భేదములు చెప్పఁబడినవి, అవివక్షితవాచ్యము వివక్షితాన్యపరవాచ్యము నని.

అందు అవివక్షితవాచ్య మనునది లక్షణామూలమగు ధ్వని. లక్షణామూల మగుటవలననే దానియందు వాచ్యము బాధితస్వరూప మగుటవలన నవివక్షితము, వివక్షితాన్యపరవాచ్యమన్ననో అభిధామూలము, అందువలననే దానియందు వాచ్యము వివక్షితము; అన్యపర మనఁగా వ్యంగ్యనిష్ఠము; ఇందు వాచ్యము తన స్వరూపమును తెలుపుచునే వ్యంగ్యార్థమును తెలుపును; ఎట్లన దీపము ఘటమునుం బోలె. అభిధామూలము బహువిషయము గావున పిమ్మట నిర్దేశము.

అవివక్షితవాచ్యము యొక్క భేదముల రెంటినిం జెప్పుచున్నాఁడు :—

౨౫౫. వాచ్యము అర్థాంతరముతో సంక్రమితమగుటవలనను, అత్యంతము తిరస్కృతమగుటవలనను, అవివక్షితవాచ్య మను ధ్వనియు ఇరుదెఱంగు లగును.

అవివక్షితవాచ్య మను ధ్వని అర్థాంతర సంక్రమిత వాచ్యమనియు అత్యంతతిరస్కృత వాచ్య మనియు రెండు విధము లగును.

ఎచ్చట ముఖ్యార్థము తానుస్వయముగా ఉపయుక్తము గాక స్వవిశేషరూపమయిన అర్థాంతరముగా పరిణమించునో అచ్చట ముఖ్యార్థము స్వవిశేషరూపార్థాంతర సంక్రమితం బగుటవలన అర్థాంతర సంక్రమిత వాచ్యత్వము.

1. ఉదా.—"కదళి కదళి, కరభము కరభము, కరిరాజకరము కరిరాజకరము; ఈహరిణాక్షియొక్క యూరుయుగ్మము మూఁడు లోకములయందును సాటిం బొందదు."

ఇచట రెండవది కదళ్యాది శబ్దములు పౌనరుక్త్య భయమున సామాన్య కదళ్యాది రూపమయిన ముఖ్యార్థము బాధితము కాఁగా, జాడ్యాది గుణములతోఁ గూడుకొన్న కదళిలోగునర్థమును బోధించును; ఆజాడ్యా ద్యతిశయమే వ్యంగ్యము.

ఎచట మఱి స్వార్థమును బొత్తిగా విడిచి అర్థాంతరముగ మాఱునో అచట ముఖ్యార్థము అత్యంతతిరస్కృతంబగుటవలన అత్యంతతిరస్కృత వాచ్యత్వము.

2. ఉదా.—'నిశ్వాసముచేత గ్రుడ్డిదైన యద్దమువలె చంద్రుఁడు ప్రకాశింపకున్నాఁడు.'

ఇట అంధశబ్దము ముఖ్యార్థమందు బాధితమై అప్రకాశరూపమయిన యర్థమును బోధించుచున్నది. అప్రకాశాతిశయము వ్యంగ్యము; అంధత్వ ప్రకాశత్వములకు సామాన్యవిశేషభావము లేనందున అర్థాంతర సంక్రమిత వాచ్యత్వము లేదు.

3. ఉదా.—'ధార్మికుఁడా, నిర్భయముగా సంచరింపుము, ఆకుక్కను గోదావరీకచ్ఛంపుఁ బొదలో నివసించెడి గండుసింగము నేఁడు చంపివైచినది.'

1. కదలీ కదలీ, కరభః కరభః, కరిరాజకరః కరిరాజకరః; [ప్రస.
భువనత్రితయేఽపి బిభర్తి తులా మిద మూరుయుగం న చమూరుదృశః
2. నిశ్వాసాన్ధ ఇ వాదర్శ శ్చన్ద్రమా న ప్రకాశతే. [రామాయణ.
3. భమ ధమ్మిఅ వీసత్థో, సో సుణఓ అజ్జ మారిఓ దేణ
గోలాణఈ కచ్ఛ కుడంగ వాసిణా దరిఅ సీహేణ.
[ఛా.] భ్రమ ధార్మిక విస్రబ్ధో, స శున కోద్య మారిత స్తేన
గోదానదీ కచ్ఛ కుఞ్జ వాసినా దృప్త సింహేన. [గాథాసప్తశతి.

ఇచట 'ధార్మికుఁడా, సంచరింపుము' అను సంచరణవిధి ప్రకృతమందు అనుపయుజ్యమానమై సంచరణ నిషేధమందు పర్యవసించుచున్నది. అందువలన దీనిని విపరీతలక్షణ యని శంకింపఁగూడదు. ఏలన, ఎచ్చట విధి నిషేధములు ఉత్పత్స్యమాన మాత్రములే నిషేధవిధులుగా పరిణమించుచున్నవో అచ్చటనే విపరీత లక్షణకు అవసరము; ఎచ్చట మఱి, ప్రకరణాది పర్యాలోచనచేత విధి నిషేధములు నిషేధవిధులుగా తెలియుచున్నవో అచ్చట ధ్వనిత్వమే. దానినే చెప్పినారు:—

'కొన్నియెడల బాధ్యతతో ఖ్యాతి (అన్వయబోధ). కొన్నియెడల ఖ్యాతమునకు (అన్వితమునకు) బాధనము; తొలిదాన లక్షణయే అగును. రెండవ దాననో అభిధయే యగును. అని'

ఇచట తొలిదానియందు ముఖ్యార్థములకు అర్థాంతరమందు సంక్రమణము అనఁగా ప్రవేశము; అంతియ గాని తిరోభావము లేదు; అందువలననే ఇచట లక్షణ అజహత్స్వార్థ; రెండవదాననో స్వార్థము అత్యంతము తిరస్కృతమయినందున జహత్స్వార్థ.

౨౫౬. వివక్షితాభిధేయంబు కూడ వ్యంగ్యము అసంలక్ష్యక్రమంబును సంలక్ష్యక్రమంబును అగుటంబట్టి మొదట ఇరు దెఱంగు లగును.

వివక్షితాన్యపరవాచ్య మనెడి ధ్వనియు అసంలక్ష్యక్రమ వ్యంగ్యంబును సంలక్ష్యక్రమవ్యంగంబు నని ద్వివిధ మగును.

౨౫౭. అందు తొలిది రసభావాదికము ఒక్కటిగానే గణింపఁబడును; ఏలయన, అందు ఒక భేద మైనను ఆనంత్యమువలన లెక్కింప శక్యముగానందున.

ఉక్తస్వరూపమయిన భావాది అసంలక్ష్యక్రమవ్యంగ్యము; ఇందు వ్యంగ్యప్రతీతికి విభావాది ప్రతీతి కారణ మగుటవలన క్రమము ఉండనే ఉన్నది; కాని అది నూఱుకలువ రేకుల (మొత్తము)ను ఒక్కుమ్మడిగా (సూదితో) గ్రుచ్చుటయుంబోలె లఘుత్వము వలన (క్రమము) అగపడదు. వీనియందును రసాదులయందును ఒక భేదమునకే అనంతత్వము కలిమింజేసి లెక్కించుటకు అశక్యమయి నందున అసంలక్ష్యక్రమధ్వని. యనెడు కావ్యము ఒక భేదమే కలదిగా జెప్పఁబడినది. అదియెట్లన ఒక్క శృంగారమునకే సంభోగ

రూపమగు భేదము ఒక్కటియే యైనను పరస్పరాలింగనాధరపాన చుంబనాది భేదములను ప్రత్యేకముగా విభావాది వైచిత్ర్యమువలనను లెక్కింప శక్యముగాదు, మఱి అన్నిటికిని లెక్కించుట యెక్కడిది!

౨౫౮. వ్యంగ్యము శబ్దార్థోభయశక్తి సముత్థమై అనుస్వాన సన్నిభంబయినచో ధ్వని లక్ష్యక్రమవ్యంగ్యము మూఁడు విధములుగా విజ్ఞులచే చెప్పఁబడినది.

ఏవ్యంగ్యము క్రమలక్ష్యంబగుటవలననే అనురణనరూపమగునో దానికి శబ్దశక్త్యుద్భవత్వముచేతను, అర్థశక్త్యుద్భవత్వముచేతను, శబ్దార్థశక్త్యుద్భవత్వముచేతను మూఁడువిధములు గలుగుటం బట్టి సంలక్ష్యక్రమవ్యంగ్యమనుపేరి ధ్వనియగు కావ్యమునకును త్రైవిధ్య మని యెఱుంగవలయును.

అందు.—

౨౫౯. శబ్దశక్త్యుద్భవము వస్త్వలంకార రూపమగుటంజేసి యిరు దెఱంగులగును.

అలంకారశబ్దమును ప్రత్యేకముగా చెప్పినందున అనలంకారమగు వస్తుమాత్రమే గ్రహింపఁబడును. అందు వస్తురూప శబ్దశక్త్యుద్భవమగు వ్యంగ్యమునకు ఉదా.—

౩. పథికుఁడా, ఈరాతి గ్రామమున సస్తరము (శాస్త్రము, చాఁప) లేదు; ఉన్నతమయిన పయోధరముం జూచి నిలిచెదవేని నిలువుము.'

ఇచ్చట సస్తరాది శబ్దముల శక్తిచేత ఉపభోగక్షముఁడవేని నిలువుము అను వస్తువు వ్యంజింపఁబడుచున్నది. అలంకారరూపమునకు ఉదా —'దుర్గముచేత అడ్డపడని' ఇత్యాది (౨౫). ఇచ్చట ప్రాకరణికుఁడైన యుమా నామ మహాదేవీ వల్లభ భానుదేవ నామక రాజుయొక్క వర్ణనమునందు ద్వితీయార్థముచేత సూచితమయినట్టిది అప్రాకరణికుఁడగు పార్వతీవల్లభుని వర్ణనము అసంబద్ధము కాకుండుటకై ఈశ్వర భానుదేవులకు ఉపమానోపమేయ

3. పంథిఅ ణ ఎత్థ సత్థర మత్థి మణం పత్థర త్థలే గ్గామే
ఉణ్ణఅ పఓహారం పేక్కి ఉణ జఇ వససి తా వసము.

[ఛా]. పథిక నాత్ర స్రస్తర మస్తి మనాక్ప్రస్తరస్థలే గ్రామే
ఉన్నత పయోధరం ప్రేక్ష్య పున ర్యది వససి త ద్వస.

భావము కల్పింపఁబడును. అందువలన నిచట 'ఉమావల్లభుఁడు ఉపమావల్లభునివలె' అను నుపమాలంకారము వ్యంగ్యము. లేక ఇది యేని యుదా.—

౫. "ఓ దొరా, నీవు అమితుఁడవు, ప్రాప్తములయిన యుత్కర్షలచేత సమితుఁడవు, హర్షదుఁడవు (హర్షమును ఇచ్చువాఁడవు ఖండించువాఁడవును), అసజ్జనులకు అహితుఁడవు, సాధుయశములతో సహితుఁడవు."

ఇట 'అమితుఁడవు' ఇత్యాదియందు 'అయినను' అను శబ్దము లేనందున విరోధాభాసము వ్యంగ్యము; వ్యంగ్యము అలంకార్యమయినను బ్రాహ్మణ శ్రమణ న్యాయంబున అలంకారత్వము ఉపచరింపఁబడుచున్నది.

౨౬౦. అర్థము రెండు విధములు- వస్తువుగావి అలంకారముగావి; ఇవి ఒక టొకటియు స్వతఃసంభవియేవి, కవి ప్రౌఢోక్తి సిద్ధమేవి, కవి నిబద్ధ వక్తృ ప్రౌఢోక్తి సిద్ధమేవి అగుటంబట్టి ఆఱు విధములగును. ఇట్లు ఈ యాఱింటిచేతను వ్యంజ్యమాన మగుచు వస్త్వలంకారరూపార్థము పండ్రెండు భేదములం బొరయును.

స్వతఃసంభవి యనఁగా దాని యౌచిత్యమువలన బయటి ప్రపంచమందును సంభవించునట్టిది. ప్రౌఢోక్తి సిద్ధ మనఁగా ప్రౌఢోక్తిచేత సిద్ధము, ఔచిత్యముచేతఁ గాదు. అందులకు వరుసగా ఉదా.—

౬. 'ఓ పొరుగింటి యక్కా, క్షణముసేపు ఇట నాయింటికేసి కన్నుంచుము; ఎప్పుడును ఈ బిడ్డ(ని)తండ్రి జబ్బులను మాని నీళ్ళను త్రాగఁడు; ఒంటిగ నైనను ఇటనుండి వడిగా చీఁకటిచెట్ల గుబురుకడఁ కాలువేటికి పోయెదను; లోయఁగా గట్టి ప్రోడులైన దట్టంపుఁ గిక్కిసపుఁ గణుపులు ఒడలు గీచినను గీయుఁగాక.'

---

5. అమితః సమితః ప్రాప్తై రుత్కర్షైర్హర్షద ప్రభో
అహితః సహితః సాధు యశోభి రసతా మసి.

6. దృష్టిం హే ప్రతివేశిని క్షణ మిహా ప్యస్మద్గృహే దాస్యసి;
ప్రాయో నాస్య శిశోః పితా న విరసాః కౌపీ రపః పాస్యతి;
ఏకాకి న్యపి యామి సత్వర మితః, స్రోత స్తమాలాకులం;
నీరంధ్రా స్తను మాలిఖంతు జరఠచ్ఛేదా నలగ్రంథయః. [విజ్జిక.

ఇందు స్వతఃసంభవి యగు వస్తుమాత్రముచేత ఈవక్త్రి తనకు ఆ తమాలవనములో అనుభవింపఁబోవు పురుషభోగముచేఁ గలుగనున్న నఖక్షతాదులను గోపనము సేయుట యనెడు వస్తుమాత్రము వ్యంజింపఁబడుచున్నది.

7. 'దక్షిణదిక్కున సూర్యుని తేజము సయితము మందగించుచున్నది. ఆ దిక్కుననే రఘురాజు ప్రతాపమును పాండ్యులు సహింపరైరి.'

ఈస్వతఃసంభవి వస్తువుచేత రవితేజముకన్న రఘుతేజ మధికము అనెడి వ్యతిరేకాలంకారము వ్యంజింపఁబడుచున్నది.

8. 'బలరాముఁడు దూరమునుండి తనవైపు వచ్చుచున్నదానిని ఆ వేణుదారిని పరాక్రమ మెల్లంబూని, ఏనుఁగును సింహమువోలెం గాంచెను.'

ఇచట ఉపమాలంకారరూపమున స్వతఃసంభవియైన వ్యంజకార్థముచేత బలదేవుఁడు క్షణములోనే వేణుదారి క్షయ మొందింపఁగలఁ డను వస్తువు వ్యంజింపఁబడుచున్నది.

9. 'అతఁడు యుద్ధమున తన మోవిని గాటముగా కఱచి శత్రువధూజనము యొక్క మోవిపగడంపు జివుర్బృను కాంతుల గాటంపు దంతక్షతము వలని నొప్పి సంకటమునుండి తప్పించెను.'

ఇచట స్వతఃసంభవియైన విరోధాలంకారముచేత అధరము నిర్దష్టము, శత్రువులును వ్యాపాదితులు అనెడి సముచ్చయాలంకారము వ్యంగ్యము.

10. 'వసంతమాసము అగ్రములతో యువతిజనములను గుఱిగా చూయునవియు, క్రొంజివుళ్లు తెక్కలుగాఁ గలవియు నగు తియ్యమామిడి క్రొన్ననలు లోనగు

---

7. దిశి మన్దాయతే తేజో దక్షిణస్యాం రవే రపి.
తస్యామేవ రఘోః పాణ్డ్యాః ప్రతాపం న విషేహిరే. [రఘు.

8. ఆపతన్తమముం దూరా ద్దూరీకృతపరాక్రమః
బలోఽవలోకయామాస మాతఙ్గ మివ కేసరీ.

9. గాఢ కాన్త దశనక్షతవ్యథా సఙ్కటా దరి వధూ జనస్య యః
ఓష్ఠ విద్రుమ దలా న్యమోచయ న్నిర్దశ న్యుధి రుషా నిజాధరం.

10. సజ్జేఇ సురహి మాసో ణ దావ అప్పేఇ జుఅఇ జణ లక్ఖం ముహే
అహిణవ సహాఆర ముహే ణవ పల్లవ పత్తలే అణంగస్స సరే.

[ఛా.] సజ్జయతి సురభిమాసో న తావ దర్పయతి యువతి జన లక్ష్య ముఖాన్

అభినవ సహకార ముఖాన్న నవపల్లవ పత్రిలా నవనఙ్గస్య శరాన్.
శరములను అనంగునికి అయితము సేయుట మాత్రమేగాక ఇయ్యను ఇచ్చుచున్నాఁడు.'

ఇచట వసంతుఁడు శరకారుఁడు, కాముఁడు ధన్వి, యువతులు గురి, పూవులు శరములు, అని కవిప్రౌఢోక్తి సిద్ధమైన వస్తువు తాను అగపడుచు మదన విజృంభణరూపమయిన వస్తువును వ్యంజించుచున్నది.

11. 'ఓయి వీరుఁడా, రాత్రులయందు శుభ్రాంశుని కర సమూహముచేత ప్రకాశితమగు భువనవలయమునంతయు నీ కీర్తి సంతానము ఎప్పుడును ధవళీకరించుచున్నది.'

ఇచట కవి ప్రౌఢోక్తి సిద్ధమయిన వస్తువుచేత కీర్తిసంతతి చంద్రకిరణ సమూహమునకన్న ఎక్కువ కాలము ప్రకాశక మని వ్యతిరేకాలంకారము వ్యంగ్యము.

12. 'అక్షణమందు దశాననుని కిరీటములనుండి రాక్షసశ్రీయొక్క యశ్రు బిందువులు మణిమిషంబున నేలమీఁద రాలినవి.'

ఇచట కవిప్రౌఢోక్తిసిద్ధమయిన యుపహ్నుత్యలంకారముచేత భవిష్య ద్రాక్షసశ్రీవినాశ రూపమయిన వస్తువు వ్యంజింపఁబడుచున్నది.

13. 'ఓయి త్రికలింగభూమితిలకుఁడా, నీకీర్తిరాశి ఒక్కటి యయ్యును ఇంద్రపురీ సుందరులకు కొప్పులలో విరజాజి ముత్తముగాను, కేల తెల్లదామరగాను, కంఠతటమందు హారముగాను, పాలిండ్ల దోయియందు దట్టంపుఁ జందనచర్చగాను,— దేహమందు నానాలంకారత్వమును పొందినది.'

---

11. రజనీషు విమలభానోః కరజాలేన ప్రకాశితం వీర.
ధవలయతి భువనమణ్డలమఖిలం తవ కీర్తిసన్తతిః సతతం.

12. దశానన కిరీటేభ్య స్తత్క్షణం రాక్షసశ్రియః
మణివ్యాజేన పర్యస్తాః పృథివ్యా మశ్రుబిన్దవః.

13. ధమ్మిల్లే నవమల్లికా సముదయో, హస్తే సితామ్భోరుహం,
హారః కణ్ఠతటే, పయోధర యుగే శ్రీఖణ్డ లేపో ఘనః,
ఏకోఽపి త్రికలిఙ్గభూమితిలక త్వత్కీర్తిరాశి ర్యయౌ
నానామణ్డనతాం పురన్దరపురీ వామభ్రువాం విగ్రహే.

ఇచట కవిప్రౌఢోక్తిసిద్ధమయిన రూపకాలంకారముచేత భూమి నున్నవాఁడ వయ్యును స్వర్గస్థులకుం గూడ నుపకారము సేయుచున్నా వని విభావనాలంకారము వ్యంజింపఁబడుచున్నది.

14. 'సుముఖి, ఈ చిలుకబోద నీయధరముకరె పాటలమయిన బింబఫలమును కఱచు భాగ్యము కలుగునట్లుగా ఏ పేరి తపస్సును ఏ కొండయందు ఎంతకాలము కావించినదో!'

ఇచట కవి నిబద్ధుడైన యొకానొక కామియొక్క ప్రౌఢోక్తిసిద్ధమైన వస్తువుచేత 'నీయధరము పుణ్యాతిశయ లభ్యము' అనెడి వస్తువు తోఁచుచున్నది.

15. 'ఓసా బగురాలా, వసంతములో మదనబాణములు కోటిసంఖ్యమం బొంది పంచతను విడిచినవి, పంచత వియోగులకుం గలిగినది.'

ఇచట 'కామశరములకు కోటిసంఖ్యత్వము కలిగినందువలన నిఖిల వియోగి మరణము కలిగినది.' అను వస్తువు కవి నిబద్ధ వక్తృప్రౌఢోక్తి సిద్ధము. దానిచేత 'శరముల పంచత శరములను వదలి వియోగులం జేరినదియుంబోలె' అని యుత్ప్రేక్షాలంకారము వ్యంజింపఁబడినది.

16. 'చండీ, పంచబాణుని పయనమందు శంఖమును ఊఁదుచున్నదియుం బోలె తుమ్మెద మల్లె మొగ్గమీఁద నులియుచున్నది.'

ఇచట కవినిబద్ధ వక్తృప్రౌఢోక్తి సిద్ధమైన యుత్ప్రేక్షాలంకారముచేత 'వచ్చియున్న యీకాలమున కాముఁడు అత్యంతోన్మాదకుఁడు, అట్లుండ ఓమానినీ, కోపము మానవేమి' అనువస్తువు వ్యంజింపఁబడుచున్నది.

---

14. శిఖరిణి క్వ ను నామ కియచ్చిరం కిమభిధాన మసా వకరోత్తపః
తరుణి యేన త వాధర పాటలం దశతి బిమ్బఫలం శుకశావకః!

15. సమ్భృతే కోటిసఙ్ఖ్యత్వ ముపేత్య మదనాశుగైః
వసన్తే పఞ్చతా త్యక్తా, పఞ్చతాసీ ద్వియోగినాం.

16. మల్లికాముకుళే చణ్డి మత్తో గుఞ్జతి షట్పదః
ప్రయాణే పఞ్చబాణస్య శఙ్ఖ మాపూరయ న్నివ.

17. 'సౌభగుఁడా, వేవురు మహిళలు నిండియున్న నీ హృదయమున ఆ కొమ్మ ఇముడనిదై ప్రతిదినము కడమపనులు మాని సన్నమే అయిన తన దేహమును మఱియు సన్నము సేయుచున్నది.'

ఇచట 'ఇముడనిదై' అని కవినిబద్ధ వక్తృప్రౌఢోక్తి సిద్ధమైన కావ్య లింగాలంకారముచేత 'దేహమును సన్నము చేసికొన్నను నీ హృదయమునందు లేదు.' అనెడి విశేషోక్తి వ్యంజింపఁబడినది. కవికి కవి నిబద్ధునికిం బోలె రాగాద్యావిష్టత్వము లేదు, కావున, కవినిబద్ధ వక్తృప్రౌఢోక్తి కవిప్రౌఢోక్తికన్న సహృదయులకు ఎక్కుడు చమత్కారమును గావించును; అందువలన దానిని ప్రత్యేకించి చెప్పుట.

౨౬౧. శబ్దార్థశక్త్యుద్భవమందు ఒకటే.

వ్యంగ్యము శబ్దార్థోభయశక్త్యుద్భవమయినచో ధ్వనికి ఒకటే భేదము.

18. ఉదా.—'హిమ ముక్త చంద్ర రుచిరుండు, సపద్మకుఁడు, ద్విజతతిని మదింపఁజేయువాఁడు, జనిత మీనకేతుఁడు, ప్రసాదిత సురుండునునై మాధవుఁడు ప్రమదాజనమునకు చిరకాలము పెనుఁబండువుగా నుండెను.'

ఇచట మాధవుఁడు కృష్ణుఁడు మాధవునివలె వసంతునివలె అని యుపమాలంకారము వ్యంగ్యము. ఇట్లు వ్యంగ్యభేదముచేతనే వ్యంజకములైన కావ్యముల భేదము.

౨౬౨. ఇందువలన ధ్వని పదునెనిమిది విధములు.

అర్థాంతర సంక్రమిత వాచ్యము, అత్యంత తిరస్కృత వాచ్యమునని అవివక్షితవాచ్యము రెండువిధములు; వివక్షితాన్యపర వాచ్యము మఱి అసంలక్ష్యక్రమవ్యంగ్యత్వముచేత ఒకటి; సంలక్ష్య

17. మహిలా సహస్స భరిఏ తుహ హిఅఏ సుహఅ సా అమాఅంతీ
అణుదిణ మణణ్ణకమ్మా అంగం తణుఅం పి తణుఏఇ.
[ఛా.] మహిళా సహస్ర భరితే తవ హృదయే సుభగ సామాన్తీ
అనుదిన మనన్యకర్మాఙ్గ తనుక మపి తనయతి.

18. హిమ ముక్త చన్ద్ర రుచిరః సపద్మకో మదయన్ ద్విజాన్ జనిత మీనకేతనః
అభవత్ప్రసాదిత సురో మహోత్సవః ప్రమదాజనస్య స చిరాయ మాధవః.

క్రమవ్యంగ్యత్వముచేతను శబ్దార్థోభయమూలతచేత పదునేను భేదములు గలది. వీనియందును.—

౭౬. ౩. శబ్దార్థశక్త్యుత్థ మగు ధ్వని వాక్యమందుమాత్రమే ఉండును. కడమవి పదమందును వాక్యమందును ఉండును.

అందు అర్థాంతరసంక్రమితవాచ్యమునకు పదగతమునకు ఉదా.—

19. 'యువజన మోహన విద్య యయిన యీసుముఖి ఎవని సమ్ముఖమున నుండఁగలదో అతరుణుఁడొక్కఁడే ధన్యుఁడు, వాని కన్నులే కన్నులు.'

ఇచట రెండవ కన్నుశబ్దము భాగ్యవత్త్వాది విశిష్ట నయన పరము.

20. వాక్యగతమునకు ఉదా.—'నీకు నేను చెప్పుచున్నాను. విద్వాంసుల బృందము ఇక్కడనున్నది. కావున నీ తెలివిని తెచ్చుకొని యిచ్చట ఉనికిం గావింపుము.'

ఇచ్చట ప్రతిపాద్యుఁడగువాఁడు సమ్ముఖీనుఁడుగా నుండుటచేతనే వాని ప్రతిపాద్యత్వము తెలియుచుండగా 'నీకు' అని ఎక్కువగా వచించుట ఇతరుల వ్యావృత్తితోఁ గూడుకొన్న 'నీకు' (నీకు మాత్రమే) అను నర్థమును లక్షించుచున్నది. ఇట్లే 'చెప్పుచున్నాను' అనుటచేతనే కర్త లభించియుండఁగా 'నేను' అని ఎక్కువగా చెప్పుటయు, అట్లే 'విద్వాంసుల బృందము' ఇత్యాది అనుట చేతనే వక్త ప్రతిపాదించుచున్నాఁడనుట సిద్ధించియుండఁగా అధికముగా 'చెప్పుచున్నాను' అనుట 'ఉపదేశించుచున్నాను' అనెడు వచనవిశేషరూపార్థమును లక్షించుచున్నది. ఈ లక్షితములన్నియు తమ యతిశయమును వ్యంజించుచున్నవి. ఇందువలన 'నామాట నీకు మిక్కిలి హితము, కావున అది అవశ్యము చేయవలసినది' అని యభిప్రాయము. కావున నిట్టిది వాక్యగతమయిన యర్థాంతరసంక్రమితవాచ్య ధ్వని.

---

19. ధన్యః స ఏవ తరుణో నయనే తస్యైవ నయనే చ
యువజన మోహన విద్యా భవితేయం యస్య సమ్ముఖే తరుణీ.

20. త్వామస్మి వచ్మి. విదుషాం సమవాయోఽత్ర తిష్ఠతి.
ఆత్మీయాం మతిమాస్థాయ స్థితిమత్ర విధేహి తత్.

పదగతమయిన యత్యంతతిరస్కృతవాచ్యములకు ఉదా.— 'నిశ్వాసముచేత గ్రుడ్డిదైన' ఇత్యాది (౨౫౫). వాక్యగతమునకు ఉదా.—'నీవు కర ముపకారము' ఇత్యాది (౧౫). ఇతరమునకు వాక్యగతత్వమునకు ఉదాహరణము లిప్పటికే ఈయఁబడినవి.

21. పదగతత్వమునకు ఉదా.—'ఆ లావణ్యము ఆ కాంతి ఆ రూపము ఆ వచన క్రమంబును అప్పుడు అమృతస్యంద మాయెను; ఇప్పుడో మహాజ్వరము.'

ఇచట లావణ్యాదులయొక్క తాదృగనుభవైక గోచరత్వమును వ్యంజించుచున్న 'ఆ' శబ్దములకే ప్రాధాన్యము ఇతరములకు వాని కుపకారులగుటమాత్రమే, అగుటంబట్టి వానివలననే ధ్వని వ్యవహారము. దానిని ధ్వనికారుఁడు ఇట్లు చెప్పినాఁడు. 'ఏకావయవ మందున్న భూషణముచేత కామినియుం బోలె పదద్యోత్యమగు ధ్వనిచేత సుకవియొక్క భారతి ప్రకాశించును.' భావాదులయందును ఇట్లూహించునది.

22. 'భుక్తి ముక్తి కరము ఏకాంతోపదేశ తత్పరము సదాగమము ఎవరికి ఆనంద నిష్యందముం గావింపదు?'

ఇచ్చట సదాగమ శబ్దము సన్నిహితుని ఉపనాయకునిఁగూర్చి సచ్ఛాస్త్రార్థమును వచించి సత్పురుషుని రాక అను వస్తువును వ్యంజించుచున్నది. అట్లు చెప్ప నేల 'సదాగమము సదాగమమువలె' అని ఉపమాధ్వని యేల గాదు? అనిన, సదాగమ శబ్దార్థములకు ఉపమానోపమేయభావము వివక్షితముగానందున; రహస్యమును దాఁచుటకొఱకే గదా ద్వ్యర్థ పదప్రతిపాదనము, ప్రకరణాదిపర్యాలోచనచేతను సచ్ఛాస్త్రాభిధానము అసంబద్ధ మగుటవలనను.

23. 'అనన్య సాధారణ ప్రజ్ఞుఁడు ధృతాఖిల వసుంధరుఁడు వర్ణింప నలవిగాని వాఁడు ఆరాజు పురుషోత్తముఁడు లోకములో ప్రకాశించుచున్నాఁడు.'

---

21. లావణ్యం త దసౌ కాన్తి స్తద్రూపం స వచఃక్రమః
తదా సుధాస్పద మభూ; దధునా తు జ్వరో మహాన్.

22. భుక్తి ముక్తి కృ దేకాన్త సమాదేశన తత్పరః,
కస్య నానన్ద నిష్యందం విదధాతి సదాగమః.

23. అనన్య సాధారణ ధీ ర్ధృ తాఖిల వసుంధరః,
రాజతే కోఽపి జగతి స రాజా పురుషోత్తమః.

ఇచట పురుషోత్తముఁడు పురుషోత్తమునివలె అని ఉపమాధ్వని. ఈ రెండు ఉదాహరణములందును శబ్దశక్తిమూలములైన సంలక్ష్య క్రమభేదములు (ప్రదర్శితములు).

24. నీవు సాయంకాలమున జలకమాడితివి, మేనికి చందనముం జక్కఁగా బూసికొంటివి, మింటి మాణిక్యము క్రుంకుకొండ శిఖరముం బోయినాఁడు. స్వచ్ఛందముగా నిటకు వచ్చితివి, నీ సౌకుమార్యము అదృష్టపూర్వము, అందువలన నిపుడు అంతటను అలసితివి, అందువలన నీకనుదోయి మూఁతపడక యుండఁజాలకున్నది.'

ఇచట స్వతఃసంభవి యగు వస్తువుచేత 'కృతపరపురుషసంగమనై స్నానమాడితివి' అను వస్తువు వ్యంజింపఁబడుచున్నది. అదియు 'ఇపుడు అలసితివి, మున్నెప్పుడును నీకు ఇట్టి యలయికను చూచి యెఱుఁగము' అని బోధించుచున్న 'యిప్పుడు' పదమువలనం గలిగినదే. 'ఇప్పుడు' పదమే యితరపదార్థములకు ఉత్కర్ష నొడఁగూర్చిన కతంబున కడమ పదములకన్న దానికే ప్రాధాన్యము.

25. 'వేఱొక గోపకన్య శ్రీకృష్ణునిం బొందని మహాదుఃఖముచే తన పాతకము లెల్ల నశింపఁగా, అతనిం జింతించుటవలని మహాహ్లాదముచేత తన పుణ్యరాశి క్షీణింపఁగా, కేవలము బ్రహ్మస్వరూపుఁ డయిన జగత్సూతిని నిరుద్ధప్రాణయై చింతించుచు ముక్తిం బొందినది.'

ఇచట "ఎల్ల - రాశి" పదముల ప్రభావమువలన అనేక జన్మ సహస్ర భోగ్యములైన దుష్కృత సుకృత రాసులతో తాదాత్మ్యాధ్యవసితములనుగా భగవద్విరహ దుఃఖ చింతాహ్లాదములను తోపించుట యను నతిశయోక్తి ద్వయ ప్రతీతి 'ఎల్ల-రాశి' పదద్వయముచే

---

24. సాయం స్నాన ముపాసితం, మలయజే నాఙ్గం సమాలేపితం,
యాతోఽస్తాచల మౌలి మమ్బరమణి, ర్విస్రబ్ధ మత్రాగతిః,
ఆశ్చర్యం తవ సౌకుమార్య, మభితః క్లాన్తాసి, యే నాధునా
నేత్రద్వన్ద్వ మమీలనవ్యతికరః శక్నోతి తే వాసితుం.

25 తదప్రాప్తి మహాదుఃఖ విలీ నాశేష పాతకా,
తచ్చిన్తావిపులాహ్లాద క్షీణ పుణ్యచయా తథా.
చిన్తయన్తీ జగత్సూతిం పరబ్రహ్మ స్వరూపిణం,
నిరుచ్ఛ్వాసతయా ముక్తిం గతాన్యా గోపకన్యకా.

ద్యోతింపఁబడినది. మఱియు నిట వ్యంజకము కవిప్రౌఢోక్తి లేకయే తనంతట తానే సంభవించుటవలన స్వతఃసంభవి.

26. 'దేవా, లెక్కలేని పథములఁ బాఱుచున్న నీ దానజల వాహినిని గాంచుచున్నదై త్రిపథగ (మూఁడు పథములం బాఱునదైన గంగ) ఉగ్రుని శిరంబున దాఁగుచున్నది.'

ఇది నారచితము. ఇందు 'కాంచుచున్నదై' అని కవిప్రౌఢోక్తి సిద్ధమైన కావ్యలింగాలంకారముచేత 'ఇతర దాత లెవ్వరును నీకు సాటి గారు' అను వ్యతిరేకాలంకారము అసంఖ్యపదముచే ద్యోత్యము. ఇట్లు ఇతరమైన యర్థశక్తిమూల సంలక్ష్యక్రమభేదములకు ఉదాహరింపవలయును. కావున నిట్లు మున్ను చెప్పిన ధ్వనిభేదములు పదునెనిమిదింటిలో శబ్దార్థశక్త్యుత్థ మగు వ్యంగ్యము వాక్యమాత్రమందే ఉండునది గాన ఒకటే. ఇతరములు పదునేడును వాక్యమందును పదమందును కూడ నుండున వగుటవలన ముప్పదినాలుగగును కావున ముప్పదియైదు భేదములు.

౨౬౪. ప్రబంధమునందుం గూడ విద్వాంసులు అర్థశక్త్యుద్భవ మగు ధ్వనిని చెప్పుదురు.

ప్రబంధ మన మహాకావ్యము. ఈ చెప్పిన పండ్రెండు భేదములు గలది అర్థశక్త్యుత్థము.

27. ఉదా.—మహాభారతములో గృధ్ర జంబూక సంవాదంబున:—'గద్దలును నక్కలును మెండుకొన్నట్టిదియు, అస్థిపంజరములచేత వ్యాప్తమును సర్వప్రాణి భయంకరంబును అయిన యీవల్లకాట నిలువఁదగదు. ప్రియుఁడు గాని ద్వేష్యుఁడు గాని కాలధర్మమునొందినవాఁడు ఎవ్వఁడును ఇట బ్రతికినవాఁడు లేఁడు. ప్రాణుల గతి యిట్టిది.'

---

26. పశ్యన్త్యసఙ్ఖ్య పథగాం త్వ ద్దానజల వాహినీం,
దేవ త్రిపథ గాత్మానం గోపయ త్యుగ్రమూర్ధని. [కవి.

27. అలం స్థిత్వా శ్మశానేఽస్మి న్గృధ్రగోమాయు సఙ్కులే,
కఙ్కాల బహులే, ఘోరే, సర్వ ప్రాణి భయఙ్కరే.
న చేహ జీవితః కశ్చి త్కాలధర్మ ముపాగతః,
ప్రియో వా యదివా ద్వేష్యః ప్రాణినాం గతి రీదృశీ. [భారత. ద్రోణపర్వ.

అని పగలు శక్తిగలదైన గద్దకు శ్మశానమున మృతుని బాలుని తెచ్చియున్నవారు వానిని వదలిపోవుట ఇష్టము.

౨౮. 'ఓ మూఢులారా, ఇదె సూర్యుఁ డున్నాఁడు; ఇప్పుడు ప్రేమ చూపుఁడు; ఈ ముహూర్తమున విఘ్నములు మెండు; ఒకవేళ బ్రదికినను బ్రదుకును; బంగారమువంటి కాంతిగల యీ బాలుని అప్రాప్తయౌవనుని గద్ద మాటలవలన, మూఢులారా, అవిచారితముగా ఎట్లు వదలెదరు?'

అని రాత్రిసమర్థమైన నక్కకు పగలు వదలుట ఇష్టముగాదని వాక్యసమూహముచేత ద్యోతింపఁబడుచున్నది. ఇచట వ్యంజకము స్వతఃసంభవి. ఇట్లే కడమ పదునొకండు భేదములకును ఉదాహరింపవలయును.

లక్ష్యార్థము వ్యంజక మగునందులకు ఉదా.— 'స్తనతటమందు చందనము' ఇత్యాది (౨౭). వ్యంగ్యార్థము వ్యంజక మగునందులకు ఉదా.— 'చూడు, నిర్మలమైన' ఇత్యాది (౨౭). ఈ రెంటను స్వతఃసంభవులగు లక్ష్యార్థ వ్యంగ్యార్థములు వ్యంజకములు. ఇట్లు కడమ పదునొకండు భేదములకును ఉదాహరింపవలయును.

౨౬౫. అస్ఫుటక్రమము పదముయొక్క యంశములందును వర్ణము లందును రచనయందును ప్రబంధమునందును (కలుగును).

అసంలక్ష్యక్రమ వ్యంగ్యంబగు ధ్వని పదాంశ ప్రకృతి ప్రత్యయోపసర్గ నిపాతాది భేదమువలన పలుదెఱంగులు. ఉదా.—

౨౯. 'చలాపాంగముగా చూడంబడితివి, కంపముగలదానిని మాటిమాటికి తాఁకుచున్నావు, రహస్యము చెప్పువాఁడవుంబోలె చెవిచెంత జేరి మృదువుగా శబ్దించు

28. ఆదిత్యోఽయం స్థితో మూఢాః; స్నేహం కురుత సామ్ప్రతం;
బహువిఘ్నో ముహూర్తోఽయం; జీవే దపి కదాచన;
అముం కనకవర్ణాభం బాల మప్రాప్తయౌవనం
గృధ్రవాక్యా త్కథం మూఢా, స్త్యజధ్వ మవిశఙ్కితాః? [భార. ద్రోణ

29. చలాపాఙ్గం దృష్టిం స్పృశసి బహుశో వేపథుమతీం,
రహస్యాఖ్యాయీవ స్వనసి మృదు కర్ణాన్తికచరః;
కరౌ వ్యాధున్వత్యాః పిబసి రతిసర్వస్వ మధరం
వయం తత్త్వాన్వేషా న్మధుకర, హతా, స్త్వం ఖలు కృతీ. [శాకుం.

చున్నావు; చేతులు విసరుచున్నదానియొక్క రతిసర్వస్వమయిన యధరమును పానము సేయుచున్నావు; తత్త్వ మరయఁగా ఓ మధుకరా, మేము హతులము, నీవే సుమా ధన్యుఁడవు.'

ఇచ్చట 'దుఃఖముం బొందితిమి' అనక 'హతులము' (అనఁగా 'చంపఁబడినవారము') అని హన్ప్రకృతివలన. (దుష్యంతుని విప్రలంభోత్కర్ష దుఃఖాతిశయముచేత వ్యంజింపఁబడుచున్నది, దుఃఖాతిశయము 'హతాః' అనుటచేత వ్యంజింపఁబడుచున్నది.)

**30.** 'మాటికి నంగుళులచే అధరోష్ఠము సంవృతము అగుచుండఁగా వల దను వర్ణములచే వ్యాకులము నభిరామంబును అంసము వైపు మరల్పఁబడినదియు నైన పక్ష్మలాక్షి ముఖమును ఎట్లో ఎత్తితిని గాని ముద్దుగొననైతిని'

ఇచట 'కాని' (తు అను నిపాతము) అనుతాపమునకు వ్యంజకము. 'ఇదియే నాకు తిరస్కారము' (౨) ఇత్యాదియందు 'శత్రువులు' అను బహువచనంబును, 'తాపసుఁడు' అను నేకవచనంబును, 'ఇట' (ఈచోట ఇచ్చోట-ఇచ్చట-ఇచట-ఇట) (అత్ర) అను సర్వనామంబును, 'సమయించుచున్నాఁడు' 'ఉన్నాఁడా' అను తిఙులును, 'అహో' అను నవ్యయంబును, 'గ్రముక్క-సీపల్లియు' ("గ్రామటికా") అనుదానియందలి కరూప తద్ధితంబును, 'ముట్టగోచిన' (విలుణ్ఠన-వి=ముట్ట) అని వ్యుపసర్గయు 'బాహువులవలన' అను బహువచనంబును వ్యంజకములు.

**31.** 'ఆహారమందు విరతి, సమస్త విషయగ్రామమందు నిండు నివృత్తి, నాసాగ్రమందు ఈ చూపు, ఇదిగాక అనన్యవృత్తి యగు మనస్సును, ఈ మౌనంబును, మఱి యీ విశ్వము నీకు శూన్యముగా అభాసిల్లుటయు, కావున చెప్పుము సఖీ, యోగిని వగుదువో కాదేని వియోగిని వగుదువో.'

---

30. ముహు రఙ్గులి సంవృతాధరోష్ఠం, ప్రతిషేధాక్షర విక్లబాభిరామం,
ముఖమంసవివర్తి పక్ష్మలాక్ష్యాః కథమప్యున్నమితం న చుమ్బితం తు. [శాకు.

31. ఆహారే విరతిః, సమస్త విషయగ్రామే నివృత్తిః పరా,
నాసాగ్రే నయనం త, దేత దపరం యచ్చైకతానం మనః।
మౌనం చేద, మిదం చ శూన్య మధునా యద్విశ్వ మాభాతి తే,
తద్బ్రూయాః సఖి, యోగినీ కిమసి భోః? కిం వా వియోగి న్యసి?

ఇచట 'ఆహారమందు' అను విషయసప్తమియు, 'సమస్త' 'సిందు' అను విశేషణములును, 'ఈమహానంబు' అని ప్రత్యక్షమునే పరామర్శించుచున్న (ఈ) సర్వనామంబును, 'ఆభాసిల్లుట' అను పదమందు ఆ (=అంతటను) అను నుపసర్గయు, 'సఖ' అని ప్రణయస్మారణంబును, 'అగుదువో' అని సోత్ప్రాసోపసర్గంబును, 'కాదేని' అనియుత్తరపక్ష దార్ఢ్య సూచకమయిన 'వా' శబ్దంబును, 'అగుదువు' (అసి = అగుచున్నావు) అను వర్తమానోపదేశంబును ఆయావిషయమునకు వ్యంజకములు—అని సహృదయు లెఱుంగుదురు.

వర్ణరచనలకు ఉదాహరణములు పిమ్మట చూపఁబడును.

ప్రబంధమం దెట్లన్న.—మహాభారతమున శాంతము, రామాయణమున కరుణము, మాలతీమాధవ రత్నావళులయందు శృంగారము. ఇట్లు కడమ తావులందును.

౨౬౬. ఇట్లు ఆధ్వనికి ఏఁబదియొక్క భేదములు అంగీకరింపఁబడినవి. ఇవి మూఁడు విధముల సంకరముచేతను (చూ. ౭౫౯) ఏకరూపమైన సంసృష్టిచేతను (చూ. ౭౫౮) వేదఖాగ్నిశర సంఖ్యాకములు (౫౩౦౪) అగును; శుద్ధములతో ఇషుబాణాగ్నిసాయక సంఖ్యములు (౫౩౫౫) అగును.

శుద్ధములతో అనఁగా 'ఏఁబదియొకటి యగు శుద్ధభేదములతోఁ జేరి' అని యర్థము. దిఙ్మాత్ర ముదాహరణము.—

౩౨. 'ఉత్తుంగ స్తనయుగళియు తరళాయత దృష్టియునైన యాతరుణి ద్వారమందు నిలిచినదై అతని రాక యను మహోత్సవమునకు పూర్ణకుంభములయు క్రొందామరలతోరణస్రజములయు సంభార మనెడు మంగళమును అయత్నకృతము సమకూర్చుచున్నది.'

ఇచట స్తనములే పూర్ణకుంభములు దృష్టులే క్రొందామరల తోరణస్రజములు అని రూపక ధ్వనికిని రస ధ్వనికిని ఏకాశ్రయానుప్రవేశమనెడి సంకరము.

---

౩౨. అత్యున్నత స్తన యుగా తరలాయతాక్షీ
ద్వారి స్థితా త దుపయాన మహోత్సవాయ
సా పూర్ణ కుమ్భ నవ నీరజ తోరణస్రక్
సమ్భార మఙ్గళ మయత్న కృతం విధత్తే.

33. 'వసంతదినములు మదముచే పెరుఁగుచున్న తుమ్మెదల ధ్వని గలిగి పాంథుల హృదయములను వణఁకించుచు, నిస్తంద్ర చంద్రముఖీ వదనారవింద సౌరభ్యముతోడి చెలిమిచేత గర్వించిన వాయువులతో ప్రీతిగొల్పుచున్నవి.'

ఇచట నిస్తంద్ర సౌహృదేత్యాది లక్షణామూల ధ్వనులకు సంసృష్టి.

ఇఁక గుణీభూతవ్యంగ్యము.—

౨౬౭. ఇతరమో గుణీభూతవ్యంగ్యము, అందు వాచ్యముకంటె వ్యంగము అనుత్తమము.

ఇతరము ఇతరకావ్యము, అనుత్తమత్వము న్యూనతచేతను సామ్యముచేతను సంభవించును.

౨౬౮, అందు వ్యంగ్యము ఇతరమునకు అంగము, కాక్వాక్షిప్తము, వాచ్యసిద్ధ్యంగము, సందిగ్ధప్రాధాన్యము, తుల్యప్రాధాన్యము, అస్ఫుటము, అగూఢము, అసుందరము అగును, అందువలన దానికి ఎనిమిది భేదములు చెప్పఁబడినవి.

ఇతరమన కనఁగా రసాదికమునకు అంగము రసాది వ్యంగ్యము. ఉదా.—

34. 'ఇది మొలనూలిని తివిచివైచునదియు, పీన స్తనములను విమర్దించునదియు, నాభ్యూరు జఘనములను స్పృశించునదియు నైన యాచేయి.'

ఇందు శృంగారము కరుణకు అంగము.

35, 'మానోన్నతను ప్రేయసిని అనునయింపఁ గోరినవాఁడై నీసేనా సముద్రపు ఘోషచేత కర్ణతాపము కలుగఁగా, అయ్యో అయ్యో, నీ శత్రుని రాజధానియందలి

---

33. ధన్యా స్త్వమూని మద మూర్ఛ దలిధ్వనీని
ధూతాధ్వనీన హృదయాని మధో ర్దినాని
నిస్తన్ద్ర చన్ద్రవదనా వదనారవిన్ద
సౌరభ్య సౌరభ సగర్వ సమీరణాని.

34. అయం స రశనోత్కర్షీ పీన స్తన విమర్దనః
నాభ్యూరు జఘన స్పర్శీ నీవీ విస్రంసనః కరః.

35. మానోన్నతాం ప్రణయినీ మను నేతుకామ
స్త్వ త్సైన్య సాగర రవోద్గత కర్ణతాపః

మేడల పరంపరయందు కామినీలోకము ఎట్లుండునో?'

ఇచట ఔత్సుక్య త్రాస సంధిచే సంస్కృతమయిన కరుణమునకు రాజవిషయకమయిన రతియందు అంగభావము.

36. 'నేను బంగారము మీఁద ఎండమావుల (వంటిదైన దురాశ)చేత (బంగారపు లేడి మీఁది యాసచేత) నాబుద్ధి గ్రుడ్డిది కాఁగా, జనుల తావున (జనస్థానమందు) తిరిగితిని. ప్రతిస్థానమందు అవశ్యము ఇమ్ము (వైదేహి) అనుమాటను ఉబుకుచున్న కన్నీళ్ళ ప్రలపించితిని: ధనస్వామియొక్క మాటయొక్క సంతోషభంగులయందు ఏదో ఒక ఘటనను (లంకాభర్తయొక్క ముఖ పంక్తియందు బాణఘటనను) చేసితిని. ఇట్లు నాకు రామత్వప్రాప్తి గలిగినది గాని కుశలవసుతాప్తి (దారిద్ర్యముం బోనడఁచునదై ధన ప్రాప్తి అని యొక యర్థము-కుశలవులు సుతులుగాఁ గలదై సీతాప్రాప్తి యని రెండవ యర్థము) కలుగదాయెను.

ఇచట రామత్వ ప్రాప్తి గలిగినదని చెప్పుచున్నను అది శబ్దశక్తి వలననే బోధపడుచున్నది, చెప్పుటచేతనో సాదృశ్యహేతుకమయిన తాదాత్మ్యము ఆరోపితమై దాని గోపనమును తొలఁగించినది. అందువలన వాచ్యమయిన సాదృశ్యము వాక్యార్థమునకు అన్వయమునుపపాదించునదై అంగతను పొందింపఁబడినది.

37. కావ్యాక్షిప్తమునకు ఉదా.—'యుద్ధమున క్రోధముతో నూర్వురు కౌరవులను చదుపను, దుశ్శాసనుని రక్తమును వాని ఱొమ్మునుండి త్రాగను, గదతో

---

హాహా కథంను భవతో రిపు రాజధానీ
ప్రాసాద సంతతిషు తిష్ఠతి కామిలోకః?

36. జనస్థానే భ్రాంతం కనక మృగతృష్ణాన్విత ధియా
వచో వైదేహీతి ప్రతిపద ముదశ్రు ప్రలపితం
కృతా లంకాభర్తు ర్వదన పరిపాటీషు ఘటనా
మయాప్తం రామత్వం, కుశల వసుతా న త్వధిగతా. [వాచస్పతి.

37. మథ్నామి కౌరవ శతం సమరే న కోపా,
ద్దుఃశాసనస్య రుధిరం నపిబా మ్యురస్తః'
సఞ్చూర్ణయామి గదయా న సుయోధ నోరూ,
సన్ధిం కరోతు భవతాం నృపతిః పణేన. [వేణీ.

దుర్యోధనుని తొడలను నుగ్గుసేయును, మీరాజు (అయిదు గ్రామముల నిచ్చెడి) యొడంబడికతో సంధచేయుఁగాక.'

ఇచట చదుపనే చదుపుమను ఇత్యాది వ్యంగ్యము వాచ్యమయిన నిషేధముతోడి సహభావము కలిగియే యున్నది.

**38.** 'ఓ రాజేంద్రుఁడా, వైరవంశ దవానలమైన నీయీప్రతాపము భూనభోంతరాళమును వెలిఁగించుచు ఎల్లెడల జ్వలించుచున్నది.'

ఇచట అన్వయమునకు వేణుత్వారోపము వ్యంగ్యము, ప్రతాపమునకు దావానలత్వారోప సిద్ధికి అంగము.

'హరుఁడును ధైర్యము' (౨౪౬) ఇత్యాదియందు విలోచన వ్యాపార చుంబనాభిలాషలలో దేనికి ప్రాధాన్యమో ఆ విషయమున సందేహము.

**39.** 'బ్రాహ్మణాతిక్రమమును మానుట మీకే భూతికరము. అట్లు చేయరేని మీమిత్రము జామదగ్న్యుఁడును దుర్మనుఁడగును.'

ఇచట 'పరశురాముఁడు రక్షఃకులమును క్షయ మొందించును' అను వ్యంగ్యమునకును వాచ్యమునకును ప్రాధాన్యము సమము.

**40.** 'సంధియందు సర్వస్వహరణమగును, విగ్రహమందు ప్రాణనిగ్రహమగును, కావున అల్లావదీన నృపతితో సంధియు లేదు విగ్రహంబును లేదు.'

ఇచట అల్లావదీనుఁడను పేరి నృపునియెడ దానసామాద తప్ప వేఱు ప్రశమోపాయము లేదనెడి వ్యంగ్యము వ్యుత్పన్నులకుఁ గూడ త్వరగా స్ఫుటము గాదు.

---

38. దీపయ (న్రోదసీ రన్ధ్ర) మేష జ్వలతి సర్వతః,
 ప్రతాప స్తవ రాజేన్ద్ర, వైరివంశ దవానలః
39. బ్రాహ్మణాతిక్రమ త్యాగో భవతా మేవ భూతయే,
 జామదగ్న్యశ్చ వో మిత్ర మన్యథా దుర్మనాయతే. [వీరచరిత.
40. సన్ధౌ సర్వస్వహరణం, విగ్రహే ప్రాణనిగ్రహః,
 అల్లావదీన నృపతౌ న సన్ధి ర్న చ విగ్రహః.

41. 'లోకగురువును సజ్జనులకు ధర్మ మూపదేశించువాఁడును అగు నితనిచేత వ్రతవంతురాలను నేను స్వైరముగా—అటుపైని ఏల చెప్పుట?'
ఇచట శాక్యముని తిర్యగ్జాతి స్త్రీని బలాత్కారమున ఉపభోగించుట ప్రతీయమానమయ్యైనను స్ఫుటత్వముచేత వాచ్యము పోలె నున్నది. గావున అగూఢము.

42. 'వేతస లతా గృహమందు ఎరిగిన పిట్టల కలకలమును వినఁగా ఇంటి పనిలో మెలఁగుచున్న వధువునకు పనికి అవయవములు (కాలుసేతులు) ఆడవాయెను.'
ఇచట దత్తసంకేతుఁడు ఒకఁడు తీవయిల్లు చొచ్చినాఁడు అను వ్యంగ్యము కన్న 'అవయవములు కార్యాక్షమము లాయె' ననెడి వాచ్యముయొక్క చమత్కారము సహృదయ సంవేద్యము కావున అసుందరము. మఱియు, దీపక తుల్యయోగితాదులయందు ఉపమాలంకారము ఏది వ్యంగ్యమో అది గుణీభూతవ్యంగ్యమే, ఏలన కావ్యము దీపకాది ముఖముననే చమత్కారము చేయునదగుటవలన. అట్లని ధ్వనికారుఁడు చెప్పియున్నాఁడు. 'ఎచ్చట అలంకారాంతరము తోఁచుచున్నను కావ్యమునకు దానియందు తాత్పర్యము లేదేని అది ధ్వనిమార్గముం బొరయదు' ఎచ్చట శబ్దాంతరాదిచేత గోపనకృత చారుత్వము విపర్యస్త మగునో అచ్చటను గుణీభూతవ్యంగ్యమే. ఉదా.—

43. 'కేశవా, గోపరాగ (గోధూళిచేత—గోపుఁడవగు నీయందలి రాగముచేత) హృతమైన దృష్టిచేత నేను దేనినిం గనలేనైతిని, అందువలన ఇట తొట్రిలితిని,

---

41. అనేన లోకగురుణా సతాం ధర్మోపదేశినా
అహం వ్రతవతీ స్వైర-ముక్తేన కి మతః పరం?

42. వాణీర కుడంగుడ్డీణ సఉణి కోలాహాలం సుణంతీఏ
ఘరకమ్మ వావడాఏ వహూఏ సీఅంతి అంగాఇం.

[ఛా.] వానీర కుఞ్జోడ్డీన శకుని కోలాహలం శృణ్వత్యాః
గృహకర్మ వ్యాపృతాయా వధ్వాః సీద న్త్యఙ్గాని.

43 'దృష్ట్యా కేశవ గోపరాగ హృదయా కిఞ్చి న్న దృష్టం మయా,
తే నేహ స్ఖలి తాస్మి, నాథ పతితాం కిన్నామ నాలమ్బసే?
ఏక స్త్వం విష మేషు ఖిన్న మనసాం స ర్వాబలానాం గతి.'
గ్గో ప్యైవం గదితః సలేశ మవతా ద్గోష్ఠే హరి ర్వ శ్చిరం.

వాళ్ళ, పడినదానిని నన్ను లేవనెత్త వేమి? నీవు ఒక్కఁడవే విషమములయందు ఖిన్నమైన మనస్సుగలవారైన (విషమ బాణుని బాణములచేత ఖిన్నమైన మనస్సు గలవారైన) అబలులకు (అబలలకు) ఎల్లరకును గతివి.' ఇట్లని పసుల కొట్టాములో సమాచనముగా గోపిచేత వచింపఁబడినవాఁడగు హరి మిమ్ము చిరకాలము రక్షించును గాక.'

ఇచట గోపరాగాది పదములయొక్క గోపునియందు రాగము, ఇత్యాది వ్యంగ్యార్థమునకు 'ససూచనముగా' అను పదముచే స్ఫుటావభాసము కలిగినది. 'ససూచనముగా' అను పదమును మానినచో ధ్వనియే అగును. మఱియు ఎచట వస్త్వలంకార రసాది రూప వ్యంగ్యములకు రసాభ్యంతరంబున గుణీభావమో అచట ప్రధానముననే కావ్య వ్యవహారము. ధ్వనికారుఁడే చెప్పినాఁడు.— 'అయినను ఈ ప్రకారము గుణీభూతవ్యంగ్యము సయితము రసాది తాత్పర్య పర్యాలోచనచేత ధ్వనిరూపతను ధరించును.' అని.

మఱి ఎచ్చట—

44. 'ఎచట మింటిని నాకుచున్న కెంపుల కాంతి సంధ్యాభ్రమము పొందుచున్న ప్రమదలకు ఉన్మదురాంద్రకు అకాండమందు సయితము అనంగాలంకార విధని కావించుచున్నదో.'

ఇత్యాదులయందు రసాదులకు నగరీ వృత్తాంతాది వస్తుమాత్రమందు అంగత్వమో అచ్చట అవి తాత్పర్యవిషయములు గాకపోయినను ఆగుణీభూతములైనవానిచేతనే కావ్యవ్యవహారము. అట్లని మా సగోత్రులైన కవిపండితముఖ్య శ్రీచండీదాసపాదులవారు చెప్పినారు.— 'అఖండబుద్ధి సంవేద్యమయిన కావ్యార్థము తన్మయీభావమున ఆస్వాదింపఁబడు దశయందు గుణప్రధాన భావావభాసమో అనుభవ మునకు రాదు. కాలాంతరమందో ప్రకరణాది పర్యాలోచనచేత

41. యత్రోన్మదానాం ప్రమదాజనానా మభ్రంలిహః శోణమణీ మయూఖః
సన్ధ్యా భ్రమం ప్రాప్నువతా మకాణ్డేఽ ప్యనఙ్గ నేపథ్య విధిం విధత్తే.

అనుభవమునకు వచ్చియును అది కావ్య వ్యపదేశమును పడఁగొట్టు టకు సమర్థముగాదు. ఏలయన, కావ్య వ్యపదేశము ఆస్వాదమాత్రా యత్తం బగుటం బట్టి' అని.

కొందఱు చిత్రమను పేర మూఁడవ కావ్యభేదము నిచ్చగింతురు; ఇట్లు చెప్పుదురు.—' శబ్దచిత్రము వాచ్యచిత్రము నని అవ్యంగ్యమో అధమముగా చెప్పఁబడినది ' అని. అది సరిగాదు. ఏలన, అవ్యంగ్యత్వ మనఁగా వ్యంగ్యాభావ మేని, ఆపక్షమున దానికి కావ్యత్వమే లేదని మున్నే చెప్పఁబడినది; ఈష ద్వ్యంగ్యత్వ మన నేమి? ఆస్వాద్య వ్యంగ్యత్వమా౦ అనాస్వాద్య వ్యంగ్యత్వమా? తొలి దేని ప్రాచీన భేదములలోనే అంతర్భూత మగును; రెండవ దేని కావ్యత్వమే లేదు; ఏలయన ఆస్వాద్యత్వము కలదేని అప్పుడు అక్షుద్రత్వము సిద్ధమే. క్షుద్రత యున్న అనాస్వాద్యత్వము కలుగుటంబట్టి. అట్లని ధ్వనికారుఁడు చెప్పియున్నాఁడు.—' ఇట్లు వ్యంగ్యముయొక్క ప్రధాన గుణభావములచేత రెండు కావ్యములు వ్యవస్థితములు. వానికంటె నితరము ఏదికలదో అది చిత్ర మనఁబడును.' అని.

ఇది సాహిత్యదర్పణమందు

ధ్వనిగుణీభూతవ్యంగ్యాఖ్య కావ్యభేద నిరూపణము పేరి

చతుర్థపరిచ్ఛేదము

# పంచమ పరిచ్ఛేదము

## వ్యంజనా వ్యాపార నిరూపణము

---

ఇఁకను ఏది యిది క్రొత్తవృత్తి వ్యంజన యనునది—అనఁగా చెప్పుచున్నాఁడు.—

౨౬౯. అభిధ తాత్పర్యము లక్షణ అను పేరుల వృత్తుల విశ్రాంతివలన రసాదుల బోధయందు నాలవ వృత్తి అంగీకరింపవలసినది.

అభిధ సంకేతితార్థమాత్ర బోధనచేత విరతమైనందున వస్త్వలంకార రసాది వ్యంగ్యబోధనమందు సమర్థముగాదు; మఱి రసాదికము సంకేతితముగాదు, విభావాదుల యభిధానమే దాని యభిధానమని చెప్పఁగూడదు; దానికి దానితో ఏకరూపత అంగీకృతము కానందున : ఎచ్చట స్వశబ్దముచేత చెప్పుటయో అచట పైగా దోషమే అనియు చెప్పఁబోవుచున్నాము. (౫౬౯). కొన్నిట ఇది శృంగారరసము ఇత్యాదులయందు స్వశబ్దముచేత చెప్పినను తత్ప్రతీతి లేదు, అది స్వప్రకాశానంద రూపమగుటంబట్టి.

అభిహితాన్వయవాదు లంగీకరించిన తాత్పర్య నామకవృత్తియు సంసర్గ (సంబంధ) మాత్రమును తెలిపి క్షయించునది గావున వ్యంగ్యమును బోధింపనేరదు.

ఇట కొందఱు వచింతురు.—'ఇది అభిధావ్యాపారము బాణము యొక్క వ్యాపారమువలె దీర్ఘదీర్ఘతరము' అని. ధనికుఁడును ఇట్లు చెప్పినాఁడు. 'వ్యంజకత్వము తాత్పర్యముకన్న వేఱు కానందున ధ్వని కాదు; కార్యమందు (సంసర్గబోధనమాత్రమందు) వ్యాపించునట్లుగా తాత్పర్యము తులలో తూఁపఁబడినదియు కాదు' అని. ఈ

యిరువురి మీఁదను 'శబ్దబుద్ధికర్మలు విరమించి వ్యాపారమును కోలు పోవును' అని వాదించువారు దుడ్డుగుదియను వైతురు గావుత.

ఇట్లేని లక్షణ నయినను ఏల అవలంబించుట, దీర్ఘదీర్ఘతర మైన యభిధావ్యాపారముచేతనే లక్ష్యార్థబోధ సిద్ధించుటంబట్టి? మఱియు 'బ్రాహ్మణుఁడా, నీకు కొడుకు పుట్టినాఁడు, నీకన్య గర్భిణి యైనది.' ఇత్యాదులయందును హర్షశోకాదులకుంగూడ వాచ్యత్వము ఏల కలుగదు? ఇట్లు చెప్పుటయుం గలదే-''పౌరుషేయము అపౌరుషేయమును వాక్యము సర్వమును కార్యపరము, అతత్పరత్వమున [అనఁగా తత్పరము (=కార్యపరము) కాని పక్షమున] అనుపాదేయత యగును, ఉన్మత్తప్రలాపమునకుం బోలె; అందువలన కావ్యశబ్దములకు నిరతిశయ సుఖాస్వాదము లేనిచో వానియందు శ్రోతలకును వక్తలకును ప్రవృత్తికి కారణీభూతమైన ప్రయోజనము చేకూరమిచేత, నిరతిశయసుఖాస్వాదము కార్యముగా నిశ్చయింపఁబడుచున్నది. 'శబ్దము యత్పరమో శబ్దార్థము అది తత్పరము.' అను న్యాయమువలన.'' అని.

ఇట నడుగవలసియున్నది.—ఏటిది యిది తత్పరత్వ మనునది? తదర్థత్వమా, తాత్పర్యవృత్తిచేతఁ గోబ్ధకత్వమా? మొదటిపక్షమున వివాదము లేదు, వ్యంగ్యత్వమందును తదర్థత్వము తొలఁగదు గావున; రెండవపక్షమున ఏది యిది తాత్పర్య మనుపేరి వృత్తి? అభిహితాన్వయ వాదులు అంగీకరించినదా, తదన్యమా? ఆద్యపక్షమున ఉత్తరము దత్తమే. ద్వితీయపక్షమున నామమాత్రమున వివాదము, వారి మతమున నాలవవృత్తి సిద్ధమగుటంబట్టి.

మఱి 'ఏకకాలముననే తాత్పర్యశక్తిచేత విభావాది సంసర్గము రసాదియు ప్రకాశించుఁగాక' అందువేని, అది సరిగాదు, వానికి హేతు ఫలభావము అంగీకృతము గావున. అట్లు ముని చెప్పినాఁడు.-'విభావానుభావ వ్యభిచారి సంయోగముచేత రస నిష్పత్తి'

అని. సహభావమునందు కుడి యెడమ కొమ్ములకుంబోలె పౌర్వా పర్య విపర్యయమున కార్యకారణభావము ఎట్లు ఘటిల్లును?

'గంగలో గొల్లపల్లె' ఇత్యాదియందు తటాద్యర్థమాత్రమును బోధించి విరమించిన లక్షణ శీతత్వ పావనత్వాది వ్యంగ్యమును ఎట్లు బోధించును! కావున నాలవవృత్తిని స్వీకరింపవలసినదే యని నిర్వివాదము. మఱియు—

౨౩౦. బోద్ధృ స్వరూప సంఖ్యా నిమిత్త కార్యప్రతీతి కాలములయు ఆశ్రయ విషయాదులయు భేదముచేత అభిధేయముకంటె వ్యంగ్యము భిన్నము.

వాచ్య వ్యంగ్యార్థములకు పద పదార్థ మాత్ర జ్ఞాన నిపుణులయిన వైయాకరణులును ఎఱుంగుటచేతను, సహృదయులు మాత్రమే ఎఱుంగుటచేతను బోద్ధలు వేఱువేఱు. 'ధార్మికుఁడా, నిర్భయముగా భ్రమింపుము.' (౨౫౫) ఇత్యాదులయందు ఒక్కెడ విధిరూపము వాచ్యమై యుండఁగా నిషేధతచేతను, ఒక్కెడ 'స్తనతటముంగు నిశ్శేషముగా' (౨౭) ఇత్యాదియందు నిషేధరూపమై యుండఁగా విధిరూపతచేతను స్వరూపభేదము. 'సూర్యుఁడు అస్తమించినాఁడు.' ఇత్యాదియందు ఒక్కెడ వాచ్యార్థము ఒకటే తోఁచును, వ్యంగ్యమన్ననో దానిని గ్రహించువారి భేదముచేత ఒక్కెడ 'కాంతు నభిసరింపుము' అని, 'ఆవులను కట్టివైవుము' అని, 'ఇది నాయకుఁడు వచ్చెడు కాలము' అని, 'ఇపుడు సంతాపము లేదు' అనియు నిత్యాది రూపముల అనేకము అని సంఖ్యాభేదము. వాచ్యార్థము శబ్దోచ్చారణ మాత్రముచేత తెలియునది; ఇదియో అట్టి ప్రతిభానైర్మల్యము చేతను అని నిమిత్తభేదము. ప్రతీతిమాత్రమును కలిగించుటవలనను చమత్కారమును చేయుటవలనను కార్యభేదము. కేవలరూపత చేతను చమత్కారితచేతను ప్రతీతిభేదము. పూర్వాపశ్చాద్భావము చేత కాలభేదము. శబ్దాశ్రయత్వము చేతను, శబ్దతదేకదేశ తదర్థ వర్ణసంఘటనాశ్రయత్వముచేతను ఆశ్రయభేదము.

45 'ప్రేయసి మోవియందు క్షతముం గాంచిన ఎవనికి కోపము రాదు? ఓసీ విపరీతమతీ, నేను వలదన్నను మానక కేటితోడి తమ్మిని మూర్కొంటివి, ఇప్పుడు నాయకునిచేత చీవాట్లు తిను.'

అని సఖీ తత్కాంత విషయత్వమున విషయభేదము. కావున అభిధేయము వ్యంగ్యము కానేకాదు. మఱియు—

౨౭౧. పూర్వము లేనందున రసాదులు, లక్షణాభిధలు వానికి బోధకములు గావు, ఇది గాక ముఖ్యార్థ బాధ లేకున్నను లక్షణ.

బోధిక కాదు అని చేర్చుకోవలయును. ఈ లక్షణాభిధలు బోధించుటకై రసనాత్మక వ్యాపారమునకంటె వేఱుగా రసాది పద ప్రతిపాద్యమయిన పదార్థము ప్రమాణ సిద్ధము లేదు గదా.

మఱియు ఎచట 'గంగలో గొల్లపల్లె' ఇత్యాదులయందు ఉపాత్తములయిన శబ్దార్థముల యన్వయము కలుగుచునే అనుపపత్తిచేత బాధితమగునో అచటనేగదా లక్షణకు ప్రవేశము. అట్లని న్యాయ కుసుమాంజలియందు ఉదయనాచార్యులవారు చెప్పినారు—'శ్రుతము యొక్క అన్వయము అనాకాంక్షముగా కుదిరెనా వాక్యము ఇతరమును కోరదు; పదార్థాన్వయము కుదురనియెడల ఏది యాక్షిప్తమగునో దానిలో కూడును.' 'పడుకటింట' (3) ఇత్యాదియందు ముఖ్యార్థ బాధ లేదు. 'గంగలో గొల్లపల్లె' ఇత్యాదియందు ప్రయోజనము (వ్యంగ్యము గాక) లక్ష్యమగునేని తీరమునకు ముఖ్యార్థత్వమును అగును; ప్రయోజనాంతరమందు అదియు లక్ష్యమగునేని దానికిని ప్రయోజనాంతరము అని అనవస్థా ప్రసంగము ఆపాదించును.

ప్రయోజన విశిష్టమయిన తీరముననే లక్షణ అని చెప్పఁగూడదు, విషయప్రయోజనములకు రెంటికిని యౌగపద్యమున ప్రతీతి అంగీకృతము గానందున. నీలాది సంవేదమునకు తర్వాతనే గదా జ్ఞాతతకేని అనువ్యవసాయమునకేని సంభవము.

---

45. కస్స వ ణ హోఇ రోసో దట్ఠూణ పిఆఅ సవ్వణం అహరం
సభమర పడమ గ్ఘాఇణి వారిఅ వామే సహాసు ఎణ్హిం.

[ఛా.] కస్య వా న భవతి రోషః పశ్యతః ప్రియాయాః సవ్రణ మధరం
సభ్రమర పద్మాఘ్రాయిణి వారితవామే సహస్వేదానీం.

౨౭౨. అనుమానము వ్యంగ్యములను రసాదులను బోధింప సమర్థము గాదు; ఏల యన, హేతువులు ఆభాసించుటచేత. మఱియు రసాది జ్ఞానము స్మృతియుం గాదు.

వ్యక్తివివేక కారుఁడు - "విభావాదులవలన రసాదుల ప్రతీతి యేదో అది అనుమానములో అంతర్భావముం బొందందగినది. విభావానుభావ వ్యభిచారి ప్రతీతి కదా రసాది ప్రతీతికి సాధనముగా తలంపఁబడుచున్నది. అదియు రసాదులగు భావములకు కారణములు కార్యములు సహకారులును అయి వానిని ఊహింపఁజేయుచునే రసాదులను నిష్పాదించును: అవే ప్రతీయమానము లగుచు ఆస్వాద పదవిని పొందుచున్నవై రసము లని పేర్కొనఁబడును. తప్పక సంభవించునదైన తత్ప్రతీతి క్రమము కేవలము ఆశుభావిచేతను (బుద్ధికి) గోచరింపకయున్నది. అందువలన ఇదే అభివ్యక్తి క్రమము." అని.

అట నడుగవలసియున్నది.—శబ్దాభినయ సమర్పిత మయిన విభావాదుల ప్రత్యయముచేత అనుమితమయిన రామాదిగత రాగాది జ్ఞానమే రసముగా మీకు అభిమతమా? దాని భావనచేత భావకుల చేత భావ్యమానమైన స్వప్రకాశానందమా? ఆది పక్షమున వివాదము లేదు, కాని 'రామాదిగత రాగాది జ్ఞానమును రససంజ్ఞచేత మేము చెప్పము అని మాత్రమే విశేషము. ద్వితీయ పక్షమునవో వ్యాప్తిగ్రహణాభావమువలన హేతువు ఆభాసించుటచేత అసిద్ధమే. మఱి యతఁడే చెప్పినాఁడు.—'ఎక్కడెక్కడ ఈ విధమయిన విభావానుభావ సాత్త్విక సంచారులకు అభిధానముగాని అభినయముగాని అక్కడక్కడ శృంగారాదిర సావిర్భావము' అని. వ్యాప్తియు పక్షధర్మతయు సుగ్రహము లే. అట్లే—'అర్థాంత రాభివ్యక్తియందు నిబంధనముగా ఏసామగ్రి మీకు ఇష్టమో అదియే మాకు అనుమితి పక్షమందు గమకముగా సంగతము.' అని. ఇదియును మాకు విరుద్ధము గాదు. కాని ఈ విధమైన ప్రతీతి ఆస్వాద్యముగా మాకు అభిమతము గాదు. మఱి యేమన—స్వప్రకాశమాత్ర విశ్రాంతము సాంద్రానంద నిర్భరము (నుంగా మాకభిమతము). అందువలన ఇట

సాధింపఁగోరిన యర్థముకన్న వే ఱర్థమును సాధించుటచేత హేతువునకు ఆభాసత. మఱియు—'ధార్మికుఁడా, నిర్భయముగా' (౨౫౫) ఇత్యాదియందు ప్రతీయమానమయిన వస్తువును,

46. 'జలకేళి యందు జవ్వనంపుఁ జక్కవ మిథునముల విఘటన సంఘటనములను చూడం గుతూహలము గలవాఁడై రాధికావదనము నుండి వడిగా చేతుల నెడలించుచు మరల మూయుచున్న శ్రీకృష్ణుఁడు లోకము నేలుంగాక.'

ఇత్యాదులయందును రూపకాలంకారాదులు అనుమేయములే. అట్లేగదా.—అనుమాన మనఁగా పక్షసత్త్వ సపక్షసత్త్వ విపక్షవ్యావృత్తత్వములతోఁ గూడిన లింగమువలన లింగిని ఎఱుంగుట. అందువలన, వాచ్యమువలన అసంబద్ధమయిన యర్థమేమో తోఁపదు; అట్లుగాదేని అతిప్రసంగ మగును; అని బోధ్య బోధకము లగు నర్థములకు ఏదో సంబంధము ఉండనేయున్నది. అందువలన, బోధకమయిన యర్థము లింగము, బోధ్యము లింగి, బోధకమయిన యర్థముయొక్క పక్షసత్త్వము చెప్పఁబడినదే, సపక్షసత్త్వంబును విపక్షవ్యావృత్తత్వంబును నిబద్ధములు కాకున్నను, సామర్థ్యమువలన ఊహింపఁదగినవే, కావున నిట లింగరూప వాచ్యార్థమువలన వ్యంగ్యార్థమయిన లింగిని ఎఱుంగుట ఏదో అది అనుమానమందే పర్యవసించును.—అని. అదియు సరిగాదు.—అట్లేగదా ఇట 'ధార్మికుఁడా, నిర్భయముగా' ఇత్యాదియందు ఇంట కుక్క లేమి చేత విధింపఁబడిన సంచారము గోదావరి తీరమున సింహ ముండుటచేత అసంచారమును ఊహింపఁజేయుచున్నది అను వక్తవ్యము ఏదికలదో దానికి అనైకాంతిక హేతువు. ఏలన భీరువునకు నయితము గురువుయొక్క యేని ప్రభువుయొక్క యేని నిదేశముచేతనేని ప్రియానురాగము చేతనేని గమనము సంభవించును గావున; పుంశ్చలి వచనము ప్రామాణికమూ కాదా అని సందిగ్ధాసిద్ధము కూడ.

'జలకేళియందు'—అనుచోట 'ఎవఁడు ఆత్మదర్శ నాదర్శనములచేత చక్రవాక విఘటన సంఘటనములం గావించునో అతఁడు

---

46. జలకేళి తరళ కరతల ముక్తః పునః పిహిత రాధికా వదనః
జగ దవతు కోకయూనో ర్విఘటన సఙ్ఘటన కౌతుకీ కృష్ణః

చంద్రుఁడే' అని యిది యనుమితియే అని వచింపఁగూడదు. ఉత్త్రాసకాదులందు అనైకాంతిక మగుటవలన. 'ఏవం విధార్థము ఏవం విధార్థబోధకము ఏవం విధార్థ మగుటం బట్టి, ఏది యిట్లుగాదో అది యిట్లుగాదు.' అని అనుమానమునందును హేతువు ఆభాసమాన యోగక్షేమము, ఏలన ఏవంవిధార్థత్వముచేత అను హేతువుచేత ఏవంవిధానిష్ట సాధనత్వము సయితము ఉపపన్నమగును గావున.

అట్లు 'ఓహొరుగింటి యక్కా, క్షణము సేపు ఇట నాయింటికేసి కన్నుంపుము' (౨౫౦) ఇత్యాదియందు, కిక్కసపుగణుపులు ఒడలిని గీరుట ఒంటిగా ఏటికిపోవుట, ఆతరుణియొక్క పరకామకోపభోగమునకు లింగికి లింగముగా చెప్పఁబడుచున్నది; అది యిటనే చెప్పఁబడిన స్వకాంత స్నేహముచేత నయినను సంభవించునదే అని హేతువు అనైకాంతికము.

ఏది 'స్తనతటమందు చందనము' (౨౭) ఇత్యాదియందు దూతియందు ఆకాముకునితోడి యుపభోగము అనుమానింపఁబడుట కలదో అది ప్రతిపాద్య యగుటంబట్టి దూతిచేతనా, తత్కాల సన్నిహితు లయిన యన్యులచేతనా, తత్కావ్యార్థభావనచేత సహృదయులచేతనా? తొలి పక్షములు రెంటను వివాదము లేదు. మూఁడవ పక్షమందో అట్టి యభిప్రాయము లేని చోట వ్యభిచారము. మఱి వక్తృ ప్రభృత్యవస్థా సహకృత మగుటవలన విశేష్యమే హేతువు అని చెప్పఁగూడదు; ఏవంవిధ వ్యాప్త్యనుసంధానము లేనందున.

మఱియు కవిప్రతిభామాత్ర జాతములగు నిట్టి కావ్యములకు ప్రామాణ్యము అనావశ్యక మగుటంబట్టి హేతువునకు సందిగ్ధాసిద్ధత్వము కలుగును. వ్యక్తివాదియు 'అధమ' పద సహాయములైన యీ పదార్థములకే వ్యంజకత్వమును చెప్పినాఁడు. అందుచేత ఆకాంతుని యధమత్వము ప్రామాణికమా కాదా యని యనుమానమెట్లు?

ఇందువలన వ్యంగ్యములకు అర్థాపత్తి వేద్యత్వము కూడ అపాస్తమయినది, ఏలయన అర్థాపత్తియు పూర్వసిద్ధమయిన వ్యాప్తిచ్ఛను ఉపజీవించియే ప్రవర్తిల్లును గావున. ఎట్లన - 'ఎవఁడు

బ్రదికియున్నాఁడో వాఁడు ఎటనేని యుండును. ఇట గోష్ఠియందు అవిద్యమానుఁడు చైత్రుఁడు బ్రతికియున్నాఁడు.'

మఱియు ఇది వస్త్రవిక్రయాదులయందు చూపుడువ్రేలితో ఎత్తుటచేత పదిసంఖ్యలు లోనగువానిం బోలె సూచనబుద్ధిచేత వేద్యమునుంగాదు. సూచనబుద్ధియు సంకేతము లోనగు లౌకిక ప్రమాణమును అపేక్షించుటచేత అనుమాన ప్రకారతను అంగీకరించును గావున. 'సంస్కారజన్య మగుటంబట్టి రసాదిబుద్ధి స్మృతి యగును.' అని కొందఱు వచించుటయేది కలదో అచటఁగూడ ప్రత్యభిజ్ఞయందు అనైకాంతికత్వముచేత హేతువునకు ఆభాసత.

'దుర్గములచేత అడ్డపడని' (౨౫) ఇత్యాదియందును ద్వితీయార్థము లేనేలేదు అని మహిమభట్టుఁడు చెప్పిన దేదో అది అనుభవసిద్ధమును కాదనుచు గజనిమీలికగనే యున్నది.

కావున నిట్లు అనుభవసిద్ధమును తత్తద్రసాదియాపార్థమును అపలపించుట అశక్యమగుటచేత తత్తచ్ఛబ్దా ద్యన్వయ వ్యతిరేకానువిధాయిత చేతను అనుమానాదిప్రమాణావేద్యతచేతను అభిధాది వృత్తిత్రయాబోధ్యతచేతను నాలవ వృత్తి ఉపాస్యయే యని సిద్ధము; ఇదియు వ్యాప్త్యాద్యనుసంధానము లేకయు కలుగు నని సర్వము నిర్మలము.

ఈ వృత్తిపే రేమనిన చెప్పుచున్నాఁడు.—

౨౬౩. అది వ్యంజనయను వృత్తిగా బుధులచేత చెప్పఁబడును. రసవ్యక్తియందో రసనయనెడి వృత్తిని ఇతరులు ఎఱుంగుదురు.

ఇదియు రసనిరూపణప్రస్తావమందు వివేచనతో చెప్పఁబడినది అని సర్వము అవదాతము.

ఇది సాహిత్యదర్పణములో
వ్యంజనా వ్యాపార నిరూపణమను పేరిది
పంచమ పరిచ్ఛేదము.